ఆంధ్ర సచిత్ర వారపత్రిక



రు. 1,500

తప్పక గెలవండి

విజ్ఞానోదయ సాహిత్య పదావళి – 1.

[భారత ఉన్నత న్యాయస్థాన తీర్పుననుసరించి నిర్వహించబడుతున్న సాహిత్య పోటీ]

ఆల్ కరక్టు - 500, ఒకతప్పు - 400, 2 తప్పులు - 300, 3 తప్పులు - 200, లఘుపదావళి - 100.

ముగింపు తేదీ **7-2-69**

ఆధారములు :

1) పరహితార్థమగు **త్యాగమే / సేవయే** పరమ ధర్మము.
2) వాడిన పుష్పం వికసించడం జరుగదు. **నలిగిన / విరిగిన** హృదయం సౌఖ్యం నోచుకోదు.
3) అన్ని మతములకు మూలము **సత్యము / భక్తి**.
4) సామ్రాజ్యవాదం, సైనికతత్వం పెట్టుబడిదారీ విధానంయొక్క **పెంపుడు/కవల** బిడ్డలు.
5) కళలవలన **భావ / ఆత్మ** వికాసం కలుగుతుంది.
6) ప్రేమ తెలియనివాడికన్నా ప్రేమించి భంగపడేవాడు **అదృష్ట / సుఖ** వంతుడు.
7) ప్రపంచంలో అదృష్టం ఎలా కమ్ముకవచ్చి మనిషిని చుట్టేస్తుందో ఆలోచిస్తే **విచిత్రం / చిత్రంగా** ఉంటుంది.
8) **ఆత్మ / శాస్త్ర** జ్ఞానమే మానవున కలంకారము.
9) **ఆశకు / ధనమునకు** దాసులైనవారు లోకమునకంతకూ దాసులే.
10) బ్రతుకు అడుక్కిపోయినకొలదీ బతకడానికి చేయూత **స్వప్నం / ఆశ** మాత్రమేకాబోలు.
11) యథార్థానికి పీడనకాని, నియంతృత్వంకాని, ప్రజాస్వామ్యంకాని, యుద్ధంకాని ఏ సమస్య అయినా సరే చివరకు **రాజకీయ / నైతిక** సమస్యగా రూపొందుతుంది.
12) భారతీయ సంస్కృతిలో ప్రస్ఫుటమయ్యే ఆలోచన – ఆచరణల మధ్యగల విచిత్ర అగాధానికి **సామాజిక / కుల** వ్యవస్థే ప్రముఖ కారణమేమో.
13) ప్రస్తుత సామాజిక జీవన పరిధియావత్తూ **కలుషిత / కృత్రిమ** మైపోయింది.
14) కర్తవ్యమునుదాని కంతులేదు. లోకమత్యంత **పాప / సార** భూయిష్ఠం.
15) కర్షకుడెంతటి ఘనుడో, పరోపకారపారీణుడో ఈ **పల్లెవాడూ / ఉపాధ్యాయుడూ** అంతే.

కూపన్ 1 ఒకరూపాయ			కూపను – 2 2 రూపాయలు		
1	త్యాగమే	సేవయే	1	త్యాగమే	సేవయే
2	నలిగిన	విరిగిన	2	నలిగిన	విరిగిన
3	సత్యము	భక్తి	3	సత్యము	భక్తి
4	పెంపుడు	కవల	4	పెంపుడు	కవల
5	భావ	ఆత్మ	5	భావ	ఆత్మ
6	అదృష్ట	సుఖ	6	అదృష్ట	సుఖ
7	విచిత్రం	చిత్రం	7	విచిత్రం	చిత్రం
8	ఆత్మ	శాస్త్ర	8	ఆత్మ	శాస్త్ర
9	ఆశకు	ధనమునకు	9	ఆశకు	ధనమునకు
10	స్వప్నం	ఆశ	10	స్వప్నం	ఆశ
11	రాజకీయ	నైతిక	11	రాజకీయ	నైతిక
12	సామాజిక	కుల	12	సామాజిక	కుల
13	కలుషిత	కృత్రిమ	13	కలుషిత	కృత్రిమ
14	పాప	సార	14	పాప	సార
15	పల్లెవాడూ	ఉపాధ్యాయుడూ	15	పల్లెవాడూ	ఉపాధ్యాయుడూ

ఉచిత లఘుపదావళి

2	నలిగిన	విరిగిన
3	సత్యము	భక్తి
9	ఆశకు	ధనమునకు
10	స్వప్నం	ఆశ
11	రాజకీయ	నైతిక
12	సామాజిక	కుల
13	కలుషిత	కృత్రిమ

మీ నిబంధనలకు బద్ధుడనై ఈ పోటీలో పాల్గొనుచున్నాను. .... కూపనులకు గాను ప్రవేశరుసుం రు. .... మని / పోస్టల్ ఆర్డరు నెంబరు .... ద్వారా పంపి రశీదు దీనితో జతపరుస్తున్నాను.

పేరు : ....

చిరునామా : ....

....

చిరునామా :

మేనేజరు,
విజ్ఞానోదయ సాహిత్య పదావళి - 1
వరంగల్లు-2

నిబంధనలు :—1) జ్ఞాన సాహిత్య పదావళి ఆధారములు ప్రసిద్ధ భారతీయ రచయితల గ్రంథములనుండి తీసుకొనబడినవి. 2) రచయిత తన గ్రంథములో వాడిన పదమే సరి అయినది. 3) ప్రతి ఆధారములోను మీరు తప్పు అని భావించిన పదమును సిరాతో కొట్టివేయండి 4) ప్రతి కూపనుకు ప్రవేశరుసుం ఒక రూపాయ యగును. తాము ఎన్ని కూపనులనైనను ఒకే పేరుతో పంపవచ్చును తాము పంపే ప్రతి రెండు కూపనులకు ఒక లఘుపదావళి ఉచితంగా పంపుకొనవచ్చును. 5) ప్రవేశరుసుము మనీ/పోస్టల్ ఆర్డరు ద్వారా పంపవచ్చును. పోస్టల్ ఆర్డరు క్రాస్ చేయకూడదు. దానిమీద కేవలం విజ్ఞాన సాహిత్య పదావళి, వరంగల్లు—2 అని మాత్రమే వ్రాయాలి తను కూపనుల తోబడి పనియార్డరు రశీదు తప్పక జతచేయాలి. 6) తక్కువ ప్రవేశరుసుం పంపిన కూపనులు పోటీలో చేర్చబడవు. 7) ఒకరి కన్న ఎక్కువమంది విజేతలున్నచో బహుమతి మొత్తం అందరికి సమానముగా పంచబడును. 8) ఆల్ కరెక్టు లేనియెడల అన్నిటికన్న తక్కువ తప్పు లున్న కూపనుకు మొదటి బహుమతి లభించును ఆ క్రమము ననుసరించి మిగిలిన బహుమతులుకూడా మారును. 8) ఆల్ కరక్టునుండి మూడు తప్పుల వరకుగల ప్రతి కూపనుకు బహుమతి లభించును. 9) లఘుపదావళిలో ఆల్ కరక్టువారికి మాత్రమే బహుమతి లభించును. 10) తాము ఒకే కూపను పంపదలచుకొన్నచో మిగిలిన కూపనులను కొట్టివేయండి. 11) ముగింపుతేది తరువాత వారములో గ్రంథాది వివరణ, విజేతలపట్టిక ప్రచురించబడును. కావలసినవారు **0.15** పైసల పోస్టేజి అదనముగా పంపి పొందవచ్చును. 12) కూపనుల వరకు వ్రాసి ఉచితంగా తెప్పించుకొనవచ్చును లేదా వరుసక్రమములో పదములు వ్రాసి పంపినను అంగీకరించబడును. 13) గడువుదాటిన తరువాత వచ్చిన కూపనులు పోటీలో చేర్చబడవు. 14) ఇది భారత ఉన్నత న్యాయస్థానం తీర్పుకు లోబడి నిర్వహించబడుచున్న, కేవలం తెలివి, అనుభవము, జ్ఞాపకశక్తితో సాధించగల సాహిత్య పోటీ.

ఉత్తరాలు

కథలు

10—1—69 ఆంధ్రపచిత్రవారపత్రికలోని **అదినిష్మ్న గారి "వధువు" కథ మొదలు చాల విచిత్రంగా ఉంది. కథ చివరి వరకు చాల ఉత్కంఠతతో నడిచింది. కాని ముగింపు అంతగా బాగుండలేదు.**

శారద తన అన్న,వదినలకు లోక విరుద్ధంగా, తనకు తానుగా వివాహం చేయుమనటానికి కారణం శేషగిరి డైరీ చదివి, వారికి అడ్డుతొలగి వారినిసుఖంగా సంతృప్తిగా కాపురం చేసుకోనియ్యటమేగాని, తన మీద వారికి ప్రేమానురాగాలులేవని కాదుగదా! అటువంటప్పుడు "శారద తన మీద వారికిగల ప్రేమానురాగాలకి మురిసిపోయింది" అని వ్రాయటంలో అర్థంలేదనిపిస్తుంది. అలాకాక, రెండవ సంబంధం వారినుండి శారద నచ్చినట్లు ఉత్తరం వచ్చి, శారద అప్పుడే తాను క్రొత్త పెళ్లికూతురు అయినట్లు తలచుకొని, తన ఆశయం నెరవేరినందుకు, సంతృప్తితోకూడిన సిగ్గుతో ఆనందంతో పరవశించిపోయిందంటే బాగుండేది.

కె. నాగేశ్వరరావు, (నల్గొండ)

* * *

నేను సామాన్య రైతుబిడ్డను. 3—1—69 సంచికలో "పూరి పిచ్చుకలు" కథలో బీదరికమునకు దాసుడై తన సంతానమునకు కూడ పట్టెడు అన్నము పెట్టలేని తమ్ముని జూచి, పుత్రహీనుడై ధనపిశాచితో చేతులు కలిపిన అన్నగారు తమ్ముని కాలదన్నినతీరు, బిడ్డలపై తల్లిదండ్రులకు గల మమకారము పిచ్చుకతో పోల్చి సరిచెప్పిన విధము వర్ణనాతీతం. ఈ రచయితకు నా వందనములు. "పలుపు తిరిగిన మనసున మల్లెలు" కథ చాల బాగున్నది.

పులమాకల నరసింహులురెడ్డి (పాకాల)

* * *

20—12—68 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురించిన కథ "మనసు బ్రతకాలి"లో ఒక పొరపాటు.

"గదిలో మూలన వుంది టేబిలు. ఒక కాలు విరిగిపోతే, శాంత నాలుగు విరిగి పోయిన యిటుకలు పేర్చి నిలబెట్టింది. తనకి యేనాడో కాలేజిలో ప్రెజెంట్ చేసిన ఇంగ్లీషు పుస్తకాలు నలిగి దుమ్ము పట్టివున్నాయి టేబిలు మీద, విజయనగర వైభవ సామ్రాజ్యానికి మిగిలిన శిథిల శిల్పాలలా!" అని రాశారు 48 వ పేజీలో. 49 వ పేజీలో తాను స్కూలు ఫైనలు ప్యాసవగానే తండ్రి పక్షవాతం వచ్చినందువల్ల, తల్లి చిన్నపుడే చనిపోవుట వలన జీవనాధారం కోసం తప్పనిసరిగా వుద్యోగం వెతుక్కోవలసి వచ్చింది. ఎలక్ట్రిసిటీలో గుమాస్తా. మరి గోపాలం కాలేజీ ఎప్పుడు చదివారు. ఈ రెంటిలో ఏది కరెక్ట్. మా అనుమానం తీర్చగలరని ఆశిస్తున్నాను. ఇది అచ్చు పొరబాటా లేక ఏమయితదా?—శౌరిరెడ్డి, డేవిడ్‌రెడ్డి, (రెడ్డిపాలెం)

* *

ఆంధ్రసచిత్రవారపత్రికను చదివే అనేకులైన పాఠకులలో నేనొకడిని. మీరు "ఆంధ్ర సచిత్రవార పత్రికలో" ధారావాహికముగా ప్రచురిస్తున్న "సురేఖా పరిణయం" సీరియల్ అత్యద్భుతముగా యుండి మా హృదయాలను ఆకట్టుకొన్నది.

మీరు ప్రచురిస్తున్న "కార్టూన్సు" మమ్ములను ఎక్కువగా కడుపుబ్బ నవ్విస్తున్నాయి.

రావర్ల సుబ్రహ్మణ్యం (సరిపల్లి)

సినిమా

10—1—69 వార పత్రికలో ఉత్తరాలు శీర్షికలో, శ్రీ వి. జగన్నాథరావుగారి విమర్శ చదివాను. తమ హృదయం లాగానే పాఠకులందరి హృదయాలు బోర్ కొడతాయనుకోవడం సమంజసం కాదని వీరికి తెలుసా? నేను సినిమా గురించి చదివేటప్పుడు ముఖ్యంగా మీకు తెలుసా? చదువుతాను.

యాబలూరి చలపతిరావు, (సికింద్రాబాదు)

వ్యాసాలు

ఈ వారం మీ (మా) పత్రిక ముఖచిత్రం 'జయంతి' చూడముచ్చటగా యుంది. ఈ మధ్య పత్రికలో ప్రచురిస్తున్న వ్యాసాలు చాలా ఆసక్తిదాయకంగా ఉంటున్నాయి. ముఖ్యంగా యీ వారం అమెరికా దేశపు అంతరిక్ష నావికుల గురించి తెల్పినందుకు చాలా సంతోషం.

యం. కోటిరెడ్డి (గడగ)

* * *

10—1—1968 సంచిక యందలి 'సినిమాలపై అర్థంలేని విమర్శలు' వ్యాసం చదివితిని. నిజమనిపించింది. ఆధునిక సాహిత్యమునకు సముచిత స్థానము నీయగల ఆధునికులు సంస్కృతియందు మాత్రము ఆ విశాల దృష్టి నెందుకు మలుపరచలేరు? సంస్కృతి సాహిత్యములు రెండునూ నదీ ప్రవాహములు వంటివి. వాని నటులే నిలువమని కోరుట అవివేకము. నిలుపుటకు ప్రయత్నించి తానొచ్చి, ఇతరుల నొప్పించుట కూడదు. కాని కొత్త నాదరించుచూ పాతను గౌరవించుటయే నాగరికత.

పిన్నగంటి సాంబశివరావు (మచిలీపట్నం)

* * *

వారణాసి జానకీదేవిగారి "చిన్న పిల్లలు చదువులు— సమస్యలు" చదివాను. రచయిత్రి నేటి "కాన్వెంట్"లను గూర్చి విమర్శించారు బాగానే వుంది. కాని "క్రిస్టియన్స్ నడిపే కాన్వెంటు అయితే మరీ ఘోరం" అన్నారు. జాతి సమైక్యత అంటూ వ్యాసాలు వ్రాస్తే సరిపోదు. ఇలా క్రిస్టియన్స్‌ని దూషించేవారే మత కలహములకు కారణము. మీరు దీనిని పత్రికలో ప్రచురించకపోయినా ఫర్వాలేదు. జానకీదేవి గారిని ఇలాంటి వ్యాసాలతో వేరొక మతాన్ని దూషించవద్దని కోరుకొంటున్నాము.

కె. సుజాత, (మచిలీపట్టణము

* * *

కాన్పూరు మిత్రత్రయం వారి లేఖపై జవాబులు చదువుతుంటే వ్రాయాలనిపించింది. ఎవరికి వారు తమవాదమే సరయినదని, ఎదుటివారి వాదనలు విని 'ఏడవలేక నవ్వుకొన్నామనో లేక సిగ్గుతో తలలు వంచుకుంటున్నామనో' వ్రాస్తున్నారు. అయితే, పత్రిక ఉద్దేశ్యం అందరి అభిరుచులను మన్నించడమనీ, వివిధ తరగతుల వారిని సంతృప్తిపరచడమనీ, ఏ ఒక్కరి లేక ఒక్క వర్గం వారికి మాత్రమే కాదనీ, ఈ విషయంలో ప్రచురింపబడ్డ లేఖలు తెలుపుతున్నాయి. ఒక్కొక్క రంగానికి పత్రిక యిచ్చే ప్రాముఖ్యసతకు, అయారంగాలపై పాఠకులకున్న అభిప్రాయాలకు సన్నిహిత సంబంధ ముంటుందని గుర్తుంచుకుంటే, విభేధాలకు తావుండదని నా అభిప్రాయం.

ఇక పత్రికలో ప్రచురిస్తున్న శ్రీ కృష్ణగారి మ్యాడ్లీలేఖ, శ్రీ మహేష్‌గారి ముగ్గురి మూర్ఖుల ఉవాచలు, శ్రీమతి కె. రామలక్ష్మిగారి వ్యాసాలు చాలా ఉపయోగకరంగా ఉంటున్నాయనడంలో సందేహం లేదు. 'ప్రేమించు ప్రేమకై' సీరియల్ నవల యువతీ యువకుల మనోభావాలను స్పష్టం చేస్తూ, వారికి సరయిన దారేదో రేఖామాత్రంగా తెలుపుతున్నట్టుంది.

గట్టు నీలకంఠం, (సికింద్రాబాదు)

* * *

3—1—69 సంచిక చూశాను. ముఖ్యంగా ఉత్తరాల శీర్షికలో శ్రీ శ్యామసుందరరావు వ్రాసిన ఉత్తరం మాకు నచ్చలేదు. కొందరు వ్యక్తులు, సినిమాలు చూడటం, వాటి విషయాలు చర్చించటం ఏదో తప్పుగా భావిస్తారు! వీరు అలాటి కోవకు చెందినవారేమో!

సినిమా నటుల అలవాట్లు 'చెత్త' అన్నారు! మరి విజ్ఞాన వేత్తల అలవాట్లు అమూల్యాలా? గౌరవం ఆ వ్యక్తికా, వారు పరిశోధించి, తీర్మానించి, మనకందించిన విజ్ఞానానికా? విజ్ఞానానికయిననాడు, వారి బాహ్య జీవితాలు, అలవాట్లు మాత్రం మన కెందుకు?

ఈనాడు సినీనటులు ఎందరికో అభిమానపాత్రులు! అందరికీ అభిమాన పాత్రమైన పత్రికలో సినిమా విశేషాలు తీసివేయమనటం, అయాచితమయిన సలహా.

ఆ శీర్షిక ఇంకా గొప్పగా ఎంతో మిన్నగా కొనసాగాలనీ, పత్రిక పాఠకులలో చిరకాలం నిలిచి పోవాలనీ కోరుతూ—

పి. వి. ఆర్. కుమార్, ఎల్లూరు బాబూరావు (విజయవాడ)

* * *

3—1—69 సంచికలోని 'సామాన్య అమెరికన్ కుటుంబాలు సంసారాలు దిద్దుకొనేతీరు' అనే వ్యాసాన్ని "ధన వ్యామోహాన్ని రెచ్చగొడుతున్న లాటరీ" అనే శీర్షికలోని విషయాలను పోల్చి చూస్తే నిజంగా మన దేశానికి ప్రపంచంలో యే స్థానం లభించుతుందో అనే భయం కల్గుతుంది. మన మూఢ నమ్మకాలే మన నాశనానికి, అనే సంగతిపై శీర్షిక వల్ల తేటతెల్లమవుతున్నది.

"పరిభ్రమణం" కథ చిన్నదైన చిచ్చుబుడ్డిలాంటిది.

వి. వి. స్వామి, (కరీంనగర్.)

* * *

మీ యొక్క 20.12.68 వార పత్రిక చూసిన తరువాత ఈ యొక్క లేఖ వ్రాయాలనుకున్నాను. నేను సహజంగా ప్రతి సంచిక చూస్తుంటాను. ఎక్కువగా 20—12—68 వార పత్రికలో ప్రచురించిన "శారద" అనే కథ చాలా నచ్చింది. ఇక పవని నిర్మల ప్రభావతిగారు వ్రాసిన శీర్షిక "సినిమాలలో స్త్రీల పాత్రలు" చాలా బాగున్నది. దానిలోని సీరియల్సు కూడా చాలా బాగున్నాయి. ఇక ముందు మీరు ఇటువంటి ప్రచురణలు ప్రచురించగలరని ఆశించుచున్నాను.

కె. అప్పయ్య, (మిర్యాలగూడ.)

సీరియల్

ఇల్లిందల సరస్వతీదేవిగారి కలంనుండి వెలువడిన నవల "జీవితవలయాలు" వూహించని విధంగా సమాప్తమైంది. అందరికీ అర్థమయ్యేట్టుగా నవలను చక్కగా సరసమైన భాషలో అందించారు. తమ సంతానానికి మహోజ్వల భవిష్యత్తు ప్రసాదించాలన్న ఆశ, ఆలోచనలతో స్వయం నిర్ణయం చేసుకోగల పిల్లలను వారిష్టం వచ్చిన మార్గాల్లోకి మళ్ళించే తల్లిదండ్రుల ప్రవర్తనకు చక్కానిదర్శనమిది యీ నవల. రచయిత్రి భావకల్పనకు చిత్రకారుని 'రామారావ్' రూపకల్పన అద్భుతంగా పుంది. చివర అందరు కలుసుకున్నట్లుగా నవల సుఖాంతంగా ముగిసినట్టుగా కాకుండా నవల్లోని పాత్రలను ఎవరి మానాన వాళ్ళను వదిలేశారు రచయిత్రిగారు. ఏది ఎలావున్నా కథా గమనం చక్కగా హృద్యంగా వుంది. కొన్ని సందర్భాలలో వాస్తవ జగత్తులో ఉయ్యాల లూగించి హృదయాన్ని మెత్తని బాధకు గురిచేస్తూ సాగింది.

పవిత్ర స్నేహానురాగాలకు నిలువుటద్దం ఉన్నవ విజయలక్ష్మిగారి "సురేఖాపరిణయం".

మేకా సావిత్రి (సికింద్రాబాద్)

* * *

ఈవారం సంచిక ఆంధ్రపత్రిక వారపత్రికలో మీరు ప్రచురించిన క్రొత్త సీరియల్ "సురేఖ పరిణయం" మరియు "జీవితవలయాలు", "ప్రేమించు ప్రేమకై" మొదలైనవి చాలా బాగున్నవి. పత్రిక ముఖచిత్రం చాలా బాగున్నది. దానిని రచించిన గెనిసెట్టిగారికి నా అభినందనలు.

ఎల్. గ్లాడ్‌స్టన్ (భీమవరం)

* * *

27—12—68 సంచికలో మీరు ప్రచురించిన "చెట్టుక్రింద ప్లీడరు," కథానిక వాస్తవానికి చాలా దగ్గరగా యున్నది. పెద్దకథ "ఆ అమ్మాయి" నేను వూహించిన దానికంటే..... చాలా చక్కగా ముగించేరు.

మంకర రామారావు, (ఎలమంచిలి).

రచయితలకు మనవి

కథలు, వ్యాసాలు

ప్రచురణకి స్వీకరింపబడని తమ వ్రాతప్రతులని తిప్పిపంపగోరే రచయితలు వ్రాతప్రతులతోబాటే తగుమాత్రం తపాలాబిళ్లలు అతికించిన, స్వంత చిరునామాకల కవరు కూడా పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు. స్టాంపులు మాత్రం పంపించినట్లయితే వ్రాతప్రతులు తిప్పిపంపబడవు. వ్రాతప్రతులతో గాక విడిగా స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజికల కవర్లు పంపినా వ్రాతప్రతులు తిప్పిపంపబడవు.

ప్రచురణకి స్వీకరింపబడని వ్రాతప్రతుల విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

నవలలు

ప్రచురణకి స్వీకరింపబడని నవలల వ్రాతప్రతులు మేమే తిప్పి పంపిస్తాము. వ్రాతప్రతులతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు పంపనవసరం లేదు. 100 అరఠావు పేజీలయిన ఉన్న వ్రాతప్రతులే నవలలకింద పరిగణింప బడుతాయి.

కార్టూన్‌లు

ప్రచురణకి స్వీకరింపబడని కార్టూన్‌లు తిప్పి పంపగోరేవారు కార్టూన్లతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు జతపరచి పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు.

షరా: వ్రాతప్రతులనీ, కార్టూన్లనీ వీలయినంత భద్రంగా తిప్పిపంపే ప్రయత్నాలు చేస్తాము కాని, వాటి విషయములో ఎటువంటి బాధ్యతనీ స్వీకరించలేము. ఈ షరతుని గమనించి రచయితలు తమ రచనలు, కార్టూన్‌లు పంపగలరు.

సంపాదకుడు
ఆంధ్రసచిత్రవారపత్రిక

10—1—69 లో ప్రచురించిన శ్రీమతి లక్ష్మీప్రసాద్‌గారి వ్యాసం నన్నెంతో ఆకర్షించింది. కొందరు అసభ్య వస్త్రాలంకరణ, అర్ధనగ్న దృశ్యాలు అని గొంతుచించుకుంటున్నారు గానీ, అసలు ఆ చిత్రాలని చూడని వారెవరు. వాళ్లే ఎక్కువ చూస్తున్నారు. అందుకనే నిర్మాతలు డబ్బు చేసుకుంటున్నారు. కాలం మారుతోంది. మనమూ మారాలి. పైగా అసలు ఇతర భాష చిత్రాలతో పోల్చి చూస్తే, ఇంకా మన నిర్మాతలు [illegible] కట్టుబాట్లని కాపాడుకుంటున్నారు. అది యేమైనా ఈ విమర్శకుల గోల భరించలేక. అసలు ఈ విమర్శలు చేసే వ్యక్తి ఎక్కువగా ఆడవారే! వారి జాతిని అర్ధనగ్నంగా చూపుతున్నారనే బాధ. దానికి మందు పోగొట్టాలని పూర్తిగా అర్ధనగ్నంగా చూపేయడమే! అప్పుడు వారూ సంతోషిస్తారు. ఇంకా విమర్శించడం మానేస్తారు. అప్పుడు నిర్మాతలు కూడా మంచి కళాఖండాలు సృష్టించవచ్చు.

టి. వి. సత్యనారాయణ, ఎం. ఎస్. ప్రసాద్, పి. గోపాలరావు, సి. వి. ఎస్. శాస్త్రి (కాకినాడ)

* * *

ఈ వారం [illegible], మరొక చిత్రం ప్రసాదిగారి "సినిమాలో అసభ్య వస్త్రాలంకరణ" వ్యాసానికి సమాధానంగా, శ్రీమతి లక్ష్మీప్రసాద్ గారు వ్రాసిన వ్యాసం చాల సమంజసంగా వున్నది. [illegible] నగ్నంగా [illegible] అని చెప్పుకుంటున్న వస్త్రాలంకరణతో, [illegible] (...), అంగాంగ విన్యాసములు, చాల [illegible] నా అభిప్రాయం [illegible]నికి లక్ష్మీప్రసాద్ గారిచ్చినట్లుగా "[illegible]" కథ నా 'రాత' చెప్పింది. రాఘవేంద్ర గారికి నా కృతజ్ఞతలు. [illegible] ఉన్న రామనాథం లాంటి [illegible], [illegible] చదివి నా కళ్ళు

ఉత్తరాలు

తెలుస్తారని ఆశిస్తున్నాము.

వి. రాజమోహన్, (సిరిగా)

* * *

ఈ వారము (27—12—68) పత్రికలో మహేష్‌గారి ముగ్గురుమార్కులు చదివి ఈ ఉత్తరము వ్రాయుటకు పూనుకుంటిని. పద్మశ్రీ బిరుదము నటీ, నటులకు వారియొక్క నటనాప్రావీణ్యమునుబట్టి ప్రభుత్వమువారు ఇచ్చెదరు. కాని వారియొక్క గుణగణాలును బట్టి యివ్వరని నా అభిప్రాయము. జి. రాజేశ్వరరావు (బొంబాయి)

* * *

ఈ వారంలో (10-1-69) మహేష్‌గారు వ్రాసిన ముగ్గురుమార్కులలో వ్రాసిన "జనగణ మన అధినాయక" అనే శీర్షిక చాల బాగుంది. నిజానికి మనలో జాతీయగీతముయొక్క అర్థం ఎంతమందికి తెలుసు? అని ప్రశ్నించుకుంటే, తేలికగా తెలుసుకోవచ్చును. ఈ విషయమే కాని, పద్మశ్రీ, పద్మభూషణ్ విషయమే కాని, ఇలాంటి విన్నవి గుడ్డిగా అనుకరించుకొంటూపోతున్నామంటే, ఆశ్చర్యపడవలసిన అంశముకాదేమో! ఇలాంటి విషయాలలో మన ప్రభుత్వము తీసుకునే శ్రద్ధ ఎంత? అని ప్రశ్నించుకొంటే మహేష్‌గారు వ్రాసిన విధంగా పై విషయాలు ఆలోచించడానికి తీరికలేదేమో (నవ్వ వలసి వలన). ముఖ్యంగా మన జాతీయగీతము యొక్క అర్థం గురించి అంత అశ్రద్ధ వహించుట బాగులేదేమో అనిపిస్తుంది. ఎవరైనా విదేశీయులు ఆ విషయముపైననే అడిగితే, మనలో ఎంతమంది చెప్పగలరు? దీనిపై వారేమనుకొంటారో ఒకసారి అయినా ఆలోచించామా! ఇటువంటి విషయాలలో పత్రికలు మరియు నేటి యువతరంవారు ప్రభుత్వముపై ఒత్తిడి తెస్తే బాగుంటుంది. ఆ మార్పు తొందరలో రాగలదని ఆశిస్తూ,

టి. విజయకుమార్ (పొట్లపల్లి)

ఆంధ్రపత్రిక వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 24-1-'69
కీలక నామ సం|| [illegible]

సంపుటము: 61 సంచిక: 22

స్థాపితము
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టు ద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రం: "[illegible] బరిలో"లో విజయలలిత


ఆమెని పెళ్ళి చేసుకుంటే కట్నం కూడా వస్తుంది!
అయూబ్
మంత్రి పదవి
అతనికి ఈ బస్సు దొరుకుతుందా?
మార్కిస్టు మిత్రుల గురించి నిన్ను హెచ్చరిస్తూ వచ్చాను...?
నాగర్‌కోయిల్ లాగా మార్కిస్టుల దుర్మార్గం

భారత్ - ఇరాన్ సంబంధ బాంధవ్యాలు

న్యూఢిల్లీలో ఇరాన్‌రాజా 'షా' గారి రాక కొంత సంచలనాన్ని కలిగించింది. ఆయన కరాచీలో సమితి సమావేశానికి హాజరై మన దేశానికి వేంచేశారు. కరాచీలో టర్కీ—ఇరాన్ పాకిస్తాను వ్యవహారాలు ముచ్చటించుకుని వచ్చారు. కరాచీలో ఈ సమితి సమావేశం కాశ్మీరు విషయాన్ని తేల్చడానికి జరిగింది. కరాచీలో జరిగిన సమావేశంలో కాశ్మీరు ప్రస్తావన నస్తే స్థానబలంలేకుండా ఎలావుంటుంది? పాకిస్తాన్‌ను బలపరచడమే జరుగుతుంది.

మన దేశానికి 'షా' గారి రాక గొప్ప సంబరం! వచ్చీరాగానే షాగారు పత్రికా విలేఖరుల సమావేశం ఒకటి ఏర్పాటు చేశారు. ఈ పర్యటన చారిత్రాత్మకమైన పరస్పర బంధాన్ని దృఢతరం చేయడానికని అక్కడ వెల్లడైంది. రెండు దేశాలూ పారిశ్రామికాభివృద్ధికి ఒండొరులు సహకరించుకోవాలని నిశ్చయించుకున్నారు. ఈ సహకారం వర్ధిల్లాలంటే జాయింటు సాహసకృత్యాల్ని మొదలుపెట్టాలన్నమాట!

మొదట చారిత్రాత్మకమైన బంధాల గురించి ఆలోచిద్దాం. గుజరాత్‌లో సంజాన్ అనే ప్రాంత మొకటుంది. ఎనిమిదవ శతాబ్దంలో ప్రవక్త జొరాస్టరు సహచరులు ఇక్కడ అడుగుపెట్టారు. అప్పటినుంచి భారత—ఇరాన్‌బంధం ఏర్పడింది. వీరి నిప్పుడు పార్శీలంటున్నాం. అరబ్బులు ఇరాన్‌పై దండెత్తినప్పుడు మన దేశంలో నివాస మేర్పరచుకున్నారు వీరు మన దేశానికి రావడానికి ముఖ్యకారణం మతోద్ధరణ. ఇస్లాం మతంలోకి మారలేక మతాభిమాన్ని చంపుకోలేక పారిపోయి వచ్చారు.

శతాబ్దాలు తరలిపోయాయి. 1526లో మొఘలు సామ్రాజ్య మూలపురుషుడు బాబర్ భారతదేశాన్ని వశం చేసుకున్నాడు. వెంటనే ఇబ్రహీంలోడీని రాజ్యభ్రష్టుణ్ని చేశాడు. తర్వాత ఢిల్లీ ఆగ్రాలకు పరిపాలకుడయ్యాడు. ఘనతవహించిన ఈ సామ్రాట్టు 1530 లో మరణించాడు. అతని కొడుకు హుమాయూన్. షేర్షానూరి ఆయనగార్ని ముప్పుతిప్పలుపెట్టి మూడు చెరువులనీళ్లు తాగించి భారత దేశాన్నుంచి తరిమేశాడు. హుమాయూన్‌గారు ఇరాన్‌లో స్థానం సంపాయించుకున్నారు. పర్షియన్ సైన్యాన్ని తోబరుచుకుని ఢిల్లీని ముట్టడించారు. తర్వాత మళ్లీ యథాప్రకారం మొఘలుపాలన సాగింది. 1857 వరకు ఇది నిరాఘాటంగా సాగుతూ వచ్చింది. చాలమంది పర్షియా సైనికులు, గొప్పవాళ్లూ అంతా హుమాయూన్ గారితో పాటు మనదేశంలో పాగా వేశారు. అలాంటి గొప్పవాడి కుమార్తె ఒకామె నూర్‌జహాన్. ఈమె జహంగీరు భార్య. చరిత్ర ప్రసిద్ధమైన మరొకామె ముంతాజ్ మహల్.



నాగర్‌కోయిల్ ఉపఎన్నికలలో పార్లమెంటుకు 1,28,201 వోట్లు మెజారిటీతో ఘన విజయాన్ని సాధించిన శ్రీ కామరాజ్.

ఈమె షాజహాన్‌గారి ప్రియమైన సతీమణి. ఈ విధంగా పర్షియా సంస్కృతి మొఘలు సామ్రాజ్యాన్ని ఆలింగనం చేసుకున్నది.

ఒకప్పుడు మనదేశంలో సంఘీభావానికి లోటులేదు. పటిష్టతకు భంగంలేదు. ఇలాంటి మన దేశానికి ఇతర దేశాలనుంచి చాలమంది రాజప్రముఖులు ప్రసిద్ధ పురుషులు, నాయకులు, ఉపనాయకులు అంతా వస్తూనే వున్నారు. ఈ రాకపోకలు మన దేశాన్నిగాని, మన మనుషుల్నిగాని ఏవిధంగాను కదల్చలేక పోయాయి. కాని, ఇప్పటి మాట వేరు. ఇప్పటి మన భారతదేశం బలహీనంగా వున్నది. ప్రజలు చీలికలు పేలికలుగా విరుద్ధ భావాలతో వుంటున్నారు. సరిగ్గా మహమ్మద్ షా గారి కాలంలో వున్నట్టుగా వుందన్నమాట!

ఆ కాలంలో ఎలా వుండేది? మహమ్మద్ షా గారు మనదేశాన్ని పాలిస్తున్నప్పుడు ఇరాన్‌నుంచి నదీర్షాగారు అడుగుపెట్టారు. ఇక్కడ భారత—ఇరాన్ సంబంధం మూడవసారి గట్టిపడిందన్నమాట. నదీర్షాగారు మహమ్మద్ షాగార్ని ముట్టడించారు. మహమ్మద్ షాగారి హయాంలో ఆయనచుట్టూ పర్షియా ప్రజల్ని పెంచుకున్నారు. అదే పరిపాలనలో బలహీనత. దానిని ఆధారం చేసుకునే నదీర్షా ధైర్యంగా ఢిల్లీకి రాగలిగాడు.

పెషావర్‌లో ఒక ప్రసిద్ధమైన వీధి వుంది. దానిపేరు తెలుగులో అయితే 'కథలు చెప్పేవాళ్ల బజారు.' ఇలాంటి కథలకోసం ఢిల్లీకూడా ప్రసిద్ధమైనదే. చల్లీమంది భాయీలు ఈ కథలకి నాయకులు. నదీర్షా వచ్చినప్పుడు ఒక కథ అల్లారు. అది నదీర్షా చచ్చిపోయాడు అని. ఈ కథని ఆసరా చేసుకుని కొందరు పర్షియా సైనికుల్ని చంపేశారు. ఇది నదీర్షా గారిని రెచ్చకొట్టింది. 'సువర్ణ మసీదు' మెట్లమీద కూర్చుని తెగనరకండని

ఆజ్ఞాపించాడు నదీర్షా. ఎత్తిన కత్తి దించకుండా హత్యాకాండ మొదలుపెట్టాడు. ఢిల్లీ తీవ్రంగా నష్టపోయింది. చావులు, లూటీలు, కాల్పులు—ఇలా మూడురోజుల దాకా కొనసాగింది. మహమ్మద్ షా గారి ముఖ్యమంత్రి నదీర్షాని ప్రార్థించాడు. నదిర్షాగారు కత్తిని ఒరలో పెట్టేశారు!

నదీర్షా మహమ్మద్ షాకి ఒక కత్తిని బహూకరించాడట! ఆ కత్తిని ఆఖరి మొఘలు పరిపాలకు డయిన బహదూర్షా బ్రిటిష్ కెప్టెన్ హాడ్సన్‌కు ఇచ్చాడు! ఇదొక విచిత్రమైన కథ.

కోట్లకొద్దీ అయిశ్వర్యాన్ని చేజిక్కించుకోడమే కాకుండా, నదీర్షా నెమలి సింహాసనం తరలించుకు పోయాడు—అది ఇప్పటికీ టెహరాన్‌లో వుంది. గోల్డెన్‌మాస్క్ అతని దారుణ కృత్యాలకు చిహ్నంగా ఇంకా అలానే వున్నది. ఈ మసీదుకు గురుద్వారాకి మధ్య సెంట్రల్ పోలీస్ స్టేషను వుంది. ఢిల్లీ జనసంఘ పరిపాలకులు ఈ పోలీస్ స్టేషన్‌ని గురుద్వారా కమిటీకి అమ్మేశారు.

షాజహాన్‌గారి ఎర్రకోటలో ఇరాన్ షాగారికి విందు ఇచ్చారు. ఇక్కడే నదీర్షాగారు కూడా ఒకప్పుడు అతిథిగా వున్నాడు! చాంద్‌నీ చౌక్‌మీదనుంచి ఆయన్ను తీసుకు వెళ్లలేదు అలా వెళ్లివుంటే, గోల్డెన్ మాస్క్‌ను చూసేవారు తద్వారా అక్కడ కూర్చొని నదీర్షా ఢిల్లీ నాశనానికి ఎలా తాపత్రయపడ్డాడో జ్ఞాపక మొచ్చివుండేది!

భారత—ఇరాన్ సంబంధ బాంధవ్యాలు బ్రిటీషు పరిపాలన కాలంలో ఇలా లేవు. 1600 డిశంబరు 31 వ తేదీన ఎలిజబెత్ రాణిగారు ఒక ఒప్పందాన్ని చేశారు ఇప్పుడు 'స్వ్యాయెజ్ బ్రిటిషవైఖరి'ని స్పష్టం చేస్తున్న పద్ధతికి అది నాంది బ్రిటిషు వారు మనదేశాన్ని ఆక్రమించుకుని విదేశాల ప్రమేయాన్ని చాలవరకు అరికట్టారు. తద్వారా దేశాన్ని సురక్షితం చేసుకున్నారు. మిలిటరీ, ఆర్థిక, రాజకీయంగా—ఏవిధంగానూ విదేశాల జోక్యం కలగజేసుకో నివ్వలేదు.

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. బ్రిటిషువారు పాలెపద్ధతిననుసరించి ఇతర దేశాల ప్రమేయం తగ్గించుకున్నారు.

(64వ పేజీ చూడండి)

ఆటగాళ్లలో ఓర్పు అవసరం



ఆట జరుగుతుండగా చూసేవారు ఆటస్థలంలోకి ప్రవేశించడం, అంతరాయం కల్పించడం వల్ల పోటీలను రద్దు చేసిన సందర్భాల గురించి యింతకు ముందు అనేకసార్లు ఈ శీర్షిక కింద రాశాను. టెన్నిస్‌లో క్రమశిక్షణని పాటించే తరగతికి చెందినవారుగా పరిగణింపబడే ఆటగాళ్ల ఆటలో జరిగిన మరొక సందర్భాన్ని యిప్పుడు చర్చిస్తాను. టెన్నిస్ వీధి వారి ఆటకాదు. అందువల్ల సహజంగా ప్రతి ఒక్కరూ ఆటగాళ్లలో క్రమశిక్షణని ఆశిస్తారు. పోటాపోటీగా జరుగుతున్నఆటలో ఆటగాళ్ళు మానసికంగా ఎంతో శ్రమకి లోనవుతారు. ఏమాత్రం అవరోధం కానీ, ఎవరైనా కలగచేసుకోడంగానీ చేస్తే అది ఆటగాళ్ని తలక్రిందులు చేస్తుంది. అయితే ఆటగాళ్ల ఓర్పుని ప్రదర్శించి ఆవేశాన్ని అణచుకోకపోతే క్రీడారంగం విలువ తగ్గిపోతుంది.

ఇటీవల జరిగిన ముఖ్యమైన పోటీలు ఆశియా ఛాంపియన్ షిప్ కలకత్తాలో, నేషనల్ హార్డ్ కోర్ట్ టోర్నమెంట్ మద్రాసులో జరిగాయి. అందులో అంపైర్ల తీర్పులని ఆక్షేపించడం అనేకసార్లు జరిగింది. కలకత్తాలో జరిగిన ఏషియన్ ఛాంపియన్‌షిప్‌లో రుమేనియా ఛాంపియన్ నాస్టెసె (గత సంవత్సరం, ఈ సంవత్సరం, జనవరి మొదటివారంలో, మద్రాసులో మంచిప్రదర్శన యిచ్చాడు) జె. ముఖర్జీతో ఆడటానికి నిరాకరించాడు. లైన్స్‌మన్ నిర్ణయాన్ని సవాల్ చేయడం జరిగింది. చివరికి ఆమాచ్ జె.ముఖర్జీకే యివ్వడం జరిగింది. లైన్స్‌మన్‌లుకూడా తప్పుచేస్తారన్న విషయాన్ని నేను ఒప్పుకుంటాను. వారు కృతజ్ఞతని ఆశించని పని చేస్తారు, కొద్దిగా ఏకాగ్రత తక్కువ అయిన సందర్భాలలో వారుకూడా తప్పులనేవి చేస్తారు. అయితే ఆటగాళ్లు వ్యతిరేకంగా ప్రవర్తించడం ఆటస్థలం నుంచి బయటికి వెళ్లిపోవడంలాటివి చేయకుండా సరైన పద్ధతిలో ప్రవర్తించాలి. టెన్నిస్‌లో ఏ స్థానంలో నించైనా తన ఆటని నిలబెట్టుకోడానికి మిగతా అన్ని ఆటల్లోకంటే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. జాగ్రత్తగా ఆడటం వల్ల విజయాన్ని సాధించవచ్చు. అలాంటప్పుడు అక్కడక్కడ పొరపాటు నిర్ణయం తీసుకోవడం జరిగినా దానివల్ల ఆటగాళ్ళు అంత తలక్రిందులు కాకూడదు. ధనవంతులకి మాత్రమే అందుబాటులో ఉండే టెన్నిస్‌లో ఆటగాళ్లు తమనుతాము అదుపులో పెట్టుకోడం అన్నది ఉండాల్సిన విషయం.

మద్రాసులో జరిగిన పోటీలో అమెరికా ఆటకాడు టిమ్ తన మాచ్‌ని మూడవసెట్‌లో విజయాన్ని సాధించే అవకాశం గల ఆనంద్ అమృతరాజ్‌కి వదిలేశాడు— ఆ సెట్‌లో వివాదాస్పదమైన నిర్ణయం చేయడం జరిగింది. డేవిస్‌కప్ యింతకుముందే ఆడిన ఈ 17సంవత్సరాల ఆటకాడు ఆనంద్ అమృతరాజ్ యిలాంటి సందర్భంలోనే చిక్కుకున్నాడు. ప్రేమ్‌జిత్‌లాల్‌కి ఎదురుగా ఆడుతున్నప్పుడు ఆనంద్ తన ప్రత్యర్థికి సెట్‌పాయింట్ అనుకూలంగాలభించినప్పుడుఆవేశపడ్డాడు. అప్పుడు లాల్ బంతినిఆనంద్‌వైపు కొట్టాడు. అంపైర్ 'ఫాల్ట్' అనంగానే సహజంగా ఆనంద్ ఆటని ఆపేశాడు. కానీ తన 'సర్వీస్'లో తప్పులేదని లాల్ అభ్యంతరం చెప్పాడు. లైన్స్‌మన్ కూడా అతన్ని బలపరిచాడు. రూల్స్‌ప్రకారం అయితే లైన్స్‌మన్ నిర్ణయాలని అంపైర్ తోసివేయవచ్చు, కానీ అంపైర్ ఆజ్ఞానుసారం ఆటని ఆపినప్పుడు ఆ పాయింట్‌ని తిరిగి ఆడటమే తగిన పద్ధతి. కానీ లాల్ అందుకు వ్యతిరేకించాడు. ఆ పాయింట్ కోసం తిరిగి ఆడే పక్షంలో తను ఆటని కొనసాగించనని బెదిరించాడు. అలాంటి సీనియర్ ఆటగాడు ఆ విధంగా ప్రవర్తించడం అన్నది ఏమీ బాగా ఉండదు. అది ఆటగాని తనం అనిపించుకోదని చెప్పాలి. ఈ రకమైన ప్రవర్తన విదేశీ ఆటగాళ్ల విషయంలో మనకేమీ కొత్త కాదు. ఆనంద్ ఆ సెట్ వోడి పోయాడు.

ఇలా నిర్ణయాలని ప్రశ్నించడం, ఆటని కొనసాగించడానికి యిష్టపడక పోవడం అన్నవి నానాటికీ ఎక్కువై పోతున్నాయి. క్రీడారంగానికి పేరు తీసుకు రావాలంటే ఆటగాళ్లు వీటిని నిరోధించాలి. గెలుపు ఓటమి అన్నవి ముఖ్యం కాదు. డేవిస్‌కప్ సీనియర్ ఆటగాళ్లు ఈ విషయంలో మార్గదర్శకులవుతారని ఆశిస్తాను.

—కె. ఎస్. నరసింహన్



సుంకిఘాటీ కొండల మీదనుంచి మేఘాలు తేలుతూ వస్తున్నాయి, తెల్లగా, నిండుగా—ఆడుతూ పాడుతూ స్వర్గం నించి భూలోక సంచారానికి పురాణకాలంలో వచ్చే దేవకన్యలలా. మేఘాలు నేలని తాకుతూ బరువుగా వచ్చి, తాటికమ్మలతో కట్టిన రామో హోటల్‌లోకి ప్రవేశించి, కూర్చున్న అందరినీ చలితో ఒక్కసారి గజగజలాడించి బయటకు పోతున్నాయి.

'చెక్‌గేట్'నీ, హోటలునీ, తక్కిన ఇళ్ళనీ చుట్టబెడుతూ నాలుగువైపులా ఎత్తయిన కొండలున్నాయి, మేఘాలు కప్పిన చోట వెండి రంగులోనూ, కప్పని చోట పచ్చగానూ అగుపడుతూ నూతికున్న గోడలలా ఉన్నాయి కొండలు—నూతి లోని కప్పలా ఉందా పల్లె—పల్లె అనడానికీ అవదు. ఆంధ్రా—ఒరిస్సా సరిహద్దు దగ్గరున్న సివిల్ సప్లయి 'చెక్‌పోస్ట్' అవడాన్ని చుట్టూ పదిపన్నెండు పూరిళ్ళు లేచేయి. అందులో ఉన్న వారంతా బియ్యం దొంగతనంగా సరిహద్దు దాటించే వ్యాపారస్తులే—అక్కడ ఉన్న పెంకుటిళ్ళు, రహదారి బంగళా, పోలీస్టేషను, చెక్‌పోస్ట్.

ఉదయం ఆరుగంటల నించి, రాత్రి పదిగంటల వరకు సాలూరు నించి జయపురానికీ, జయపురం నించి సాలూరుకి పోయే లారీలు, బస్సుల సంఖ్య కనీసం ఉంటుంది రెండు వందలు. అవన్నీ అక్కడ ఆగవలసిందే తనిఖీ కోసం.

ప్రొద్దు అప్పుడే పొడిచింది— సాలూరు నించి లారీలు, ఒక్క టొక్కటే వచ్చి ఆగుతున్నాయి. అటు జయపురం నించి బియ్యం బస్తాలు నింపుకొని తెల్లవారు జామున బయలుదేరిన సివిల్ సప్లయి బళ్ళు ఒక్కటొక్కటే, చెవులు దిమ్మలు పడేటట్లు శబ్దం చేసుకుంటూ, రెండో గేరులో ఘాటీ దిగుతున్నాయి, పాము మెలికల్లాటి రోడ్డు మీంచి నాలుగు మైళ్ళ దూరం ఆ కొండ చరియల మీది రోడ్డు, దాని మీద ఎక్కే దిగే మోటారు బళ్ళు హోటలు నించి కనిపిస్తున్నాయి.

చెక్‌గేట్ ఆఫీసు తలుపు లింకా తియ్యలేదు—రోడ్డుకి అడ్డుగా ఉన్న గేటు తాళం కూడా వేసి ఉంది. బంట్రోతు పళ్ళు తోముకుంటట, వీధి వరండాలో కూర్చున్నాడు, డ్రయివర్ల కేసి చూసి, పళ్ళు ఇకిలించి నవ్వుతూ—

లారీ డ్రయివర్లు, క్లీనర్లు, లారీలో ప్రయాణం చేసే ఒకరో ఇద్దరో డబ్బివ్వని ప్రయాణీకులు, రామో హోటల్లోకి ఒక్కరొక్కరే తాపీగా ప్రవేశిస్తున్నారు. అది హోటల్లా లేదు—ఆవుల శాలలా ఉంది— మీదిని తాటికొమ్మలున్నాయి కాబట్టి, కొంతలో కొంత నయమైనా, గాలితో వర్షం పడితే నాలుగు వేపుల నించీ జల్లు కొడుతుంది— కర్ర దిమ్మలు రెండు వరసల్లో పాతబడి ఉన్నాయి—ఒక వరస ఎత్తు, రెండోది పల్లం—వాటి మీద పొడుగాటి బల్ల చెక్కలు మేకు వేసి కొట్టేరు—క్రింది వరస కుర్చీగానూ, మీది వరస టేబిలుగానూ వాడబడుతోంది— ఒక మూలకి ఉంది పెద్ద కొయిలా పొయ్యి, రెండు కొలిమిలతో, దాని ప్రక్కనే పాత టేబిలొకటి, కప్పులు, సాసర్లు తదితర సామగ్రి తోనూ. పొయ్యి మీద, మూడువంతులు నీళ్ళు కలిపిన పాలు, మరుగుతున్నాయి—టీ అడిగినా, కాఫీ అడిగినా, డికాక్షను కాస్త గ్లాసులో పోసి, పంచదార రెండు చెమ్చాలు గబగబా గ్లాసులోకి కొట్టి, ఎల్యూమినియమ్‌తో పాలు కల్పిన మరుగుతున్న నీళ్ళు అందులో పోసి, గజమున్నర ఎత్తు నించి రెండుమూడు సార్లు కలిపి ఇస్తున్నాడు రామో—టేబిలు మీదనున్న బేసిన్‌లో ఆవిర్లు కక్కుతూ ఇడ్లీలున్నాయి—దోసెల పెనం వేడెక్కుతోంది పొయ్యి మీద—

కండలు తిరిగిన రామో నిండైన విగ్రహం, సంపెంగ రంగు ఛాయ కలిగి, నలభై సంవత్సరాలు పైబడ్డా, మధ్య వయస్సు పొలిమేరలు చేరుకో లేదు. స్నేహం కనపరచే పెద్దకళ్ళు, సదా ఆకర్షణీయమైన చిరునవ్వు ఎవరినన్నా ఇట్టే అతడికి ఆప్తుడిగా మారుస్తాయి.

ఎంతమంది వచ్చి ఏవి అడిగినా, ఆలస్యం లేకుండా కబుర్లు చెప్తూనే, చిరునవ్వు నవ్వుతూనే అన్నీ అందిస్తున్నాడు రామో. ఈ లైన్‌లో వెళ్ళే, డ్రయివర్లు, క్లీనర్లు, చాలామంది ప్రయాణీకులు, రామోకి సుపరిచితులు—అందరినీ, పేరు పేరునా పలకరించి, వాళ్ళు అడగకుండానే ఫలానాది కావాలని తెలుసుకొని అందిస్తున్నాడు.

ఇల్లుగా వాడుకుంటున్న భాగం చుట్టూ మాత్రం మట్టిగోడలున్నాయి. లోన రెండు గదులున్నాయి. ఒక గది నిండా సరుకులున్నాయి. రెండో గది పడక గది— వెనకకి ఒక చిన్న చావడి పంచ ఉంది. కొంత దూరంలో ఒక సెలయేరు ప్రవహిస్తోంది కొండ లోయలలోకి.

అక్కడ నిల్చొని, సెలయేటి గల గల వింటూ, కొండల నించి దిగే మేఘాల కేసి మగతగా,

చూస్తూ నిల్చుంది అలివేలు— సుమపుదేరిన పావురాయిలా, యవ్వనంతో జిగివచ్చి మెరుస్తోంది ఆమె నల్లటి శరీరం. నలుపు, శరీరానిదే కాని అందం అలివేలు సొత్తు— కొండ మించి దిగి ఆమెను తాకే పొడుగాటి నల్లటి మబ్బులు, ఆమె కేశాలతో పోటీ చేస్తున్నాయి. ఆమె కళ్లు మాట్లాడకుండానే మాట్లాడతాయి. నోరు చెప్ప కుండానే ఎన్నో సంగతులు చెప్తాయి. ఇప్పుడవి, చుట్టూ ఉండే ప్రకృతి సౌందర్యాన్ని తమలో ఇముడ్చుకొని ఆ అందంతో ఆటలాడుకుంటు న్నాయి.

డ్రయివర్లకి, తదితర ప్రయాణీకులకి కావల్సిన వన్నీ అందించి, రామో అలివేలు దగ్గరి కొచ్చి ప్రేమతో ఆమె భుజం మీద చెయ్యి వేసేడు. ఆమె ఆ పెద్దకళ్లతో, మగతగా, అప్యాయంగా అతడ్ని చూస్తూ, అతడి మెడ చుట్టూ చేతులు వేసి అతడి చెక్కిళ్లకి తన చెక్కిళ్లు రాసింది.

''రోజూ పగలల్లా కొండల మీది మేఘాలే చూస్తూ ఉండిపోతావు. విసుగెయ్యదా అలివేలూ నీకు?''

''ఎన్ని రోజులయినా అట్లాగే చూస్తూ ఉండిపోతా!'' అంది అలివేలు, రామో తలవిమిరి, ఒక పండు వెంట్రుక తీసి పారేస్తూ—

రామో ముఖం ఒక్కసారిగా నల్లబడింది, విచారంతో—కళ్లల్లో నీటి చుక్కలు మెరిసేయి—

భయంతో నిండిన గొంతుతో అలివేలు ఆత్రంగా అడిగింది· ''ఏమయింది నా రాజుకి..!' అంటూ అతడి కన్నీళ్లు తన చీర చెరగుతో తుడి చింది.

''సాంబడు మొన్న విడుదలయ్యేడుట కోరా పుట్ జైలునించి—కందుల గున్నయ్య లారీలో విన్న జయపురం వెళ్లేట్ట నీకోసం, సత్యం కోసం. అక్కడ తెలుస్తుంది మవ్విక్కడున్నట్టు— ఇవాళ నేరుగా యిక్కడి కొస్తాడు. డ్రయివరు నాని చెప్పేడు ఇప్పుడే...''

అలివేలు ముఖం భయంతో వాడిపోయింది. పళ్లు గిట్ట కరుచుకున్నాయి. ఆమె బేలగా అతడ్ని చూసి అంది. ''రానీ! వాళ్ల పేర్లు నా ముందెత్త బోక— సాంబడు యిడుదలై ఒస్తాడనే కదా నేనెట్టా సచ్చినా కాతరు లేకుండ, సత్యం, జయ పురం ఒదిలి పరారీ అయినాడు.. ఛీ! యీడి మగతనం మండ!'' ఆమె క్షణం ఊరుకొని అంది— ''నీకూ బయ్యమేనా? నువ్వూ నన్నొగ్గేస్తావా?''

అతడామెను దగ్గరగా తీసుకొని, ముంగుర్లు నిమురుతూ ఆమె కళ్లలోకి చూస్తూ అన్నాడు. ''నేనే బయపడేవోడినయితే, నెలదినాల క్రితం జయపురం నించి లారీలో నా దగ్గరి కొచ్చినపుడే... మరో లారీలో నిన్ను జయపురంతోలేసి ఉండే వోణ్ణి, జైలు నించొచ్చేక, సాంబడి కాళ్ల మీద పడమని చెప్పి— అలివేలూ! ఆరేళ్ల కిందట సాంబడి ప్రాపకంలో కొచ్చేనే, ఆరోజు నిన్ను చూసి అను కున్నాను..ఒక్కసారైనా నీ నల్లటి జుత్తు ముట్టంది, నీ ఒళ్లో తలదాచుకోంది, నీ కళ్లలోకి తనివితీరా చూడంది చచ్చిపోనని.. నా ప్రయత్నం లేకుండా ని అంత నువ్వే ఒచ్చేవ్.. నెలరోజులు నాతో ఉన్నావ్:— ఈ బతుక్కది చాలదా? ఇంక నేను చావడానికి ఎందుకు బయపడతా వలివేలూ?''

అలివేలు అతడ్ని పెనవేసుకొని అంది—''నిన్ను సంపేవోడు యింకా యీ బూమ్మీద పుట్టనేదులే.!'

హోటలోంచి రామో కోసం కేకలు వినిపించగానే నిట్టూరుస్తూ ఆమెను వదిలి, హోటల్లో కొచ్చేడు రామో.

దోసెలు వేస్తున్నాడు, ఇడ్లీలు అందిస్తున్నాడు, కాఫీ కలిపి ఇస్తున్నాడే కాని, అలివేలు గురించే ఆలోచిస్తున్నాడు రామో.

తనకి తల్లి, తండ్రీ, పెళ్లాం, పిల్లలు, బంధు వులు ఎవ్వరూ లేరు జ్ఞానం ఒచ్చిన నాటినించీ— పుట్టుకతోనే తండ్రి పోయేడు— పదేళ్ళు పెంచి తల్లి పోయింది. విజయనగరం, సాలూరు హోట ళ్లలో వంటవాడిగానూ, సెర్వరుగానూ పని చేసి చేసి, కొంత డబ్బు నిలవేసి ఒక ఉదయం లారీ ఎక్కి జయపురం వచ్చేసేడు పదేళ్ల క్రితం— మెయిన్‌రోడ్డు మీద చిన్నపాక అద్దెకు తీసుకొని హోటలు తెరిచేడు. తెరచిన రోజు నించీ బేరం బాగా అందుకుంది.

అప్పుడు,సాంబడు, సత్యం ఇద్దరూ ఒక నడిరాత్రి తన హోటలుకి వచ్చేరు. ఇద్దరూ వయస్సులో తన కన్నా ఐదేళ్ల చిన్న. వాళ్ల జేబులలో చిల్లిగవ్వ లేదు. మూడురోజులయి తిండి లేదు. వాడిపోయిన ముఖాలతో, నీరసించిన దేహాలతో తన దగ్గరి కొచ్చి సహాయం అర్థించేరు. వాళ్లకి ఆరోజు నుంచీ తన హోటలే ఇల్లుగా మారింది. కొద్ది రోజులలో తన సిఫార్సు వల్లనే ప్రసాదరావు లారీ లలో డ్రయివర్లుగా పని దొరికింది.

ఆరోజులలో ముగ్గురూ విడిపోలేని స్నేహితు లుగా మారిపోయేరు. ఏం చేసినా, చెయ్యదలచు కున్నా ఒకరినొకరు అడిగి చేసేవారు. ఒకరి వద్ద ఒకరికి దాపరికా లుండేవి కావు.

సాంబని, సాలూరు సాంబ అనేవారు—ఎత్తయిన భారీ విగ్రహం—ఒత్తయిన గిరజాల జుత్తు— స్టీరింగు చేత పుచ్చుకుంటే, కృష్ణుడు రథం తోలి నట్టే లారీ నడిపేవాడు— ఒకసారి, ఘాటీ అంతా ''రివర్సు గేర్''లో లారీని నడిపి ఎక్కించేడు. డ్రయివర్లలో అగ్రతాంబూలం సాంబది—రెండో వాడు సత్యం— సత్యం బండి నడుపుతే పుష్పక విమానంలో వెళ్తున్నంత హాయిగా ఉండేది.

జయపురం ఒచ్చిన ఏడాదికి సాంబ పెళ్లి చేసు కున్నాడు. సాలూరులో ఇల్లు తీసుకొని అక్కడే ఉంచేడు భార్యని. రెండేళ్లలో ఇద్దరు పిల్లలు పుట్టేరు. సత్యం బ్రహ్మచారిగానే ఉండిపోయేడు తనలానే.

ఆరేళ్ల క్రిందట, చిత్తూరు ప్రాంతానికి, సరుకులతో లారీ తీసుక వెళ్లవలసి వచ్చింది సాంబకి. అది పదిరోజుల 'ట్రిప్పు'. తిరిగి వచ్చేటపుడు లారీకి రిటర్ను 'లోడు', అలివేలు, ఆమె దూరపు బంధువు ఒక వృద్ధురాలు.

హోటలు గుమ్మం ముందు లారీ ఆపుతూనే సాంబే, కేక పెట్టేడు— ''రామో గురూ! సూడు ఇటువంటి గుంటని కొట్టుకొచ్చేనా? ఎలాగుంది సరుకు నాణ్యం? ఐను, ఐసయిపోవాలి గురూ చూసి నోడు! ఏవనుకున్నావ్, సాంబడంటే!'' మీసం మెలి వేసేడు.

అలివేలుని చూసి విస్తుబోయేడు రామో— ఎక్కడ ఈ సుందరి! ఎక్కడ లారీ డ్రయివరు సాంబడు! శిలా శిల్పాలలా నల్లగా ఉన్నా కోటి సుంద రుల రూపు రేఖా విలాసాలు ఇముడ్చుకున్న చిన్నది అలివేలు. ఆ అందం చూడగానే తను చలించేడు. సత్యం నిజంగా ఐసే అయిపోయేడు.

సాంబ చెప్పేడు కథంతా—''అరవగుంట గురూ! కాని సితూరు కాడసెటలయిపోనా రీళ్ళు—తెనుగు నాకన్న బాగా మాట్లాడతాది— ఎట్టా పట్టేనం టావా? అక్కడే ఉంది మన మొగాడితనం! దీనికీ ముసల్దే దిక్కు—ఈ ముసలి నజ్జుంది చూసేవ్, అదీ గుంటని యెవడికో ఒకడి కమ్మేసి డబ్బు చేసుకుందామని చూస్తోంది! నానో పెద్ద లారీ వానర్నని, యీ లారీ నాదేననీ చెప్పి ముసలి నంజని, గుంటని నాకొచ్చినాను!''

నిజం తెలిసేక ముసల్ది నెత్తీ, నోరూ కొట్టు కొని, బెంగ పెట్టుకొని, నెల తిరక్కుండా చచ్చింది—

కాని అలివేలు ఏమాత్రం చలించలేదు— సాంబడు కేవలం ఒకలారీ డ్రయివరే అనీ, పెళ్లాం పిల్లలూ ఉన్నవాడని తెల్సినా ఆమె తొణకలేదు. సీమ కుట్టినట్టున్నా అనిపించలేదు. ఆమె ముఖం మీది హాసం, కళ్లలోని వెలుగు, స్థైర్యం, సడలి పోలేదు. ఆమెకి ఒక్కటే నిజం అనిపించినట్టుంది. తను ఒక ఆడది. ఒక మగాణ్ని నమ్ముకొని వచ్చింది. వాడు ఎటువంటి వాడైనా, ఎవడైనా తనకి ప్రమే యం లేదు, అతడు అనని ప్రేమించినంత కాలం, తనని ఆడదానిగా చూసినంత కాలం. సాంబడు అప్పుడప్పుడు అలివేలన్ను మాటలు చెప్పగా, ఆమె తత్వం ఇదయి ఉంటుందనుకున్నాడు రామో.

అలివేలు వచ్చేక సాంబడు పూర్తిగా మారి పోయేడు. నిత్యం అలివేలు నామస్మరణే. పెళ్లాం పిల్లల్ని చూడ్డం మానుకున్నాడు. నెలకింత భరణం పారేస్తున్నాడు. కొన్నాళ్లు హోటల్లోనే కాపురం పెట్టి తరువాత అద్దెకి ఇల్లు తీసుకుని మారేడు. సత్యానికి, తనకీ వార్నింగు ఇచ్చేడు. ''గురూ! అది నా మడిసి! దాని మీదెవరు కన్నేసి సరసం లోకిదిం చినా అడ్డి కతమ్ చేసేస్తాను...... కబడ్దార్!' అన్నాడు, తాగొచ్చి, ఒకరోజు—

కాని అలివేలు మీద కన్ను వేసేడు సత్యం.''రామో గురూ! చూస్తూ ఉండు. ఈ గుంటని నానెగ రేసుక పోతాను. పెళ్లాం పిల్లలున్నడీలా నంజ కొడుకు ఆడికెందుకు గురూ వయసులోని గుంట! దీన్నినానోసూపు సూడకపోతే నాను దొమ్మరి నంజకు పుట్టినవోడినే!'' అని ఉపన్యాసాలిస్తూ ఉండే వాడు సత్యం.

సాంబడు లేనప్పుడల్లా సత్యం, వాడింటికి వెళ్లి అలివేలుతో కబుర్లు ఆడేవాడు. ఎన్నోసార్లు ప్రయ త్నించేడు కాని అలివేలు లొంగలేదు. ఒకసారి బలాత్కరించబోయేడు. చేతికున్న వెండి కడియా లతో బుర్రమీద బాదింది. కాని ఆ సంగతి సాంబతో

నీరు పల్లమెరుగు

చెప్పలేదు—మర్నాడు మళ్ళాసత్యం, ఇంటికి వస్తే వద్దనీ చెప్పలేదు.

తనూ (రామో) వెళ్ళేనాడు— తన కోరిక కని పెట్టలేకపోలేదు అలివేలు. కాని తన కోరిక, స్నేహ ధర్మం ముందు తలవంచింది— మనసులో కోరిక మనసులోనే ఉండిపోయింది— "బావగారు సాలా తగు మనుషులు!" అని వెటకారం చేసేది అలివేలు. కన్పించేది తనని, అందకుండా దూరంగానే ఉంటూ.

సాంబకి అలివేలుమీద అనుమానం కలగడం సహజం. అది సత్యం ప్రవర్తనతో హెచ్చయింది— ఒకోనాడు, రాత్రి పదింటికి ట్రిప్పునించి ఇంటికి రాగానే, సత్యం అలివేలూ సరదాగా కబుర్లు చెప్పు కుంటూ కూర్చోడం చూసేవాడు. సత్యాన్ని హెచ్చ రించేడు తను లేనపుడు తన ఇంటికి రావద్దని. అలి వేలుని బెదిరిస్తే, "ఆడొస్తే, నానేం చేసేది!" అనేది.

రానురానూ అలివేలుని హింసించడం ప్రారం భించేడు. తాగొచ్చి, నానా దుర్భాషలు ఆడడం, ఎదురు జవాబిస్తే తన్నడం చేసేవాడు— ఒకరోజు రాత్రి పదకొండుకి బాగా తాగి ఒచ్చేడు సాంబడు. అలివేలు సత్యంతో నవ్వుతూ మాట్లాడుతోంది. చిన బుడ్డీ దీపం వెలుగులో ఇల్లంతా చీకటిగా ఉంది. వస్తూనే ఆరంభించేడు సంఘర్షణ. ఇద్దరికీ సంబంధం కట్టి ఇద్దరినీ బూతులు తిట్టేడు సాంబడు. అలివేలు జుత్తుపట్టుకొని గొరగొరా ఈడ్చి చావబాదేడు— సత్యం అడ్డు పడగానే వాడి పొకతాపుతన్ని వాడిమీద కలియబడ్డాడు. "సెప్పు ఎంజకొడుకా! నిజం సెప్పు! నిను నరికేస్తాను"— దాంతో సత్యం బాగా ఉగ్రుడయిపోయేడు. "సంబం ధం ఉంటే ఉంటాదిరా కైరాతియెదవా! పెళ్లాం పిల్లలున్న ముసలి నా కొడుకువి, నీ కెందుకురా పడుసు గుంట? నాలాటి మడిసితో ఉంటే దానికి రాణింపు కాని, తాగుబోతుయెదవ్వి నీతోదానికి మనువేటి? పదే అలివేలూ.... నాతో పద!" అంటూ అలివేలుని లేవదియ్యబోయేడు. అంతే— ముందు వెనకలాలోచించకుండా, సాంబడు, బాణాకర్రతీసి సత్యాన్ని తలమీద బాదేడు. చుట్టుప్రక్కని ఇళ్లి వాళ్లొచ్చి అడ్డం పడకపోతే సత్యం ప్రాణాలు వెంటనే పోను. పోలీసులొచ్చి సాంబని అరెస్టు చేసి తీసుక పోయేరు. చావు బ్రతుకులమధ్య పూగి అఖరికి సత్యం బ్రతికి బైటపడ్డాడు.

సాంబకి మూడేళ్ళ జైలుశిక్ష పడింది. జైలుకి వెళ్తూ సాంబ ప్రతిజ్ఞ చేసేడు. "మూడేళ్లంత నోకిలే! ఆవంజ యీమధ్యనెవడితోనన్నా పోయిందా దాన్ని, ఆడినీ కూడా కూనీ చేస్తాను! యీడు సాలూరు సాంబడు!"

సత్యం కోలుకున్నాక, అలివేలు సత్యం ప్రాపకం లోకి వెళ్లిపోయింది ఏదో సహజమైన పని చేస్తు న్నట్టు. ఆమె అప్పుడూ ఏమీ చలించలేదు.— సాంబ ఎన్నడూ ఆమె జీవితంలో లేనట్టే ప్రవ ర్తించింది— ఆమె సిద్ధాంతం ఒకటేనని రామో అనుకున్నాడు— తమె తానొక స్త్రీ నేనని ఎప్పుడూ మరిచిపోదు. ఆమెకి కావల్సింది ఒకే మగాడు. ఆ మగాడు తనని ఆదరించి, ప్రేమించినంతకాలం, తాను అతడ్ని ఆదరించి ప్రేమిస్తుంది— తనని ఆ మగాడు వదిలేసిననాడు, తనూ అతడ్ని వది లేస్తుంది. అదే పౌసం..... అదే అందం..... అదే వెలుగు, కళ్లలో.......

బిల్లుచెల్లించి డ్రయివర్లు ఒక్కరొక్కరే వెళ్లిపోయేరు. చెకింగ్ అయ్యేక ఒక్కొక్కలారీ గేసెడుతూ రెండో గేర్లో హూట్ ఎక్కు తున్నాయి. సివిల్ సప్లయి సూపర్‌వైజరు బాబుకి కాఫీ తీసుకెళ్ల డానికి డవాలా బంట్రోతువచ్చి, టీ తాగుతూ కూర్చున్నాడు.

జయపురంలో నాలుగయిదు హోటళ్లు లేచేయి. హోటలుకి బేరం తక్కువయింది. క్రమేపీ నష్టం రావడంతో జయపురం వదిలేసి సుంకిలో హోటలు తెరిచేడు తను. ఆతర్వాత అలివేలు సంగతి అట్టే తెలుసుకోలేదు రామో.

సుంకిమీదుగా లైనుకి వెళ్ళేటప్పుడు సత్యమే అన్ని సంగతులూ చెప్తూ అలివేలు సంగతీ చెప్పేవాడు. "గురూ! అదేం ఆడదో నాకు తెల్దు! యెవకటి జల్మం కాడనించి దానికినానే మగాడి నైనట్టు అంత ప్రేమగా ఉంటుంది గురూ! నాకే అప్పుడప్పుడు బయమేస్తది దాని యిదిచూసి..."

సాంబడింక రెండు నెలలకి విడుదల అవ తాడనగా సత్యం తత్వం మారి పోయింది. ముఖంలో ఆందోళన భయం ఎప్పుడూ. సలహాలడిగేడు ఏం సలహా ఇవ్వడం? ధైర్యంగా ఉండమ న్నాడు. కాని ఒకసారి దెబ్బతిన్న మనిషికి ధైర్యం ఎక్కడ? ఒకనాడు సాలూరు వేపు ట్రిప్పు వెళ్ళేడు—మరి జయపురం తిరిగి వెళ్లలేదు సత్యం.

నెలరోజుల క్రిందట— తెల్లవారు జామున ఒక లారీ ఆగింది. డ్రయివరునాని, తలుపు కొట్టిలేపేడు. రామో లేచి తలుపు తీసేడు కళ్లు నులుపుకుంటూ. నాని చెప్పేడు— "గురూ! సత్తెం వారంరోజులయి పత్తానేదు— సాంబడొచ్చి సంపుతాడని' బయపడి ఉడాయించేడు— ఇదుగో అలివేలు— నీ కాడికి ఒట్టుకపోయి ఒప్పజెప్పమన్నాది— ఒప్పచెప్పేసి నాను— నా పూచీ తీరిపోనాది!" అని అలివేలుని అప్పగించి, కాఫీఅన్నా తాగకుండా వెనక్కి తిరిగన్నా చూడకుండా పరుగెత్తి పోయేడు—

అలివేలు, నెల్లాళ్లయి తన మనిషయిపోయింది. ఆమె, తనలోని అంతర్భాగమయిపోయింది. ఆమె జీవితంలో ఇదివరకెప్పుడూ సాంబకాని, సత్యంకాని ఉన్నాడనన్నా ఆమెకు గుర్తున్నట్టు లేదు. తనమీద ప్రేమ, అనురాగం, అప్యాయత గాఢంగా కనపరు స్తుంది. ఆమె యొక్క అనుభూతులన్నీ గాఢ మైనవే.

అలివేలు అంది— "అసలు ఆరోజున నిన్ను చూస్తినే, నీ కళ్లల్లో, నీకు నా మీదనున్న కోరిక గ్రయించినప్పట్నించీ, ఎప్పుడో ఒకనాడు, నీ దగ్గ రికే యెళ్లాలని రాసుందని, నాకు తెల్సు!" ఆమెకి

[illegible]

సత్యం పరారీ అవగానే తనని వెతుక్కుంటూ వచ్చింది. తనొక్కడే ఈ ప్రపంచంలో ధైర్యంగా నిర్భయంగా, చావుకన్నా తెగించి, ఆమెను చేరదియ్య గలడన్న నమ్మకంతో— ఆమె సందేహించనవసరమే లేదు! 'అలివేలు! ఆమె సాహచర్యం తనకు దొరక డమే పదివేలు...... కాని ఆమె తన దగ్గరికొచ్చింది సహాయం కోసంకాదు, తనని అర్పించుకుందుకి— తనని పురుషుడిగా స్వీకరించేందుకు...... ఆమె స్త్రీ కనక—

తనకి సాంబడివల్ల చావు.వచ్చినా సంతోషమే, అలివేలు ప్రక్క నుండగా—

పగలు పది గంటలయినా, ప్రొద్దున ఆరు గంటల లానే ఉంది— మేఘాలు ఇంకా దట్టంగా కమ్ము కొస్తున్నాయి—

దోసెల పెనం ఇంక దించేద్దాం అనుకుంటూ ఉండగా, జయపురం నించి గున్నయ్య ఎర్రలారీ వచ్చి ఆగింది— అనుకున్నట్టుగానే అందులోంచి దిగేడు సాంబడు.

సాంబడ్ని చూడగానే రామో ఉలిక్కిపడ్డాడు. బాగా ముసలాడై పోయినట్టుగా అయిపోయేడు సాంబడు. జుత్తు పక్షి గూడులా ఎదిగింది. గడ్డం బాగా మాసింది. జుత్తూ, గడ్డం నెరసిపోయేయి. బాగా తాగిఉన్నప్పటిలా కళ్ళు ఎర్రగా ఉన్నాయి— చేతిలో పెద్ద బాణా కర్ర ఉంది.

లారీ దిగేక సాంబడు, తృప్తిగా కొండల్ని, మేఘాలనీ, ఘాటీదిగే లారీలని తీవిగా చూస్తూ నిల్చున్నాడు కొంతసేపు—తరువాత హోటలు కేసి నిదానంగా చూసి చూసి, గంభీరంగా ముఖం పెట్టి, ఆవేశాన్ని అప్పుకుంటూ మెల్లిగా అడుగులు వేసుకుంటూ హోటల్లోకి ప్రవేశించేడు. హోటల్లో ఉన్న డ్రయివర్లు సాంబడు రాగానే చల్లగా జారుకున్నారు.

రామో ఊపిరి బిగ పట్టి నిల్చున్నాడు, తాపీగా దిక్కులు చూస్తూ వస్తున్న సాంబని చూస్తూ. కాని తొణక లేదు. ఆందోళన వ్యక్తం చెయ్యలేదు. సహాయంకోసం కేకలు వెయ్యలేదు.

సాంబడు మెల్లిగా వచ్చి రాముకి ఎదురుగా నిల్చుని, అతడికళ్ళలోకి నిదానంగా చూసిఅన్నాడు "రామోగురూ! నీసాంబడ్ని మరిచి పోయేవా?" ఆ మాటలంటున్నప్పుడు సాంబకళ్ళలో రెండునీటి చుక్కలు మెరిసేయి. అతడి గొంతు గాద్గదిక మయింది, ఆ మాటలంటూ ఉంటే.

'సాంబా!" అంటూరామో, సాంబని కౌగి లించు కున్నాడు— కాని రాముకి అనుమానం వేసింది. అలివేలు తన దగ్గరున్నట్టు సాంబకి తెలీదేమో తెలిసి ఉంటే ఇలా ప్రవర్తించడే!

దుఃఖంతో వణికేగొంతుతో అన్నాడు సాంబ. "అలివేలు లోపలుందాగురూ!"

ఆశ్చర్యపోతూ అవునన్నట్టు తల ఊచేడు రామో సాంబలో వచ్చిన మార్పు అనూహ్యమైనది.

కళ్ళు తుడుచుకుంటూ సాంబ అన్నాడు— "గురూ! అలివేలులాటి నిజాయితీమడిసి ఎక్కడా నేదు—నన్ను నమ్ముకున్నంత కాలం మరొడ్ని దగ్గరకు రానివ్వనేదే—[illegible]

[illegible]

మొత్తం ఆగనేదు— సత్తిగాడిని అలాగ నంపేసే ఉందును. ఇద్దరికి చవహావణ సెప్పడానికి జయపురం యెళ్ళేను నిన్న —కుక్కయెదవ. దాన్ని ఒగ్గేసి పారిపోనాట్ట. పేణం అంటే అంత తీపి, పిరికి సంజకొడుక్కి—నమ్ముకున్న ఆడమడిసిని దొంగెదవల మద్దె ఒంటిగా ఒదిలేసి ఉడా యించేడు. అప్పుడు కాదు గాని, యిప్పుడు ఆడి దుమ్ముదిరక్కొడతాను అగుపడితే! గురూ! ఒక్క సారి అలివేలుని పిలు....దానికాళ్ళ మీద పడిచెమాపణ సెప్పుకుంటాను!

రామోకొయ్యబారి పోయేడు క్షణకాలం— చల నం కలిగేక, దుఃఖం నిండిన మనస్సుతోగాద్గదిక కంఠంతో అన్నాడు. "నిజంగా ఎంతమారిపో పోయేవ్ సాంబా! నీమంచితనం చూస్తే నాకు సిగ్గేస్తోంది!"

"నీకు సిగ్గెందుకు గురూ! మొగాడివంటే నువు! సావుకి కూడా తెగించి ఒకదిక్కులేని ఆడదాన్ని నీ ప్రాపకంలోకి తీసుకున్నావే..నాకు నిజంగా గురువ్వి..." అన్నాడు ముక్కు ఎగ బీలుస్తూ—

రాముకి సాంబడిమీద అపారమైన జాలి, ప్రేమ వాత్సల్యం పుట్టుకొచ్చేయి— అలివేలుని ఈమనిషి, నిజంగా ప్రేమిస్తున్నాడు— ఈమనిషినించి ఆమెని కాజేయడం, ఇతడికి ఆమెను కాకుండాచెయ్యడం తనకి చేతకాని పని— తనూ ఆమెని ప్రాణపదంగా ప్రేమిస్తున్నా తను వంచకుడు మాత్రం కాలేడు. అలివేలు కోసం ఈమనిషి వచ్చేడు— ఆమెను క్షమించమని కోరి, తనతో తీసుకపోయేందుకు— ఎలా కాదన గలడు. తను? తన కామెమీదున్న హక్కేమిటి? తను ఆశ్రయమిచ్చినందుకు, నెల రోజులు తనని పురుషుడిగా స్వీకరించింది. అది చాలదా?

రామో బరువుగా అడుగులువేస్తూ ద్వారం వరకూ వెళ్ళేడు.

అప్పుడు అలివేలే బైటకు వచ్చింది. ఆమె

[illegible]

పాటం, పెదవుల కొనని కదిలించి మాయమ యింది. ఆమె కళ్ళు ప్రశాంతంగా ఉన్నాయి. ముఖం గంభీరంగా ఉంది.

ఆమెని చూస్తూనే సాంబ "అలివేలా! నన్ను క్షమించు......నన్ను క్షమించు అలివేలా" అని ఆమె కాళ్ళమీద పడి, రెండు పాదాలూ పట్టుకున్నాడు.

వెళ్ళిపోయిన డ్రయివర్లు మళ్ళా ఒచ్చి మూగేరు.

"ఛా! అదేమిటి సాంబా! లే! లే!"అంటూ, రామో సాంబని లేవదీసేడు, ఒకరిద్దరి, సాయంతో

అలివేలుఏమీ మాట్లాడలేదు.

సాంబ, [illegible] [illegible] ఆమెని వెర్రిగా చూస్తూ—

అంతలో రామో అన్నాడు— "నీ బట్టలూ, పెట్టె సర్దుకో అలివేలా......"అలివేలు అదిరిపడి అంది "ఎందుకు?"


రామో ఆమె కళ్ళలోకి విచారంగా చూసి అన్నాడు. "హోటల్లో ఉన్నావు వెళ్ళాల్సి..ఇక నీ ఇంటికి వెళ్ళడానికి!"

ఆమె తేరుకొని ప్రశాంత గంభీరమైన గొంతుతో అంది...... "ఇదే నా ఇల్లు! నువ్వెదనుంటే అదే నా యిల్లు!!' ఆమాటలని, గిరుక్కున తిరిగి లోనికి వెళ్ళి పోయింది.

సాంబ, నీరసంగా లేచి, రామోభుజం తట్టి. అన్నాడు— "వస్తాను గురూ! సెలవ్.....!"

ఆ మాటలని బరువుగా కాళ్ళీడ్చుకుంటూ పోయే సాంబని చూసేసరికి రామోకి దుఃఖం ఆగలేదు.

గున్నయ్య ఎర్రలారీ స్టార్టయింది.... వెళ్ళి పోయింది బరువుతో. కొండపించి మేఘాలు ఒత్తుగా దిగి హోటలును కప్పేసినయ్. హోటలు అందులోని జీవులు వాటిలోని అంతర్భాగాల యినట్టు— ●



ప్రశ్నావళి ?

కె. రామలక్ష్మి

జి. ఎస్, బరంపురం

ఒకప్పుడు, అంటే అవివాహితగా ఉన్నప్పుడు నాకు చిత్రలేఖనంలో కొంత ప్రవేశం ఉండేది. బొమ్మలు వేయడంలో పడ్డానంటే ఇతర విషయాలేవీ పట్టేవికావు ... ఇప్పుడు గీతకూడా చిన్నగా గీయగల నన్న విశ్వాసంలేదు. నా చిత్రకళ నాలో మరుగుపడ్డానికి కారణం సంసారం కాదంటారా ?

అలాఅనుకుంటే ఎలాగ? బాధ్యతలన్నవి కొన్ని హాబీలకి హద్దులు ఏర్పరుస్తాయి. సంసారం పెట్టిన తర్వాత మీవారు మటుకు తనస్వేచ్ఛలను అరికట్టుకోలేదా? ఉత్సాహం ఉంటేదారి అదే ఏర్పడు తుంది. కుంచెలా రంగులూ దుల పండి.

బి. ఎస్. పి. ఆర్, జఫర్‌పూర్

రామలక్ష్మిగారూ, మగవారిమీద మీకా సవతితల్లి ప్రేమ లేకపోతే మీరు చాలా మంచి వారంటాను.

బాగుంది. ఇంతకీ క్రితమే నను 'పురుషపక్షపాతి' అన్నారొక సోదరులు.

జి. హెచ్, వెల్లూరు

మూడవనెల గర్భంగా ఉన్నవారు కుట్టుమిషను తొక్కవచ్చునా ?

మీవారు దగ్గరలో ఉన్న ఏ లేడీ డాక్టరునైనా అడగండి సోదరీ?

సి. హెచ్. ఎస్. ఆర్, కటక్

ఓ విషయం అడుగుతాను. ఏమీ అనుకోరు కదూ? మీ కెంతమంది అమ్మాయిలున్నారు ?

ముత్యాల్లాగా ముగ్గురు!

వి. ఎస్. ఆర్, అంతల కోడేరు

నేడు ప్రపంచంలో పెరిగిపోతున్న అసూయ అన్యాయం అక్రమాలకు స్త్రీలే కారణం అని నా అభిప్రాయం.

అయి ఉండవచ్చు. కాని స్త్రీలలా తయారు కావడానికి కూడా ఓకారణం ఉండాలిగా. అది పురుషులే అంటారా?

పి. వి. ఆర్.-ఎమ్., నరసాపురం

ఒకవేళ మేము పంపే ప్రశ్నలకు సరియైన సమాధానం రాకపోతే ఏంచెయ్యాలి?

ట్రెయి ఎగైన్!

వి. వి, అనంతపురం

ఆ నాటి సావిత్రి సక్కుబాయి లాంటి స్త్రీలు నేటి స్త్రీలకు మార్గదర్శకులవుతా రంటారా ?

ఆ నాటి కర్రలు కొట్టి సర్వసౌఖ్యాలూ వద కొన్నిన సత్యవంతులుంటే [illegible] దక్కించిన కృష్ణమూర్తులు ఉంటేను!

ఆర్. ఓ. ఎమ్, మొగలవల్లి

అక్కయ్య భారతస్త్రీ ఒక్కరినే ప్రేమిస్తుంది. మరి భారత పురుషుడు ?

న్యాయంగా ఒక్కరినే ప్రేమించాలి చెల్లెలా!

ఐ. ఎస్. కె. పి, మలకపల్లి

నాకు భారత రాజ్యాంగము చదువ వలెనని ఉన్నది. కాని కొనవలెనన్న లభించుట లేదు ...

పబ్లికేషన్సు డివిజన్, సెంట్రల్ గవర్నమెంట్, న్యూఢిల్లీ వారికి రాస్తే పంపుతారు.

ఎమ్. ఎస్, పెద్దాపురం

నేను అనుకున్నవన్నీ నీవే వ్రాసేస్తున్నావు. నాకూ కొంత అవకాశం ఇయ్యి!

ఓపని చేయి సుజాతా, నీవనుకుంటున్నవి నాకు వ్రాయి. అప్పుడవి నేను వ్రాయడం మానేస్తాను. సరేనా!

బి. కె. ఎమ్, కాకినాడ

మీ 'ప్లాట్లు' ఎక్కడ సంపాదిస్తారు సిస్టర్ ?

మాతాతగారి తాళపత్రాలనుంచి బ్రదర్.

కె. కె. ఆర్, అనంతపురం

దుష్ట ప్రచారానికి గురి అయేవారు తమ పేరు నెలా రక్షించుకోవాలి రామలక్ష్మిగారు.

ముళ్లమీద పడ్డ బట్టని మెల్లగా తీసుకోవాలి అన్న సామెత వినలేదా రావుగారూ?

పి. ఆర్, ఖర్గపూరు

కిందటి జన్మలో నీవు నా అక్కయ్యగా **పుట్టావు.** కాని నేనంటే నువ్వు నమ్మ [illegible]

[illegible] కంటే క్రిందటి జన్మలో నేనేమిటో నాకు తెలుస్తూనే ఉందితమ్ముడూ, అందుకే నిన్ను నమ్మలేకుండా ఉన్నాను.

డి. ఆర్, పర్కాల

మీ హృదయం సున్నితమైనదని విన్నాను నిజమేనా ?

ఎవరు చెప్పారు బాబూ— స్నేహితులా? చుట్టాలా?

బి. ఆర్. ఆర్, కాకినాడ

రుణం అంటే మీకూ భయమేనా ?

ఆహా రుణమో? రణమో అన్నారు పెద్దలు.

జి. కె. కె, గుంటూరు

అసలు ఈ కుల పట్టింపులలో మీ ఉద్దేశ్యం తెలుపండి సోదరీ.

మనిషి మంచి, మాటమంచే కాని నాకసలు కులం గొడవలు తెలియవు సోదరీ,

డి. ఏ, గూడూరు

జర్నలిజం కోర్సు చదవాలంటే క్వాలిఫికేషన్సు ఏమిటి ?

డిగ్రీ ఉండాలి.

మీ వారు కవి, మీరు రచయిత్రి కదా మీ పిల్లల పేర్లేమిటి ?

కవిత. లలిత. త్రివేణి. నా స్నేహితులు మాటుకు పద్యం, వచనం, ఛందస్సు అంటుంటారు వాళ్లని!

ఎమ్. కె. ఎమ్, ఖర్గపూరు

మీరు దేనికి లొంగుతారు ?

ముది కొమ్మ వంగదు స్వామీ!

డి. హెచ్. ఏ, విజయవాడ

మీరు ఎక్కువ దేశం చూశారా అక్కా ?

లేదు సోదరీ, మనస్సు మహామేరువులనుదాటు తున్నది గాని కాలు గడపదాటు నంటూంది!

ఎస్. పి, జగిత్యాల

భక్తిమార్గము మినహాయించి జీవన్ముక్తి మార్గము మరొక టేదైనా కల దండీ ?

లేకేం— శత్రు మార్గం అవలంబించి ముక్తి నందిన వారున్నారుగా?

చదువు సంధ్యలులేని పల్లెస్త్రీలకంటే విద్యావంతులయిన పట్నవాసపు స్త్రీలే, ఎక్కువగా పెడత్రోవ పడుతున్నారు. దీనికి ముఖ్యకారణం ఏదయుంటుం దంటారు ?


ఎలా పై నిర్ణయానికి వచ్చారో చెప్తే కారణాలు లేక పరిస్థితులు నేను దర్యాప్తుచేస్తాను.

ఎస్. టి, ఖర్గపూరు

మీకు ఎలాంటి కథలంటే ఇష్టం ?

సుఖాంతాలు!

విఘ్నేశ్వరుని వరం



మహేష్

[illegible] 'భక్త విఘ్నేశ్వరుని [illegible] ఏం వరం కావాలని [illegible] [illegible] అంటూ [illegible] [illegible].

'[illegible] [illegible] [illegible].

'ఇదివరకు [illegible] రాజులు [illegible]. అద్భుతాలని, అధికారాన్ని, వైభవాన్ని [illegible] [illegible] [illegible]. [illegible] 'వాడేం [illegible]' అనే వారు. [illegible] [illegible] [illegible] అనేవారు.

'మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రభుత్వం రాజులను తొలగించింది. పూర్వం రాజులు పొందిన అధికారం, అదృష్టం మొదలైన వాటిని యిప్పుడు మంత్రులు [illegible] [illegible]. అందుచేత యిప్పుడు [illegible] [illegible] 'వాడేం [illegible] [illegible]' అంటారు. [illegible] వైభవంగా ఉన్న [illegible], [illegible] వచ్చినప్పుడు 'మంత్రి వైభవాన్ని అనుభవిస్తున్నాడు' చెప్తారు. [illegible] [illegible] 'మంత్రి [illegible] [illegible]' [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible] వాడుకున్నారా? ప్రపంచంలో [illegible] [illegible] ఇదే విషయం? గురించి ప్రశ్నించుకొంటున్నారా?' అని మరిగి ప్రశ్నించాడు [illegible]

'మంత్రులను గురించి నువ్వు యింకా అంత బాగాలేదు. మనది ప్రజాస్వామ్యదేశం. అంటే ప్రజలే దేశానికి అధికారులు. అయితే వారు దేశవ్యవహారాలను చూడడానికి ప్రజలు శాసన సభ్యులను యెన్నుకొంటున్నారు. శాసన సభ్యుల్లో యెక్కువమందికి యెవరి మీద విశ్వాసం ఉంటే ఆ వ్యక్తి ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి అవుతున్నారు. ఎంత సమర్థుడైనా, ఒకే వ్యక్తి అన్ని పనులను చూడలేడు కాబట్టి కేంద్రంలో ప్రధానమంత్రి రాష్ట్రాల్లో ముఖ్య మంత్రులు తమకు పరిపాలనలో తోడ్పడటం దుకు గాను మిగిలిన మంత్రులను నియమించుకొంటున్నారు. అందుచేత ప్రజాస్వామ్యంలో ప్రజలే నిజమైన అధికారులు మంత్రులు కేవలం ప్రజాసేవకులు మాత్రమే. కాబట్టి పూర్వపు రాజుల స్థానాన్ని యిప్పటి మంత్రులు ఆక్రమించారనడం సరియైనది కాదు.' అంటూ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు చంద్రరావు.

"[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible]' [illegible] [illegible] [illegible] ప్రారంభించాడు.

'ప్రధాన మంత్రి [illegible] ముఖ్యమంత్రి [illegible] పరిపాలనలో [illegible] [illegible] [illegible] మంత్రులు [illegible] [illegible]' అనే [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మంత్రి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఉండే [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అయ్యారు.

'ముఖ్యమంత్రులు కొందరు మంత్రులతో మాత్రమే [illegible]. తరువాత [illegible] [illegible] అనే [illegible] [illegible] ప్రజలు విరమింపజేస్తున్నారు. [illegible] మంత్రుల అవసరం ఏమిటి [illegible]? [illegible] [illegible] [illegible] [illegible] [illegible] స్వాతంత్ర్యానికి [illegible] [illegible] కొత్త [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పరిపాలనలో

తోడ్పడడానికి యీ అదనపు మంత్రులు నిజంగా అవసరం అయితే మొట్ట మొదటే వీరిని యెందుకు నియమించలేదు ? అనే ప్రశ్న ఉదయిస్తుంది కదా ! దీనిని బట్టి చూస్తే పరిపాలనా సౌకర్యానికి మంత్రి పదవులకు యేమీ సంబంధం లేదు. మిగిలిన ముఠా నాయకులకు ముఖ్యమంత్రి యిచ్చే లంచంగా మంత్రి పదవులు మారిపోయాయని వేరే చెప్పవలసిన అవసరం లేదు. పరిపాలన దృష్ట్యా కాకుండా కేవలం ఒక వ్యక్తిని గాని, అతని ముఠాను గాని సంతృప్తి పరచ డానికి మంత్రి పదవులను పంచి పెట్టినప్పుడు, ఆవ్యక్తి మంత్రి పదవిని తన స్వార్థం కోసం, తన ముఠా ప్రయోజనాలకోసం వాడుకోవడంలో ఆశ్చర్యం యేముంది?' అని చూడామణి ప్రశ్నించాడు.

ఇలాంటి విషయాల్లో కల్పించిన ఉదాహరణల వల్ల ప్రయోజనం ఉండదు. స్పష్టమైన సంఘటన యేదైనా ఉంటే చెప్పు. అప్పుడు దానిని గురించి ఆలోచించవచ్చును. అని చిదంబరం అనగానే చూడామణి చెప్పడం ప్రారంభించాడు.

'కేంద్ర ప్రభుత్వం విషయాన్నే ఆలోచించండి. మంత్రి వర్గంనుంచి యేదో ఒక కారణంవలన చాగ్లా రాజీనామా యిచ్చి వేశాడు. అతనిస్థానే మరో మంత్రిని నియమించలేదు. తరువాత అశోక్ మెహతా చెన్నారెడ్డి రాజీనామాలు చేశారు. వారిస్థానంలో కూడా యెవరినీ నియమించ లేదు. ఈ ముగ్గురు మంత్రులు చేయవలసిన పనులను మిగిలిన వారు సర్దుకొని చేస్తున్నారు.

'వీరు రాజీనామా చేసి కొన్ని నెలలు గడచి పోయినా, వీరిస్థానంలో ప్రధానమంత్రి యింకొకరిని నియమించలేదంటే, పరిపాలనకు యీ ముగ్గురు మంత్రులు అవసరమా? అనే ప్రశ్న వస్తుంది. 'అవసరమే' అని అంటే యింతవరకు వారిస్థానంలో యింకొకరిని యెందుకు నియమించలేదు ? అనే ప్రశ్న వేయవలసి ఉంటుంది. నిజంగా యీ ముగ్గురు మంత్రులు పరిపాలనకు అవసరం అయినప్పుడు, కొన్ని నెలలు గడచిపోయినా, వీరిస్థానంలో యింకొకరిని నియమించక పోవడం ప్రధాన మంత్రియొక్క నిర్లక్ష్యాన్ని తెలియ జేయడం లేదా? '

'ఈ ముగ్గురు మంత్రులు పరిపాలనకు అవసరం అంటే మొట్టమొదట వీరిని యెందుకు నియమించవలసి వచ్చింది? అనే ప్రశ్న వస్తుంది. అనవసరంగా ముగ్గురు మంత్రులను నియమిస్తే సంవత్సరానికి లక్షలాది ప్రజాద్రవ్యం వీరినిమిత్తం ఖర్చు కాలేదా? ఇది అధికార దుర్వినియోగం కాదా?

'తరువాత హర్యానాలో యిప్పుడు యేది జరుగు తున్నదో ఆలోచించు. కాంగ్రెసు పార్టీ మంచి, భగవద్దయాల్ శర్మ అతని అనుయాయులు రాజీనామా చేయడం వలన కాంగ్రెసు పార్టీకి మెజారిటీ పోయింది. అయినా, ముఖ్య మంత్రి యితర పార్టీల సభ్యులను తన పక్షా

ముగ్గురు మూర్ఖులు

నికి చేర్చుకొని, అధికారంలో ఉండడానికి తాపత్రయపడుతున్నాడు. ఇతర పార్టీల సభ్యులు కాంగ్రెసు పార్టీలో చేరాలంటే వారిని యేదో ఒక విధంగా సంతృప్తి పరచాలికదా! ఇది రాజకీయంగా అవినీతి కాదా ?

'చిన్న చిన్న రాష్ట్రాల్లో కూడా పాతిక ముప్పై మంది మంత్రులతో మంత్రివర్గాలు యేర్పడు తున్నాయంటే పరిపాలనా సౌకర్యానికి మంత్రివర్గ పరిమాణానికి యేమీ సంబంధం లేదని తేలి పోవడం లేదా? ఈ పరిస్థితిలో మంత్రి పదవి దేనికి చిహ్నమో ఆలోచించు' అన్నాడు చూడామణి.

'నువ్వు చెప్పిన విషయం యింతవరకు బాగానే ఉంది. అనవసరంగా పెద్ద పెద్ద మంత్రివర్గాలు యేర్పడు తున్నాయనే సంగతిని ప్రభుత్వం కూడా గుర్తించింది. అందుచేత శాసన సభ యొక్క పరిమాణాన్ని బట్టి మంత్రి వర్గ పరిమాణం ఉండాలనే నియమాన్ని యేర్పాటు చేద్దామని ఆలోచిస్తున్నారు. కాబట్టి నీ విమర్శకు ముమ్ముందు అవకాశం ఉండదు' అన్నాడు చంద్రరావు.

'కేవలం శాసనాల వల్ల రాజకీయపు అవినీతి. అరికట్ట బడుతుందనుకోవడం సరియైనది కాదు వెనుకటికి యెవడో అన్నాడట. 'మనం వెళ్లే దారిలో శత కోటి ఆటంకాలు ఉన్నాయని' 'అయినా ఫరవా లేదు. మన దగ్గర అనంత కోటి ఉపాయాలు ఉన్నాయని రెండవ వాడు సమాధానం యిచ్చాడు. అలాగే యేదైనా ఒక శాసనం ఉంటే, శాసన బద్ధంగానే సదరు శాసనాన్ని ఉల్లంఘించే దారులను సూచించ గల మేధావులు ప్రభుత్వ పక్షానికి దొరకక పోరు. ఈ మధ్యను పూరీలో యేం జరిగిందో తెలుసా? అంటు చూడామణి చెప్పడం ప్రారంభించాడు.

'పూరీ హిందువుల పుణ్యక్షేత్రం కాబట్టి అక్కడ యెవరూ గోమాంసాన్ని వండ కూడదని మ్యున్సిపాలిటీ ఒక నియమాన్ని యేర్పాటుచేసింది. ఈ మధ్యను ఒరిస్సా గవర్నరు అయిన షౌకత్ ఉల్లా అన్సారీ పూరీ వెళ్లాడు. అక్కడ గోమాంసాన్ని తినాలని అతను పట్టుపట్టాడు. అప్పుడు ప్రభుత్వోద్యోగులు అక్కడకు నలభై మైళ్ళ దూరంలో ఉన్న భువనేశ్వర్‌లో గోమాంసాన్ని వండింపించి పూరీ తీసికొని వచ్చారు. చూశావా! యిక్కడ నియమం, నియమంలాగా ఉంది. గవర్నరు కోరికా తీరింది. అలాగే మంత్రి వర్గ పరిమాణాన్ని గురించి చేయబోయే శాసనం కూడా ఉంటుంది.

'నీ మాటలను వింటుంటే మంత్రి వర్గ పరిమాణానికి యేదైనా దేవ రహస్యం ఉండ వచ్చునేమో' అని అనుమానం కలుగు తున్నది' అన్నారు. చిదంబరం.

'దేవ రహస్యం అనగానే గుర్తుకు వచ్చింది. దీనికి విభీషణుని వరం ఒకటి ఉన్నది' అన్నాడు చూడామణి.

'ఏమిటా వరం?' అని చంద్రరావు, చిదంబరం ఒకేసారి ప్రశ్నించగా చూడామణి చెప్పడం ప్రారంభించాడు.

'ఉత్తర దిక్కునకు అధిపతి అయిన కుబేరుని వద్ద పుష్పకం అనే విమానం ఉంది. ఆ విమానంలో ఉన్న ప్రత్యేకత యేమిటంటే 'ఆ విమానంలో స్థలం లేదు' అనే ప్రశ్న లేదు. ఆ విమానంలో యెంతమంది యెక్కినా యింకా కొంత మందికి చోటు ఉంటుంది. రావణాసురుడు కుబేరుని జయించి, పుష్పక విమానాన్ని స్వాధీనం చేసికొన్నాడు.

శ్రీరాముల వారు రావణాసురుని చంపిన పిమ్మట సీతాదేవి, లక్ష్మణుడు ఆంజనేయుడు విభీషణుడు మొదలైన వారితో కలిసి పుష్పక విమానం మీద అయోధ్యకు తిరిగి వచ్చారు. తరువాత శ్రీరాముల వారు పుష్పక విమానాన్ని విభీషణుడికి తిరిగి యిచ్చి వేశారు.'

'తిరిగి కుబేరుని వద్దకు వెళ్ళిపోవలసినదిగా విభీషణుడు పుష్పక విమానాన్ని ఆజ్ఞాపించాడు. అప్పుడు పుష్పక విమానం విభీషణుడుతో యిలాగ అంది.

'ప్రభూ! 'నాలో చోటు లేదు' అనే సమస్య లేదు. ఎంతమందినైనా నేను అవలీలగా భరించ గలను. ఈ సంగతిని మీరందరూ చూశారు కాబట్టి మీరు నమ్ముతారు. ముమ్ముందు కలియుగం వస్తుంది. అప్పుడు ప్రజలకు దేవునిమీదా విశ్వాసం ఉండదు. అందుచేత నా శక్తిని వారు నమ్మక పోవచ్చును. కాబట్టి కలియుగంలో ప్రజలకు కూడా నా శక్తి సామర్థ్యాలు మీద నమ్మకం కలిగే లాగున వరాన్ని ప్రసాదించవలసినదిగా కోరుతున్నాను.''

'పుష్పక విమానం యొక్క కోరిక సహేతుకంగా ఉన్నట్లు విభీషణుడికి తోచింది. అప్పుడు విభీషణుడు పుష్పక విమానానికి యిలాగ వరం యిచ్చాడు

'విమాన రాజమా! నీ కోరిక సహేతుకమైనదే. కలియుగంలో ప్రజలకు కూడా నీ మీద నమ్మకం కలిగే లాగున నీకు వరం యిస్తున్నాను. స్వతంత్ర భారత దేశంలో నీ అంశవలన మంత్రి వర్గాలు యేర్పడతాయి. ఆ మంత్రి వర్గాల్లో కూడా ఖాళీ లేదు. అనే ప్రశ్న ఉండదు. ఎంతమంది సభ్యులనైనా మంత్రివర్గాలు అవలీలగా భరించ గలవు. ప్రజలు వాటిని చూసిన తరువాత హోహో! పూర్వం పుష్పక విమానం కూడా యిలాగే ఉండి ఉండవచ్చును' అనే అభిప్రాయం వారికి కలుగుతుంది. దానితో కలియుగంలో ప్రజలకు కూడా నీ శక్తి మీద విశ్వాసం కలుగుతుంది' అని చూడామణి విభీషణుని వరాన్ని చెప్పాడు.

'చాలా చీకటి పడింది. ఇక మనం బయల్దేర వచ్చును' అంటూ చిదంబరం లేవగానే మిగిలిన యిద్దరూ అతన్ని అనుసరించారు. ●

కిమర్థ మిదం సర్వమ్

(లేక) విద్యార్థులలో సంచలనం

ఉన్నట్టుండి డిశంబరు ఫదో తారీఖు పట్టపగలు పదిన్నరకు మద్రాసు మవుంటు రోడ్డులో పెద్ద కోలాహలం బయలుదేరింది. సుమారు ఏడువందల మంది విద్యార్థులు పీటర్స్ రోడ్డు వైపు పెద్ద వూరేగింపులా పోతున్నారు. గవర్నమెంటు ఆర్ట్సు కాలేజి విద్యార్థులట వారు. వారికి న్యూ కాలేజి విద్యార్థులకూ ఏదో ఘర్షణ వచ్చిందట. రాళ్ళూ రప్పలూ, సోడాబుడ్లూ తీసుకుని న్యూకాలేజీ మీద విరుచుకు పడ్డారు. అతికష్టం మీద పోలీసులీ గుంపును చెదరగొట్టారు. ఈ సందర్భంలో న్యూకాలేజీకి చెందిన ఎనమండుగురు విద్యార్థులూ ఒకప్యూనూ-వెరసి తొమ్మండుగురు గాయపడ్డారు. సుమారు ఓ గంట తరువాత ఆర్ట్సు కాలేజీ ప్రాంతంలో మళ్ళా గలాటా ప్రారంభమయ్యింది. కాలేజీ ఆవరణలోంచి రాళ్ళతో పోలీసుల మీద రాళ్ళు రువ్వారు. అవి దారిన పోయేవారికీ తగిలాయి. టి. వి. యస్. ప్రాంతంలో అదుపులోకి పెట్టలేనంత అలజడి ప్రారంభమయ్యింది. కొన్ని సైకిళ్ళను కుప్పగా పోసి తగలెట్టారు. రెండో, మూడో సైకిళ్ళను కూవం నదిలో పారేశారు. భాష్పవాయు ప్రయోగం వరకూ వెళ్ళింది పరిస్థితి. అసలింతకూ యీ గొడవకు కారణం తెలియలేదు. మద్రాసు సెఫైర్ థియేటరు వద్ద ఆర్ట్సు కాలేజి విద్యార్థిని న్యూకాలేజి విద్యార్థులు కొట్టారని దాంతో అతని తరపున మిగతా విద్యార్థులు వచ్చారనీ అన్నారు.

ఆర్ట్సు కాలేజి ఉపాధ్యాయులను న్యూకాలేజి విద్యార్థులు అవమాన పరచారని, దానికి వారివద్ద నుంచి మన్నింపు కోరడంలో యీ గలాటా అయిందని కొంతమం దన్నారు. అసలు యీ రెండు కాలేజీల విద్యార్థులకూ కొంత ఘర్షణ వో నెలగా జరుగుతోందని మరికొందన్నారు. ఈ సందర్భంలో సుమారో డెబ్భయి మందిని అరెస్టు చేశారు. చాలా మందిని ఆసుపత్రిలో చేర్చవలసి వచ్చింది.

ఈనాడు విద్యార్థుల అల్లరులు దాదాపు విశ్వవ్యాప్తాలయ్యాయి. కొన్నిదేశాల విద్యార్థులు మంచి కారణాలతో చేస్తుంటే కొందరు అకారణంగానో లేక చాలా సామాన్యమైన కారణానికో యీసమ్మెలు చేస్తున్నారు.

ఫ్రాన్సులోనూ, ఇంగ్లండులోనూ— విద్యా విధానం, విద్యాబోధనా విధానంలోనూ కొన్ని మార్పులు, చేర్పులూ రావాలని అక్కడి విద్యార్థులు సమ్మె చేస్తున్నారు. వియత్నాం యుద్ధం పట్ల విముఖత ప్రకటిస్తూనూ, నీగ్రోల హక్కులను ప్రతిపాదిస్తూనూ అమెరికాలో విద్యార్థులు చేస్తున్నారు.

అధ్యాపకుల జీతాలను నిర్ణయించే హక్కులను లండన్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులే తీసుకున్నారట. అధ్యాపకుల బోధనాశక్తిని వారు పరిశీలించి వారి వేతనాలు నిర్ణయించుతారట. ఈ విషయం మీద బ్రిటన్ విశ్వవిద్యాలయం అధ్యాపకుల కార్యదర్శి డాక్టర్ కెనెత్ ఉర్విన్ మాట్లాడుతూ, "మన బోధనాశక్తిని పరిశీలించే హక్కు, జీతాలను నిర్ణయించే అధికారం మన విద్యార్థుల పరం అవటం కేవలం మన దురదృష్టం." అన్నారట.

టోన్యోజొకి (సోఫియా) యూనివర్శిటీ విద్యార్థుల సమ్మెలు, అలజడులు, అల్లరులు, తట్టుకోలేక మూసేశారట. ఆ ఆవరణలో చాలా తీవ్రంగా చెలరేగిన అల్లరుల నణచడానికి సుమారు ఏడు వందల మంది సాయుధ పోలీసు బలగం కావలసి వచ్చిందట.

రెండోసారి ఎన్నికలలో యూనివర్శిటీ రెక్టారుగా ఎన్నికైన డాక్టరు లంబార్ట్సుకు వ్యతిరేకంగా విద్యార్థులు జరిపిన అల్లరులు ఆపలేక పెనామా విశ్వవిద్యాలయం మూసివేశారట.


విద్యావిధానం సరిగా లేదని, అందులో మార్పులూ, కొన్ని చేర్పులూ అవసరమని రావల్పిండి (పాకిస్తాన్) లో విద్యార్థులు దుమారాన్ని రేపారు.

కురుక్షేత్ర విశ్వవిద్యాలయ ఆవరణలో ఒక విద్యార్థినిని అవమానపరచి, హేళన చేసిన విద్యార్థి మీద చర్య తీసుకోవాలని విద్యార్థినులు సమ్మె చేస్తే—మా విద్యార్థి మీద చర్య తీసుకుంటే మేమూ సమ్మె చేస్తామని విద్యార్థి బృందం ప్రకటించింది. వెరసి—కురుక్షేత్రం యూనివర్శిటీ అభినవ కురుక్షేత్రంగా తయారయింది.

రెండు వర్గాల విద్యార్థులకూ రాజకీయ విషయాల్లో ఏదో వాదన వచ్చిందట. దాంతో ఒక వర్గం వారు విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు వద్దకు వెళ్ళి ఆ వర్గంలో ఒక విద్యార్థిని వెంటనే బర్తరఫ్ చేయాలని కోరారట. అంత 'ఆఘ మేఘాల మీద' ఏ విషయమూ కుదరదనీ, ఆ విషయం పరిశీలించి తగిన చర్య తీసుకోవాలనీ ఆయన వ్వదానికి వారు అంగీకరించలేదట. దాంతో అన్నామలై విశ్వవిద్యాలయం మూతపడింది.

బెనారస్ హిందూ యూనివర్శిటీ మూత పడడానికి కల కారణాలు—వాటి మీది చర్చలు యింకా జరుగుతూనే వున్నాయి.

ఢిల్లీలో దయాల్‌సింగ్ కాలేజీకి చెందిన కొంత



మంది విద్యార్థులు బస్సులో ఏదో అల్లరి చేస్తే, వారిని నేరుగా డిపోకి తీసుకుపోయి, తన్నారనీ, ఢిల్లీ ట్రాన్స్‌పోర్టు యూనియన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ఆ కాలేజీ ఆవరణలోకి వచ్చిన ఓ జీపుకారుకి నిప్పు పెట్టారట. ఆ జీపుకారు డి.టి. యు. (ట్రాన్స్‌పోర్టు) శాఖదట. అంతేగాక, మరో ఆరు సిటీ బస్సులనూ తగులబెట్టారట.

సెకండరీ స్కూళ్ళ ట్యూషను ఫీజులు పెంచినందుకుగాను అహ్మదాబాదులో విద్యార్థులు సమ్మె ప్రారంభించి, అహ్మదాబాదుకు 167 కిలోమీటర్ల దూరంలో ఓ గూడ్సుబండిని ఆపి, రెండు ఆయిలు టాంకులకు నిప్పు పెట్టారట. లూధియానాలో విద్యార్థులు బెకెమన్ రైల్వే స్టేషన్‌కు నిప్పంటించారట. రికార్డులన్నీ ధ్వంసమయి పోయాయట. లూధియానాకు ఆరుమైళ్ల దూరంలో ఓ బస్సుకు

కిమర్థ మిదం సర్వం...

నిప్పెట్టారట.

ఫరిడ్ కోట్‌కి 20 మైళ్ళ దూరంలో వున్న ముక్తసర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు సుధీర్ కాలేజీ విద్యార్థుల మీద పోలీసులు జరిపిన కాల్పులకు నిరసనగా సమ్మె చేస్తున్నారు.

అమృత్‌సర్‌కి 30 మైళ్ళ దూరంలో వున్న గురుటిగ్ బహదూర్ కాలేజి విద్యార్థులు తమ నాయకులను పోలీసులు అరెస్టు చేశారని తీవ్ర నినాదాలు చేస్తూ వూరేగింపులు చేసి, పంజాబ్ రోడ్ వేస్‌కి చెందిన ఓ బస్సు మీద ముమ్మరంగా రాళ్ళు రువ్వారట. జగ్రావ్‌లో లజపత్‌రాయ్ కాలేజి విద్యార్థుల అల్లరులకు కాలేజి మూత పడింది.

ఢిల్లీ విశ్వవిద్యాలయం విద్యార్థుల సంఘ వుత్సవానికి శ్రీమతి ఇందిరాగాంధి మాట్లాడబోతుండగా విద్యార్థులలో వో చిన్న అలజడి బయలుదేరి, చూస్తుండగా అది పోట్లాట మీదుగా తన్నులాటగా మారిందట. విద్యార్థులు కుర్చీలతోనూ, కర్రలతోనూ శక్తివంచన లేకుండా తన్నుకోడం, వో కాస్సేపు చూసిన ప్రధాని గట్టిగా బల్ల గుద్ది, బిగ్గరగా అరుస్తూ "శాంతిః నిశ్శబ్దం: సైలెన్స్:" అన్నారట.

కొత్త సంవత్సరం జనవరి మూడో తేదీ సుమారు పన్నెండుగంటల ప్రాంతం (పగలు) మద్రాసుమైలాపూరు లజ్ చర్చి రోడ్డులో వున్నట్టుండి, "కండక్టర్ డవున్‌డవున్, డ్రైవర్ డవున్‌డవున్" అని నినాదాలు వినబడ్డాయి. పోలీసు బలగం ఎప్పుడు వచ్చిందో నిలబడి చిరునవ్వుతో ఆ దృశ్యం చూస్తోంది. మరికొందరు పౌరులు కూడా గుంపు గూడివున్నారు. అసలు సంగతేమిటని విచారిస్తే— రెండుమూడు కారణాలు చెప్తున్నారు. పదిపైసల టిక్కెట్టుకు వివేకానంద కాలేజీ విద్యార్థి ఒకతను, రూపాయి యిచ్చాడనీ, డిపోకి వచ్చి తీసుకో అని కండక్టరు అనడం వల్ల డిపోకి వెళితే, అక్కడ తన్ని పంపించారని, అదేమని అడగడానికి అతని స్నేహితులు ఓ నలుగురు వెళితే వారినీ తన్నారనీ అందుకే యీ సన్నాహమనీ కొందరన్నారు.

'12—ఎ' బస్సులో వివేకానంద కాలేజి విద్యార్థి స్త్రీలను హేళన చేస్తున్నాడనీ, కండక్టరు అది వారించినా వినలేదని, దాంతో ఆ విద్యార్థిని కండక్టరు డబ్బు సంచీ బెల్టుతో బాదాడనీ, అనక యీ విషయం అడగడానికి వెళ్ళిన మరో నలుగుర్నీ బాదారనీ మరికొంద రంటున్నారు.

నిజానిజాలు తేలలేదు.

చాలా పెద్ద గలాటా జరుగుతుందేమోనని అనుమానించినట్టు గాక, ఏ గొడవా రాలేదు. తప్పెవరిదీ అని నిర్ణయించే అవకాశం ఎవరికీ ఆట్టే వున్నట్టు కనబడదు. తప్పెవరిదైనా తప్పించుకు పోడం నాగరికతా లక్షణం అని చెప్పబోతే ఆ లక్షణం అవతలి వాళ్ళకూ వుండదా అని ప్రశ్నవస్తుంది. 1949 లో స్థాపించబడిన ఆలిండియా విద్యార్థి ఫెడరేషను అనే సంస్థ విద్యార్థులు అనవసరంగా అల్లకల్లోలాలు లేవదీస్తే వాటిని పరిశీలించి, తగు రీతిన న్యాయపరిశీలన చేసి, తగు రీతిన శిక్షించే అధికారాలు తీసుకుంటున్నట్టు ప్రకటించింది.

విద్యార్థుల తగువు తీర్చడానికి ఒక కోర్టు పెట్టాలని మద్రాసు ప్రభుత్వం ఆలోచిస్తున్నటు తెలియజేసింది. దీని అన్ని కాలేజీల ప్రిన్సిపాల్స్ ఆలోచిస్తున్నారట.

దేశ పరిస్థితి— ప్రపంచ పరిస్థితి ఇది.

ఓం శాంతిః శాంతిః శాంతిః

—పాలాక్షుడు ●



మరీ మరీ ఆలోచించి ఆ వాటాలో దిగాడు శంకరం. తను ఉండే ఇల్లు తనకు అనుగుణంగా ఉండాలని అతడి పట్టుదల. ఇళ్ళు వెదికిన కొద్దీ నిరుత్సాహం ఎక్కువైంది కాని, తన కోరిక తీరలేదు. చిన్న ఉద్యోగంతో అద్దె విపరీతంగా వెదజల్లే తాహతు తనకు లేదు. ఇవ్వగలిగిన అద్దెలో అన్ని సౌకర్యాలూ ఉన్న వాటా దొరకాలని అతడి పట్టుదల. ఇరవై గదులూ, ముప్పై బాత్‌రూంలూ అతడి కక్కరలేదు. రెండే రెండు గదులూ, చిన్న వంట గదీ—అదీ అతడికి కావల్సింది. వేసంగి కాలంలో కాస్త గాలి పీల్చుకునేందుకు ముందు చిన్న ఖాళీ స్థలం ఉంటే ఇహ చెప్పనక్కరలేదు—ఈ నమూనా యిల్లు హైదరాబాదులో దొరకాలంటే యజ్ఞం చేయాలని అనుభవం మీద తెలుసుకున్నాడు శంకరం. ఇంటి నుంచి వారావారీగా ఉత్తరాలు వస్తున్నై! "ఇల్లు దొరికిందా?—ఇక్కడ నాకేం తోచటం లేదూ." అని. అసలు హైదరాబాదులో ఉద్యోగం పడిందంటేనే శంకరం గుండెల్లో బాంబు పడింది. 'మనలాంటి బుల్లి సంసారాలకి బొబ్బర్లంకే హాయి, ఇక్కడ కొచ్చి ఏం బావుకోనూ' అని పదే పదే నాలుక కరుచుకున్నాడు శంకరం. ఈ మహాపట్నంలో తన కొచ్చే రెండువందల యాభైతో సంసారాన్ని ఎలా లాగాలో తలుచుకుంటే అతడి గుండె బావురుమంటుంది. అందులో కనీసం డెబ్బై అయిదు అన్నా పెడితేగాని తాడూ బొంగరం ఉన్న ఇల్లు దొరకదు. 'ఛీ, వెధవ ఉద్యోగం.'' అని అతికష్టం మీద సంపాదించుకున్న ఉద్యోగాన్ని కూడా తిట్టుకున్నాడు.

ఉద్యోగం మీద విరక్తి కన్నా అద్దెకు డెబ్బై అయిదు ఇవ్వవలసి రావటం అతడికి మరీ బాధగా ఉన్నది. "భగవంతుడా, అద్దె కొంపలు ఎందుకు సృష్టించావయ్యా!— తలకొక ఇల్లు కట్టించి ఇవ్వలేక పోయావటయ్యా, నీ సృష్టి బంగారం కానూ." అని లోలోనే ఉదారంగా తిట్టుకున్నాడు.

ఏమయితేనేం, ఇదారిళ్ళు చూసిన మీదట ఇప్పుడు దొరికిన ఇల్లు కొంచెం పసందుగా కనిపించింది శంకరానికి. ముచ్చటగా మూడే గదులు. సపరేట్ బాత్‌రూమ్. ప్రతిగదిలో తలుపులున్న అల్మారాలు. ముందు గదికి రెండు కిటికీలు—వంట గదిలో వంట చేసుకొనేందుకు గట్టు. పక్కనే [illegible]. పక్క వాటాలో ఇంటివాళ్ళు. ఎవ్వరి సరిగ్గా అంతే వాటా!

కాని ఒక్కటే చిక్కు— ఇంటి చుట్టూతా భరించలేనంత ఖాళీ స్థలం. సుమారు [illegible] గజాల పై చిలుకు ఉండవచ్చు. అంత స్థలానికి చుట్టూతా కాంపౌండ్ వాల్. అందుకే ఏసరి వేసినట్టు ఒక మూలగా ఇల్లు— ఇది ఎందుకో శంకరానికి మొదట్లో అర్థం కాలేదు. ఇంటివాళ్ళని అడిగాడు. "ఇంత స్థలం పెట్టుకుని ఓ మూలగా ఇల్లు కట్టారేమిటి?"ని. దానికి ఇంటాయన "ఆ! ఏముంది— ఇల్లు నా సొంతం, స్థలం నా తాత ముత్తాతలిచ్చింది. [illegible] బాగుంటే మరో రెండు ఇళ్ళు వేద్దామని." అన్నాడు. ఆయనకు ముగ్గురు కొడుకులు. "ముగ్గురికి మూడన్న మాట." అన్నాడు శంకరం. ఆయన నవ్వి ఊరుకున్నారు.

ఇల్లు దొరికింది, బయలుదేరి వచ్చేయమని రాశాడు శంకరం. గిలిబిలి మూటామూ నాలుగో రోజు వచ్చి వాలింది శ్రీమతి శాంత— నాలుగేళ్ళ పిల్ల ఇందుతో సహా. ఇల్లంతా ఓమారు కలియ చూసి "అంతా బాగానే ఉన్నది కాని, ఇంత ఖాళీ స్థలాన్ని చూస్తే భయం వేస్తున్నది బాబూ, దుబ్బులా గడ్డి పెరిగి వికారం వేస్తోంది." అన్నది శాంత.

'ఇదేం, మన సొంతమా?' అన్నాడు శంకరం.

'కాకపోతే మాత్రం? ఇంట ఉన్నన్నాళ్ళు శ్రద్ధ ఉండక్కర్లా!' అని సాగదీసింది.

'మనకెందుకులే పోనూ.' అన్నాడు.

కాని ఆ సాయంత్రమే ఇంటావిణ్ణి అడిగింది శాంత "పిన్నిగారూ, దొడ్డి అంతా బాగు చేయించి పూలమొక్కలో, కాయగూరలో వేయకపోయారా!" అని

"అఁ, ఆ ఓపిక ఎవరికి సిద్ధంటమ్మా—ముసిలి ముద్దులా, ఇంటి పనితోనే సరిపోతోంది." అన్నది ఇంటావిడ.

ఆరాత్రి శంకరంతో శాంత అన్నది. 'వాళ్ళకి ఓపిక లేకపోతే సరేసరి. మనమన్నా కాస్త బాగు చేయించుకుందాం'ని

శంకరానికి కూడా ఈ విషయంలో ఆసక్తి ఉన్నది. పూలమొక్కలతో నిండి ఉన్న పూరి కొంపయినా అందంతో మిలమిలలాడుతుందని అతడి అభిప్రాయం. ఇంత దొడ్డి ఊరికే అలా వదిలేయటం

అతడికి కూడ ఇక లేదు.

మర్రోజు సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికి వచ్చి తన వాటాకు ముందున్న ఖాళీ స్థలం బాగు చేయటం మొదలెట్టాడు. పది గజాల మేర గడ్డి అంతా చెక్కేసి నాలుగైదు పాదులు తీశాడు. శాంత జినియా విత్తనాలు చల్లింది. నీళ్ళు కూడ చల్లి లోపలకు వచ్చారు. ఇది చూస్తూన్న ఇంటావిడ ముచ్చట పడింది. అద్దెకుండే వారిలో ఆసించని మంచితనం వీరిలో కనుపించింది ఆమెకు. ఇంటి నిండా మేకులు కొట్టినట్టు కనుపించలేదు. పైగా దొడ్డి శుభ్రం చేస్తున్నారు. అద్దె కొచ్చే వాళ్ళంటే అలా ఉండాలి అని ఆమె అభిప్రాయపడింది.

ప్రొద్దుటే ఇందు నిద్ర లేచి విత్తనాలు మొక్కలు లేచాయో లేదోనని పరామర్శించి వచ్చింది. శాంత అది చూసి నవ్వుకుంది.

ఇంటివారి ముగ్గురు పిల్లలతో అప్పుడే స్నేహం కలిపేసింది ఇందు. నలుగురూ దొడ్డిలో పడి కేరింతలు కొట్టేస్తున్నారు.

ఇంటివారికి ఆడపిల్లలు లేరు— ముగ్గురే మొగపిల్లలు, ఎనిమిదీ, ఏడూ, ఐదూ!—ఆడపిల్లలంటే ఇంటివారికి తగని ముద్దు. అందులో ఇందు పచ్చగా, బొద్దుగా బంతిపూవులా ఉంటుంది. ఆ పిల్లను చూస్తే ఇంటాయనకు ఎక్కడలేని ప్రాణం. ఆఫీసు నుంచి రాగానే తన వద్ద కూచో పెట్టుకుని కబుర్లు చెప్పమనేవాడు, ఆడుకునేందుకు కూడ వెళ్ళనీకుండా—ఏమయితేనేం, ఆ పిల్ల మాటలవల్లనో, వీరి మంచితనం వల్లనో ఇంటివారికీ, వీరికీ మంచి సఖ్యత కుదిరింది. క్రమేపీ ఒక కుటుంబంలోని సభ్యుల్లా కలిసిపోయారు.

అప్పుడప్పుడు మాటల సందర్భంలో శంకరం ఇంటాయనతో అనే వాడు "మీరు మరో ఇల్లు కావాల్సొస్తే తర్వాత కట్టుకోవచ్చు—దొడ్డి ఇంత అయోమయంగా ఉంటే నాకు కిట్టదు సుమండీ—బాగు చేయించి పూలమొక్కలు నాటండీ, అప్పుడు ఇంటి అందం చూడండీ." అని. అందుకు ఇంటాయన "మీరేమైనా చెప్పండీ, ఎవరి అభిరుచులు వారివి—ఇంటికి వచ్చి కాసేపు ఇందుతో కబుర్లు చెప్పుకుని తర్వాత భాగవతం పుచ్చుకుంటే ఇక ఇల్లు స్వర్గమే కదండీ— ఎందుకొచ్చిన శ్రమ లెద్దురూ." అని నవ్వేశాడు.

"ప్చ్, అభిరుచి లేదు." అని శంకరం తనలోనే గొణుక్కున్నాడు.

ఇలా ఉండగా—

శంకరం వాటా పక్కనే అంటుకుని ఉన్న సందులో బాత్‌రూమ్ పక్కనే ఏ కాకి రెట్టలోంచి ఉద్భవించిందో ఒక చిన్న జామిమొక్క ఉదయించింది. ఈ మొక్కను మొదట ఇందు చూసింది. "అమ్మోయ్, అమ్మోయ్, అదిగో, అక్కడే బుల్లి మొక్క మొలిచిందోవ్." అని రొజుకుంటూ వచ్చి శాంతతో చెప్పింది. ఆరోజు నుంచే ఆ మొక్కకు సంరక్షణ మొదలుపెట్టింది ఇందు. క్రమేపీ, ఆ మొక్క ప్రాణం పోసుకుని ఎదగటం మొదలెట్టింది.

ఒకరోజు సాయంత్రం పిల్లలు ఆడుకుంటున్నప్పుడు ఇంటి వారబ్బాయి ఆ జామిమొక్క మీద కాలు వేశాడు. మొక్కంతా విరిగి పోలేదు. ఒక ఆకు మాత్రం నలిగింది. కాని ఇందు మనస్సు చివుక్కుమన్నది. "ఆ అబ్బాయి మొక్కని తొక్కేశాడు" అని ఇంట్లో అల్లరి చేసేసింది. "పోతే, పోయిందిలేవే, వెధవ మొక్క." అని శాంత కూడ విసుక్కుంది. ఎక్కడ నుండో ఊడిపడ్డ ఆ మొక్క కోసం ఇంత అల్లరి ఆమె భరించలేకపోయింది. ఏడుస్తున్న ఇందును చూసి "ఛప్, నోర్మూయ్" అని కూడ కసిరింది.

కాని, తర్వాత శాంత మనస్సు కూడ పీకింది. ఇందు ప్రాణంగా చూసుకుంటున్న వస్తువుకు అవాంతరం రాకుండా ఏర్పాట్లు చేస్తే మంచిదని తోచి వెంటనే ఆ మొక్కకి చుట్టూతా నాలుగు కర్రలు పాతి తాడుతో ఫెన్సింగ్ అల్లింది శాంత. ఇందు ముఖం ఇంతైంది. ఇహ ఆ మొక్క కంచుకోటలో కూచున్న రాజులా నిర్భయంగా ఎదగ సాగింది. చూస్తూండగానే కిటికీ ఎత్తుకి లేచి పోయింది జామిమొక్క!

శాంత కూడ నడవలేని స్థితికి వచ్చింది!

శాంతను పుట్టింటికి పంపేప్పుడు రైల్లో, కిటికీ ఇవతలకు తలపెట్టి "నాన్నోయ్, జామిమొక్కకు రోజూ నీళ్ళు పోయండి." అని ఆజ్ఞాపించి మరీ కదిలింది ఇందు.

ఇక కొన్నాళ్ళ పాటు శంకరానికి స్వేచ్ఛా జీవితం. వేళపట్టున ఇంటికి వచ్చేవాడు కాదు. ఆఫీసు అయిం తర్వాత ఏ రోడ్ల మీదో, సినిమాలోనో కాలక్షేపం చేసి హోటల్లో భోజనం చేసి ఇంటికి చేరేప్పటికి పది దాటేది. పొద్దుట ఆలస్యంగా నిద్ర లేవటం, ఆఫీసుకు వెళ్లే హడావుడీ—ఆ మొక్క మాటే మరచిపోయాడు శంకరం.

నెలరోజుల తర్వాత కులదీపకుడు ఉదయించినట్టు ఉత్తరం వచ్చింది. దాన్ని అంటిపెట్టుకునే వంకర అక్షరాలతో చిన్న ఉత్తరం—ఇందు రాసింది.

'నాన్న గారికి,

జామిమొక్క ఎదిగిందా? పిందెలు కాస్తున్నాయగా, దానికి నీళ్ళు పోయండి." అని.

కటుక్కున నాలుక కరుచుకున్నాడు శంకరం. గబగబ సందులోకి పరుగుతీశాడు. కంగారు పడాల్సిన అవసరం కనుపించలేదు. మొక్క ఏపుగా ఎదిగి చెట్టైంది. అయినా ఇందు కోరిక ప్రకారం మొక్క సంరక్షణభారం వహించాడు శంకరం. అప్పటి కప్పుడే చొక్కా తీసి పంకెకు తగిలించి, పలుగు తీసుకుని, చెట్టు మొదట్లో పిడచ కట్టుకపోయిన నేలను పెళ్ళగించి పాదు తవ్వటం మొదలెట్టాడు. ఈ దృశ్యం చూసిన ఇంటావిడ "అదేమిటి నాయనా జామిచెట్టుకు పాదక్కరలేదు. మొండి మొక్క, ఉన్న పళంగా వేపచెట్టంతై, కూచోదూ." అన్నది.

"మా ఇందు తవ్వమన్నది." అని ఓ వెర్రి జవాబిచ్చాడు శంకరం. తనలో నవ్వుకుని ఇంటావిడ నిష్క్రమించింది. పాదులో మూడు బిందెల నీళ్ళు కుమ్మరించాడు శంకరం. ఇక గుర్తుకు వచ్చినప్పుడల్లా ఈ కార్యక్రమం కొనసాగుతూనే ఉన్నది.

రెండు నెలల తర్వాత శాంత పుట్టింటి నుంచి తిరిగి వచ్చింది.

"ఫామిలీ ఆఫ్ ఫోర్—కుటుంబ నియంత్రణ పథకం ప్రకారం ఆదర్శ కుటుంబం మనది—ఇహ బల్లు ఎక్కేయాలి." అన్నాడు శంకరం నవ్వుతూ.

పిల్లల పెంపకం విషయంలో కొంత అనుభవం సంపాదించినా ఇంకా రాటు తేలలేదు శాంత. పిల్లడికి నీళ్ళు పోయటం అంటే వాడు ఉక్కిరిబిక్కిరయి ప్రాణం కడబట్టేట్టు చేస్తుంది. ఇది చూసి ఇక చూడలేక ఆ పని ఇంటావిడ తన మీద వేసుకున్నది. ఆవిడకు పసిపిల్లలంటే తగని ముద్దు. పిల్లడికి నీళ్ళు పోస్తూ, ఇందు చెంబుతో నీళ్ళు అందిస్తూంటే ఎక్కడలేని తన్మయత్వం వచ్చేది ఆమెకు. ఏనాడో తనను విడచి వెళ్ళిన తన పిల్ల గుర్తుకు వచ్చేది. 'ఆ దేవుడు ఆడపిల్లనే తీసుకు వెళ్ళాలా.' అని గడుసుగా భగవంతుణ్ణి తిట్టుకునేది. మళ్ళీ ఏ ఆడపిల్లో పుట్టుకు రావాలని ఆమెకి కోరిక లేకపో లేదు. ఇందును చూసినప్పుడల్లా ఆ కోరిక మరింత ఇనుమడిస్తుంది. గాఢమైన ఒక ముద్దుతో తృప్తిపడుతుంది.

తమ్ముడికి నీళ్ళు పోయటం కాగానే అదే చెంబుతో ఆ జామిమొక్కకూ నీళ్ళు పోయకుండా ఉండలేదు. అది ఆమెకు దినచర్యగా ఐపోయింది.

ఒకరోజు పొద్దుట కాఫీ తాగుతూ బెడ్‌రూమ్ కిటికీలోంచి రోడ్డు కేసి చూస్తూ నిలబడ్డాడు శంకరం. అప్రయత్నంగా అతడి దృష్టి కిటికీ చువ్వలకు అంటుకుని ఉన్న జామి కొమ్మల మీద పడింది. వాటి మధ్యన పచ్చని ఆకులలో ఓ పచ్చని పిందె అతడికి కనుపించింది. "ఇందూ, మాట." అని పిలిచాడు.

ఇందు ఆ పిందెను చూసి ఒళ్ళు తెలియని ఆనందంతో ఇల్లంతా గంతులు వేసింది. ఇంటి వాళ్ళతోనూ, పక్కింటి తన స్నేహితురాళ్ళతోనూ హడావుడిగా వెళ్ళి ఈ శుభవార్త చెప్పేసింది. ఆమెకు అంకురించిన ఆనందం మిగతావారు పంచుకున్నారో లేదో నన్న విషయం ఇందుకు అక్కర లేదు. స్నేహితురాళ్ళనీ, ఇంటావిణ్ణీ బరబర లాక్కొచ్చి ఆ పిందె చూపించింది.

ఇక ఆనాటి నుంచి పూర్తిగా ఆ చెట్టు దగ్గరే పెట్టేసింది మకాం ఇందు. ఆ చెట్టుకు సాయంత్రం నీళ్ళు పోస్తేగాని నిద్రపట్టదు. ఆ పిందె ఎప్పుడు పెద్దదౌతుందా, ఎప్పుడు తిందామా అన్న ఆత్రం ఆ పిల్లను సతమతం చేస్తున్నది. ప్రపంచం యావత్తూ ఆ చెట్టు గురించే అలోచిస్తూ, అది ఎప్పుడు కాస్తుందా అని ఎదురు చూస్తున్నట్టు ఇందు ఊహ అయి ఉండవచ్చు. శంకరం, శాంత ఆ పిల్లను చూసి నవ్వుకునేవారు.

చెట్టు నిండా పూత పూసింది. పిందెలు వేసేందుకు ఆట్టే కాలం పట్టలేదు. ఇట్టే పెద్దవి కూడ అయినై. క్షణాలు మీద చెట్టంతా విరగ గాసింది. జామికాయలు పసుపురంగు తేరుకుంటున్నై. దాదాపు నారింజ పండంత కాయలు. ఇందు మనస్సు స్వర్గలోకంలో విహరిస్తున్నది.

జామి మొక్క

రోజుకు పది పన్నెండు కాయలు స్వయంగా కోసేది ఇందు. ఇది నీకూ, ఇది నీకూ అంటూ తలకొకటి ఇచ్చేది. అలా ఇస్తున్నప్పుడు ఆ పిల్ల ఆనందం వర్ణనాతీతం. శాంత మనస్సు కూడ ఉవ్వెత్తున లేచి ఆనందంతో ఊగిసలాడేది. శంకరం కూడ ఆ ఆనందం పంచుకుంటున్నాడు.

ఒకరోజు పొద్దుట జామి చెట్టును చూసి బావురుమంది ఇందు. గోడ వైపు కొమ్మన నిన్న మిలమిల లాడిన కాయల్లో ఒక్కటి కూడలేదు. శాంతతో ఈ సంగతి చెప్పింది. శాంత కూడ గబగబ వచ్చి చూసింది. అన్నికాయలు ఎవరు కోశారో అర్థం కాలేదు. శంకరం ఈ సంగతి విని "ఎవరో రౌడీ వెధవలు" అని చిన్న తిట్టుతో చాలించాడు. శాంత ఇంటావిడతో కూడ ఈ విషయం చెప్పింది. "ఏమోనమ్మా, బజారు వెధవలు—గోడ మీదకు కొమ్మ ఉందేమో—ఏ రాత్రో కోసేసుంటారు." అన్నది ఇంటావిడ.

ఇందుకు కళ్ళంట నీళ్ళు తిరిగినై—కాని చేయ కలిగింది లేదు. ఇవతలి వైపు చెట్టు నిండా కాయలు ఉన్నాయి కదా' అని తృప్తిపడింది.

సాయంత్రం ఇంటాయన ఇందుని పిలిచినప్పుడు ఆయనతో కాయలు ఎవరో కోసేసిన సంగతి చెప్పింది ఇందు. ఆయన కూడ బాధ పడ్డాడు. "ఇప్పుడు కాయలు అయినై, రేపు ఇంట్లో వస్తువైనా ఇంతేగా." అని తిట్టి, "పోన్లే, రెండురోజుల్లో మళ్ళీ కాయవూ." అని ఇందుని ఓదార్చాడు. ఇక ఆడుకునేందుకు వెళ్ళింది ఇందు.

దూరంగా ఇంటివాళ్ళ పెద్దబ్బాయి ఓజామ కాయ తన స్నేహితుడి కెవడికో ఇవ్వటం చూసింది ఇందు. గబగబ అతడి దగ్గరకు వెళ్ళి "అదెక్కడిదీ?" అని అడిగింది. "నిన్న నువ్వే ఇచ్చావుగా." అన్నాడు ఆ కుర్రవాడు.

"నిన్న నా ముందే అది తినేశావుగా." అంది ఇందు.

"నువ్వు రెండు ఇచ్చావుగా." అన్నాడు ఆ కుర్రవాడు.

"కాదు ఒకటే ఇచ్చాను."

"కాదు, రెండు."

"అంతా ఉత్తిది. దొంగ మాటలు. నువ్వే కాయలన్నీ కోశావు." అన్నది ఇందు.

"నా యిష్టం, ఫో." అన్నాడు కుర్రవాడు అని ఇందు జడ పుచ్చుకుని లాగాడు—ఇందు భోరున ఏడుస్తూ ఇంటికి వచ్చింది.

"నిన్న ఆ అబ్బాయి కాయలన్నీ తెంచేశాడు." అని శాంతతో చెప్పింది ఇందు.

"ఏ అబ్బాయి?" అన్నది శాంత.

"అదే, వాడే, రాము."

"ఛ, తప్పమ్మా. అలా అనకూడదు. రాము అలాంటి వాడు కాదు." అన్నది శాంత.

"కాదు నిజంగా వాడే కోశేశాడు." అన్నది ఇందు.

"నిజంగా?" అన్నది శాంత.

ఇంటావిడ ఇది విన్నది. చరచర ఇవతలికి వచ్చి "వాడెందుకు కోస్తాడమ్మా, కావాలంటే రాజాలా నన్నే అడిగి కోసుకుంటాడు." అన్నది.

"నిజంగా వాడే కోశాడు, కావలిస్తే పిలిచి అడగండి." అన్నది ఇందు.

"సరే, కోస్తే కోశాడు— ఏమంటావే అయితే." అన్నది ఇంటావిడ విసురుగా.

శాంత మనస్సు చివుక్కుమన్నది.

"అదేమిటండీ పిన్నిగారూ, పిల్లది, దాని గోడు అది చెప్పుకుంటున్నది. రెండు మంచి మాటలు చెబితే అదే ఊరుకుంటుందిగా." అన్నది శాంత.

"మంచిమాటలు చెప్పేందుకు నాకేం పట్టిందమ్మా. అక్కడికి, నా కొడుకు ఓ దొంగవెధవైనట్టు చెప్పుకొస్తున్నది."

"ఆ పిల్లకేం తెలుసు చెప్పండి పిన్నిగారూ." అన్నది శాంత.

"తెలియకపోతే, పెద్దదానివి, నువ్వు తెలియ చెప్పాలమ్మా." అన్నది ఇంటావిడ.

చిలికి చిలికి గాలివాన అయింది.

ఆ రాత్రి శంకరానికి పక్క వాటాలోంచి, స్పష్టంగా మాటలు వినిపిస్తున్నై.

రెండో కుర్రవాడు కాబోలు "రామే కాయలు కోసి అలమారులో దాచాడు." అన్నాడు. "ఛప్, భడవా నోర్మూయ్" అని తల్లి కసిరింది. "వాడిష్టం, వాడు కోస్తాడు, ఏం కోస్తే, ఈ ఇల్లు వాడిది—చెట్టు వాళ్ళ సొంతమా—అసలు గదులైతే అద్దె కిచ్చాం కాని, దొడ్డంతా అద్దె కిచ్చామా?" అంటున్నది ఇంటావిడ.


"మొక్కని వాళ్ళు పెంచారు కదే." అన్నాడు ఇంటాయన.

"సరే, మీ తీర్పు బాగానే ఉన్నది. మీ తీర్పెవరూ అడగలేదు. అసలు వాళ్ళని మొక్కలు నాటమని ఎవరన్నారు? వీళ్ళు నాటకపోయినా అది మొలిచేదే అసలు వీళ్ళెవరు— ఇవాళ కాకపోతే రేపు వెళ్ళిపోయేవారు." ఇలా దూకుడుగా మాటలు వినిపిస్తున్నై.

డాక్టర్ కబుర్లు

ఎండలో నీటి అవసరం!

ఎండ ఎక్కువగాఉంటే చెమట ఎక్కువ పడుతుందని వేరే చెప్పనక్కరలేదు! ఈచెమట ఎక్కువ అవటం చేత దేహానికి కావలిసినంత నీరులేకపోతే మూత్రంలో ఉప్పులు



అధికం అయి అవి మూత్రపిండాలలో 'రాళ్లు'గా ఘనీభవించవచ్చు.

చీమ తలఅంత ఉప్పుగడ్డ కూడా వంటిలోని సున్నితమయిన చర్మం లోపలిభాగాలకి ఎంతోబాధకలిగించవచ్చు. ఇదే పెద్దరాయి అయితే అంత పెద్దబాధ లేకపోవచ్చు. ఇటువంటి రాళ్లు మూత్రధారకి అడ్డు రాకపోతే అసలే బాధ ఉండక పోవచ్చు.

మూత్రంలో కాల్షియం అధికం అయితే రాళ్ళు ఏర్పడటానికి అవకాశం ఉంది. ఎంతోకాలం మంచం పడితే (జబ్బువల్లకాని ఎముకలు విరగటంవల్లకాని), అధికంగా 'డి' వైటమిన్ తింటే ఈ ఇబ్బంది కలగవచ్చు.

ఏది ఎలా ఉన్నా ఎండగా ఉన్నపూడు మంచినీరు బాగా తాగటం మంచిది.

హెచ్. ఎల్. హెర్షెన్‌సోన్

(కాపీరయిటు)

పక్క మీద పడుకుని ఉన్న శంకరానికి మాటే తోచలేదు. ఒక చిన్న మొక్క ఇలాంటి అవాంతరాలకు దారి తీసినందుకు అతడు చాల బాధపడ్డాడు. వస్తుతః అతడు పేచీలకు దిగే వ్యక్తి కాదు. బాధను దిగమింగే అలవాటు అతడికి మొదటి నుంచీ ఉన్నది.

"చూశారా, ఆ మాటలు. సాయంత్రం నుంచీ ఇదే వరస. నేను చెబితే మీరు నమ్మలేదు." అన్నది శాంతి.

"సరే మాట్లాడక పడుకో— కొస్తే కోశారు." అన్నాడు శంకరం.

మర్రోజు పొద్దుట పిల్లడికి నీళ్ళు పోస్తున్నప్పుడు ఆ చాయలకు రాలేదు ఇంటావిడ. ఆ సాయంత్రం శంకరం సినిమాకు వెళ్ళి కాస్త ఆలస్యంగా ఇంటికి వస్తే బయట గేటుకు తాళం వేసి ఉన్నది. అరగంట కేకలు వేయగా ఇంటావిడ విసుక్కుంటు వచ్చి తాళం తీసి ఏదో గొణుగుతూ వెళ్ళింది. మర్రోజు నుంచీ కరెంటు ఎక్కువ కాలుస్తున్నారని తొమ్మిది గంటలకే మెయిన్ స్విచ్ తీసేయటం మొదలెట్టింది. ఒకరోజు ఇందు వాళ్ళింట్లో అల్లరి చేసిందని చెవి మెలిపెట్టింది ఇంటావిడ. ఏడుస్తూ వచ్చింది ఇందు. ఇవన్నీ శంకరానికి భరింపరానివయ్యాయి.

అన్నిటి కన్న భరించరానిది ఆ సాయంత్రమే చూశాడు శంకరం. ఇంటావిడ ఓ సంచీ తీసుకువచ్చి రామును గోడ మీదకు ఎక్కించి జామ కాయలన్నీ కోయించి సంచీలో వేసుకుంది!

ఈ దృశ్యం శాంతను క్షోభ పెట్టింది.

ఇందు చిన్నమనస్సు తల్లడిల్లిపోయింది. "కొయ్యకండి మామ్మగారూ, కొయ్యకండి మామ్మగారూ." అని ఆమెను ప్రాధేయపడింది. కాని చూస్తూండగానే చెట్టంతా ఖాళీ అయిపోయింది.

ఆ రాత్రి ఇందుకు వళ్ళు పేలిపోయే జ్వరం వచ్చింది!—

శంకరం కాలు కాలిన పిల్లిలా అటూ ఇటూ తారట్లాడాడు. అతడి బుర్రలో అగ్నిపర్వతాలు బద్దలౌతున్నట్టు కాలిపోయాడు. భోజనం చేయకుండానే అతడు పడుకున్నాడు.

తెల్లారి కట్టే ఐదారు రిక్షాలను పిలుచుకువచ్చి సామానంతా వాటిల్లోకి చేర్పించాడు శంకరం. జ్వరంతో ఉన్న ఇందును కూడ రిక్షాలో కూచోపెట్టి, ఇంటివారిని లేపి వారికివ్వవలసిన అద్దె ఇచ్చేసి వారు చూస్తూండగానే తన స్నేహితుడి ఇంటి కేసి బయలుదేరాడు శంకరం.

రిక్షాలలో వెడుతూన్న వారిని చూసేందుకు గోడ వైపుకు వచ్చిన ఇంటావిడకు జామిచెట్టు మొదలంటా నరుకబడి కిందపడి ఉన్న దృశ్యం కనుపించి కళ్ళు చీకట్లు కమ్మినై.... ●

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వనితాలోకం వ్యాసరచన పోటీ

మొదటి బహుమతి రు. 200

రెండవ బహుమతి రు. 150

మూడవ బహుమతి రు. 100

ఇంకా రు. 50 చొప్పున అయిదు ప్రత్యేకమయిన కన్సొలేషన్ బహుమతులు!

'నేడు వనితాలోకం ఎదుర్కొంటున్న ముఖ్య సమస్య ఏమిటి?'

సాంఘికంగా, ఆర్థికంగా, సాంకేతికంగా మనదేశంలో ఎన్నో మార్పులు జరుగుతున్నాయి. వాటివల్ల పాత సమస్యలు కొన్ని పరిష్కారం అవుతున్నాయి, కొత్తవి తయారవుతున్నాయి! అయితే 'నేడు వనితాలోకం ఎదుర్కొంటున్న ముఖ్య సమస్య' ఏమిటో వనితలే చెప్పగలరు అందుచేతనే సంక్రాంతి సందర్భంలో ఒక వనితాలోకం వ్యాసరచన పోటీ నెలకొల్పుతున్నాము. రచయిత్రులందరూ సహకరించి 'నేడు వనితాలోకం ఎదుర్కొంటున్న ముఖ్య సమస్య'ని చర్చించే వ్యాసాలు పోటీకి పంపి వనితాలోకం వ్యాసరచన పోటీని జయప్రదం చెయ్యగలరని ఆశిస్తున్నాము.

నిబంధనలు

1. వ్యాసాలు స్వంతమయి ఉండాలి. అనుకరణలుకాని, అనువాదాలు కాని కాకూడదు. వ్యాసాలు తమ స్వంత రచనలేననీ, అనుకరణలుకాని, అనువాదాలుకాని కావని రచయిత్రులు తమ రచనలతోబాటు హామీ రాసి పంపాలి.

2. వ్యాసం మూడు అరఠావు పేజలనిమించి ఉండరాదు. (ఒక అరఠావు పేజీ ఒక ఎక్సర్సయిజు నోట్‌బుక్ పేజీకి రెండు రెట్లు.)

3. కాగితానికి ఒక వయిపుననే సిరాతో రాయాలి.

4. వ్రాత ప్రతులు ఎట్టి పరిస్థితులలోనూ తిప్పి పంపబడవు. (అందుచేత రచయిత్రులు తపాలా బిళ్లలు, స్వంత చిరునామాకల కవర్లు పంపరాదు.)

5. వ్రాత ప్రతిమీద రచయిత్రి పూర్తి పేరు, చిరునామా తెలుగు లిపిలో రాసి ఉండాలి. (చిన్న కాగితాలమీద విడిగా రాసి వ్రాత ప్రతితో జతపరచరాదు.)

6. కవరుమీద 'వనితాలోకం పోటీకి' అని స్పష్టంగా రాయాలి. వ్యాసాలు 'సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, 7, తంబుచెట్టి వీధి, మద్రాసు—1' కి పంపాలి.

7. పోటీ ముగింపు తేదీ జనవరి 31, 1969. వ్రాతప్రతులు ఆ తేదీకి ముందుగా కాని, ఆ తేదీనగాని మా కార్యాలయం చేరాలి.

8. పోటీ తుది నిర్ణయం సంపాదకునిదే. ఈ విషయమయి ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరుపబడవు.

9. పోటీ ఫలితాలు ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఉగాది ప్రత్యేక సంచికలో ప్రచురింపబడుతాయి.

10. ఈ పోటీలో వనితలు మాత్రమే పాల్గొనవచ్చు.

సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక.

వారఫలం

24-1-1969 శుక్రవారం మొదలు 30-1-1969 గురువారం వరకు

మేషం: ఇదివరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన అవరోధాలు తొలగి పోతాయి. వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణం ద్వారా కార్య సాధన చేయగలరు. సంతోషకరమైన వార్తలను వింటారు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సు కొంటారు.

వృషభం: వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దు కొంటాయి. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

మిధునం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి. వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. అధిక వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

కర్కాటకం: వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సు కొంటారు. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది.

స్త్రీలకు:— దైవకార్యాలు నెరవేరుతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

సింహం: వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. నూతన వ్యవహారాలు లాభించగలవు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. స్థిరాస్థి వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

కన్య: లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం వచ్చే పరిస్థితి యేర్పడుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం తగదు. వారం మధ్యలో అనుకూల పరిస్థితులు యేర్పడతాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

తుల: వృత్తిలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ఆందోళన కలుగుతుంది.

స్త్రీలకు:— అనారోగ్య సూచనలు ఉన్నాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృశ్చికం: ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. ప్రయాణాలు కొంచెం శ్రమ మీద ఫలిస్తాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

ధనుస్సు: వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. పోటీ వారితో మాట పట్టింపులు తగవు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మకరం: సామాన్యమైన పనులకు కూడా విశేషమైన ప్రయత్నం చేయవలసి వస్తుంది. వృత్తిలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు:— పుణ్య కార్యాలు చేస్తారు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

కుంభం: వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. రాజకీయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. పోటీ వారిలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు:— సంతోషకరమైన వార్తలను వింటారు. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించ గలరు.

మీనం: వ్యాపారంలో ప్రయోజనం గల వ్యక్తులను కల్సు కొంటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. మిత్రులకు సహాయం చేస్తారు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

—మహేష్

వొళ్లు పుళ్లుచేసే చప్పుళ్లు

ఇక కొంతకాలానికి అమెరికన్ నగరాల్లో గుసగుసలాడితే ఎవరికీ వినిపించదంటారు శాస్త్రవేత్తలు. అందుచేత ఎంత మెల్లగా మాట్లాడితే అంత మోటువాడురా అనే రోజులు రావచ్చు. ఎందుకంటే, మెల్లగా మాట్లాడే మాటలు ఎవరికీ వినబడవు. అనుక్షణమూ నగరాలలో రొదలు మరీ హెచ్చిపోతున్నాయి. ఒకరితో ఒకరు మాట్లాడుకోవాలంటే గొంతు చించుకొని అరవాలి. మరీ గట్టిగా అరిస్తే కంఠంపోతుంది.

నిజానికి ఇది అతిశయోక్తేగాని, పరిస్థితులు ఆవిధంగా మారిపోతున్నాయనేది ఖాయం.

ఒక లాస్ ఏంజెల్స్ శాస్త్రవేత్త డాక్టర్ వెర్న్ ఓ. నడ్సన్ నలభై సంవత్సరాలుగా శబ్ద సమస్యల గురించి పరిశీలిస్తున్నారు. అమెరికాలో గత ముప్పై సంవత్సరాలలో శబ్దాల తీవ్రత సంవత్సరానికి ఒక వంతు చొప్పున హెచ్చుతున్నదని చెప్పారాయన. ఈ పెరుగుదల తగ్గే సూచనలేవీ కనిపించడం లేదు. ఉదాహరణకు, ప్రపంచంలో ప్రతి నగరంలోనూ కార్లు మొదలైనవి ఎక్కువవుతున్నాయిగాని తగ్గడంలేదు. అందుచేత కారు టైర్లు, హారన్‌లు, మోటారు సైకిళ్ల రొదలు, బస్సుల ధనధనలు హెచ్చిపోతున్నాయి. వాటికి తోడు రోడ్లు బాగు చేసె యంత్రాలు, ఇళ్లు కట్టేటప్పుడు వాడే యంత్రాలు, ఒకటేమిటి లక్షరకాల యంత్రాలు, విమానాలు, ఆఫీసులలోని టైప్‌రైటర్ల టకటకలు మితిమీరి పోతున్నాయి.

చాలా ఆఫీసుల్లో మెల్లగా మాట్లాడుకుంటే అసలు వినపడదు. ఇళ్లల్లో కూడా వాక్యూమ్ క్లీనర్లు, ఎలక్ట్రిక్ డిష్‌వాషర్లు, ఎయిర్ కండిషనింగ్ సాధనాలు, ఫాన్‌లు వగైరాలు చప్పుడు చేస్తూనే ఉంటాయి. రేడియోల సంగతి, టెలివిజన్ల సంగతి చెప్పనవసరం లేదుగదా.

ఇలాగ ఉన్నప్పటికీ ఒక ఆశాకిరణం కనిపిస్తోందని డాక్టర్ నడ్సన్ మొదలైన శబ్దశాస్త్రవేత్తలు అంటున్నారు. శబ్దాలు చేసే యంత్రాల నిర్మాణం ఒకవైపున ఎక్కువవుతూంటే, ఆ శబ్దాల్ని మింగేసే సాధన విధానాలు కూడా అభివృద్ధి అవుతున్నాయంటారు. మరొక సుగుణం కూడా కనిపిస్తోంది. ఈ చప్పుళ్లు చావు సిద్ధమవుతున్నాయని ప్రజలు అంతకంతకు ఎక్కువగా గొడవ చేస్తారు. ఫలితంగా శబ్దాలు కాకుండా చేసే పద్ధతుల్ని అమలులో పెట్టే రోజు వస్తుంది.

అమెరికాలో అటువంటి రోజు దగ్గరలో పడాలని పరిశోధనలు చేస్తున్నారు. ఈ పరిశోధవల ఫలితాలు ఇతర దేశాలకు కూడా చాలా ఉపయోగిస్తాయి. వాటి ప్రకారం చప్పుడు చేయని ఫ్యాక్టరీలు నిర్మించుకోవచ్చు; అటువంటి వాహనాల్ని తయారు చేసుకోవచ్చు.

శబ్దాల్ని శాస్త్రవేత్తలు డెసిబుల్ అనే ప్రమాణంలో కొలుస్తారు. సామాన్యంగా గుసగుసలాడే శబ్దం 30 డెసిబుల్స్ ఉంటుంది. మామూలు మాటలు 60 డెసిబుల్స్‌లో ఉంటాయి. రోడ్లమీద చప్పుళ్లు 80 డెసిబుల్స్‌లో ఉంటాయి. మంచి ఎలక్ట్రిక్ రైలుశబ్దం 100 డెసిబుల్స్‌లో ఉంటుంది.

శబ్దం ఎంత ఎక్కువగా ఉంటే అంత చికాకు కలిగిస్తుంది. జోరుగా వెళ్లే మోటారు సైకిలు శబ్దం 110 డెసిబుల్స్, జెట్ విమానం మొదట చేసే శబ్దం 120 డెసిబుల్స్ ఉంటుంది. మామూలు తుపాకి శబ్దం 140 డెసిబుల్స్ ఉంటుంది. 150 డెసిబుల్స్‌కి పైనఉండే శబ్దం చెవిని పాడుచేస్తుంది. చెవుడు పట్టవచ్చు; ఇతరత్రా రోగం రావచ్చు. 175 డెసిబుల్స్ తీవ్రత ఉన్న శబ్దంవల్ల ఎలుకలు చచ్చిపోయాయి.

మరొక సంగతి. ట్రాన్సిస్టర్ రేడియోలో వినిపించే ఒక పాట నాకు శ్రావ్యంగా ఉండవచ్చు. అది మరొకనికి రోతగా ఉంటుంది. అదేపాట తగ్గుస్థాయిలో ఉంటే ఒకనికి బాగుంటుంది. హెచ్చు స్థాయిలో ఉంటే గాని మరొకనికి బాగుండదు. ఇటువంటి చిరాకులు పడేవారికి నరాల రుగ్మతలు రావచ్చు; కోపం ఎక్కువవుతుంది; శరీరంలో ఆవేదన బయలుదేరుతుంది.

ఎంత శబ్దం అవుతున్నా ఒకమనిషి నిద్రపోతూ ఉండవచ్చు. కాని ఆశబ్దం చెవికి తగలకపోదు. అందువల్ల ఆమనిషి శక్తి సామర్థ్యాలు క్షీణిస్తాయి; పనులలో తప్పులు చేస్తాడు; ప్రమాదంలో పడతాడు; సొంత ఆలోచన తగ్గిపోతుంది. ఏ కొంచెంగా పని చేసినా ఇట్టే అలిసిపోతాడు.

అకస్మాత్తుగా భరించలేని చప్పుళ్లు అవుతూంటే— రయ్యిన జెట్ విమానాలు నెత్తిమీది నుంచి వెళ్లడం లాంటివి— వాటివల్ల కలిగే దుష్ఫలితాలకు కొందరు తట్టుకోలేరు. రక్తనాళాలు బిగుసుకుపోతాయి; చర్మం పాలిపోతుంది. అడ్రినల్ గ్రంథి నుంచి హార్మోన్లు బయలుదేరి రక్తంలో కలిసి ఉద్రేకం పెరిగిపోతుంది.


ఇక ఇటువంటి దుర్భర శబ్దాలవల్ల కడుపులో పుళ్లు, గుండెజబ్బు వంటివి ఉన్నవారికి ఎటువంటి ప్రమాదం వుందో అంచనా కట్టడం అసాధ్యం. వ్యాధులు నయమై కోలుకొంటున్న వారికి కూడా ఇవి ప్రమాద హేతువులు.

గాలి, నీళ్లు విషపూరితమైతే జీవకోటికి ఎటువంటి అనర్థాలున్నాయో, భరించలేని శబ్దాలవల్ల కూడా అటువంటి అనర్థాలున్నాయని అమెరికన్ పరిశోధక శాస్త్రవేత్త డాక్టర్ ఆస్టిన్‌హెన్షెల్ చెప్పారు.

న్యూయార్కు నగరంలో ఈ చప్పుళ్ల బాధ నివారించే పద్ధతులు చూడడం కోసం మేయరు జాన్. వి. లిండ్సే ఒక సంఘాన్ని నెలకొల్పారు. అమెరికా సర్జన్ జనరల్ కార్యాలయంలో ఒక విభాగాన్ని నెలకొల్పి అమెరికాలో శబ్దాల్ని కంట్రోలు చేసే బాధ్యత ఆ విభాగానికి అప్పగించాలని అమెరికా ప్రతినిధుల సభా సభ్యులు థియొడోర్ ఆర్. కూపర్ మన్ ప్రతిపాదించారు.

ఈవిధంగా అమెరికాలో ఈ చప్పుళ్ల బాధ లేకుండా చేయడానికి అనేక రకాలుగా ప్రయత్నాలు ప్రారంభించారు. యంత్రాలు, కార్లు మొదలైనవి నడిచేటప్పుడు చప్పుడవకుండా చేసే పద్ధతుల కోసం శబ్ద శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారు.

— యూసిన్



సీరియల్



ప్రేమించు ప్రేమకై

కె. రామలక్ష్మి

జరిగిన కథ

లలితకి మోహన్‌తో పరిచయమవుతుంది. అది ప్రేమగా పరిణమిస్తుంది. పెళ్ళికూడా చేసుకోవాలనుకుంటారు. ఆస్తికోసమే మోహన్ తనని పెళ్ళిచేసుకోదలిచాడని తెలుసుకున్న లలిత అతనితో తెగతెంపులు చేసుకుంటుంది. లలితకి పెద్దదిక్కయిన అత్తయ్య చనిపోతుంది. లాయరు పనుపున ఆమె బలరామప్రసాద్‌గారనే మరో గార్డియన్ ఇంటికి వెళ్తుంది. అక్కడ అతని మేనత్త సరస్వతమ్మ, కూతురు సరళ వుంటారు. వారికి లలితంటే గిట్టదు. బలరాం లలితమీద ఎక్కువ శ్రద్ధ చూపిస్తూ వుంటాడు. ఒక పార్టీలో మోహన్‌ని చూసి లలిత ఆశ్చర్యపోతుంది. లలితకి మోహన్‌కి సంబంధముందని అందరికీ తెలియజెప్పాలని చూస్తుంది సరళ. సరళ మాటలు నమ్మలేకపోయాడు బలరాం. అయినా లలితమీద నమ్మకం పోలేదతనికి.

9

చీకటి పడిపోయింది. సిగరెట్ల పొగతో ఆడవారు ధరించిన పూలవాసనలతో గది నిండిపోయింది. గుత్తులు గుత్తులుగా వేలాడుతున్న దీపాలచుట్టూ పల్చని బట్టలాగా ఉంది పొగ. అమ్మమ్మగారు ఎవరినో కేకవేయడంతో కిటికీల్తో తలుపులూ తెరిచారు. అవతలి చల్లగాలి నెమ్మదిగా గదిలోకిరావడం మొదలుపెట్టింది. ఓ కిటికీలో కూర్చుని నెమ్మదిగా ఒక్కొక్కటిగా వస్తున్న నక్షత్రాలని, చెట్ల శిఖరాలని చూస్తూ కూర్చుంది. సరళ నవ్వులు కబుర్లు గట్టిగనే విన్పిస్తున్నాయి. బలరాంని ఒకటే కవ్విస్తూంది. లలితకి ఎంత కంట్రోల్ చేసినా మనస్సు కోపంతో ఉక్రోషంతో దహించుకుపోతుంది. తననెందుకు చిన్నదాన్ని చూసినట్టుచూసి శిక్షచెయ్య ఓ బలరాం! [illegible]

హృదయం బలమైన ప్రేమలో ఇప్పుడే పడింది. కాని ఈ ప్రేమ నిష్ఫలంగా అయిపోతుందేమో అనిపిస్తుంది లలితకి. బలరాం తనని ఓ స్త్రీగా గుర్తించడు. ఎప్పటికీ ఓ చిన్నపిల్లగా బాధ్యత తెలియని దానిగానే చూసి ఇలా చిత్రవధ చేస్తాడా?...మనస్సులో దుఃఖం పొంగి వస్తూంది. గదిలో అంతా నువ్వు పాడితీరాలంటే నువ్వు చదివి తీరాలని పట్టుపట్టి పాటలుపాడిస్తున్నారు. కవిత్వం చదివిస్తున్నారు. 'ఇంతమంది నడుగుతారు. బలరాంని పద్యాలు చదవమనండ్రా' ఓ సలహా యిచ్చారు అమ్మమ్మగారు. అంతే ఉప్పెనలామీద పడింది సరళ, చదవమని. చాలాసేపు మొహమాట పడ్డాడు బలరాం. కాని చివరికి తప్పలేదు. అంతా నిశ్శబ్దమైపోయింది. జీరపోయిన కంఠంలో మగసిరి ఒలికిపోతుంది. గళమెత్తి గట్టిగా చదివినట్టు పాడినట్టు కాకుండా ఎవరికో చెంతనున్న వ్యక్తికి చెప్పినట్టు చదువుతున్నాడు బలరాం. కుర్రకారంతా కళ్ళప్పగించి వింటున్నారు...ఇంకోటిచదువు. ప్లీజ్ అంటున్నారు. కొందరికంట కన్నీరు. కొందరి కళ్ళలో వింత ఆరాధన. కొందరి పెదవులపై దరహాసం. కొందరి ఫాలభాగాలమై విషాదం...ఆ పద్యాల మూడ్‌తో పడిపోయారు అందరూ. కిటికీలో కూర్చున్న లలిత నమ్మశక్యంగాని యీ దృశ్యాన్ని కరువుతీరా ఆస్వాదిస్తూంది. బలరాం ఎంత రొమాంటిక్! అనుకుంది. గంభీరమైన అతని నడత వెనుక ఎంతటి సున్నితమైన హృదయం దాక్కొని ఉంది! అని ఆశ్చర్యపడింది...ఇంకొక్కటి. ప్లీజ్ ఇదే లాస్ట్‌కి అంటూ మళ్ళీ పద్యం అవగానే మొదటి. వచ్చారు...'మీరింక చదవమన్నా చదవము... [illegible] లాస్ట్'—అంటూ కొంతమంది మరింత

కున్నాడు బలరాం—కుతూహలంగా ముందుకు వంగి గెడ్డం అరచేతిలో ఆన్చుకుని కూర్చుంది లలిత...

'ఎదమెత్తనౌటకె
పొదగుందరా అంత
మదిగల మహిమ్మంత
వదలిపోవునురా...'

అంటూ తొలిచరణం చదివేసరికే 'హౌ బ్యూటిఫుల్!' అంటూ చాలామంది సౌము హికంగా నిట్టూర్చారు.

'వలపెరుంగక బ్రతికి
కులికి మురిసే కన్న
వలసి ఫలమ్మేంది
విలపింప మేలురా'...

'ప్లీజ్ మళ్ళీ చదువీచరణం'... అన్నారెవరో. మళ్ళీ చదివాడు బలరాం.

'చెలి వలపు లేని నీ
కలిమి కొల్పనె వినుము
వలపు తీగనె జీవ
ఫలము కాయునురా'...

ఐసీ! ఏం బాగా అన్నాడు కవి! అని కామెంటు...

'ప్రేమ కన్నను ఎక్కు
వేముందిరా యెల్ల
కామ్య పదవులకన్న
ప్రేమ యెక్కువరా'...

వింత మృదువుగాఅన్నాడు—హోప్స్ ఆఫ్ టుహెవ్...

'ప్రేమించు సుఖముకై
ప్రేమించు ముక్తికై
ప్రేమించు ప్రేమకై
యేమింక వలయురా'...

ప్లీజ్ బలరాం మళ్ళీ మళ్ళీ చదువీచరణం...అంటూ చేయందుకుంది సరళ. కళ్ళెత్తి కిటికీలో కూర్చున్న లలితవై

చూస్తున్నాడు బలరాం. ఆమె శరీరం ఇక్కడుందే కాని మనసెక్కడో తేలుతూ న్నట్టు ఆ కళ్ళే చెప్తున్నాయి...ఎర్రని జీరలు పడ్డ కళ్ళు వింత కాంతితో మెరిసి పోతున్నాయి...సరళని వదలించుకుని 'ఇంక చాలు మీ పాటలు పాడుకోండి' అన్నాడు నవ్వుతూ బలరాం.

'నో నో...వాటిలో ఆ ఫీలింగు లేదని పిస్తోంది...ఎవరిదీ పద్యం ... కొంపతీసి నువ్వు రాయలేదు కద!'

'జనవరాజా అప్పారావుది. ఆయన నిజ మైన ప్రణయ కవిత్వం రాసాడు... మీకూ నావయస్సు వచ్చాక నచ్చుతుందిలేండి అది.' తప్పించుకో చూశాడు బలరాం.

'నీవేం పాతరాతి యుగంలో వాడివా ? అలాంటివాడి కింత సున్నిత హృదయం యింకా మిగిలి ఉంటుందా?' అంది కిటికీలో కూర్చున్న లలిత.

అంతా అటు తిరిగేసరికి సిగ్గేసిం దామెకి.

'నా వయస్సీటు నలభై కేసి నడు స్తూంటే... నీలాంటి వాళ్ళ వయస్సటు పాతిక చేరడానికి అవస్థపడుతూంటుంది లలితా!'

'మై గాడ్ ! నువ్వేం మనిషివి ? వయ స్సుకీ ప్రేమకీ సంబంధం ఏమిటి ?... నా కర్థంకాదు...' నెమ్మదిగా అంది.

'నే చదువునే రోజుల్లో మేం అల్లాయి పదాలు పాడే వాళ్ళం కాదు...ఎందుకో నాకు తెలియదు. పోటీలుపడి ఆనాటి కవుల పాటలు, పద్యాలు అవకాశం వచ్చినప్పుడల్లా పాడుతూ ఉండేవాళ్ళం.'

'అమ్మాయిలని ఏడిపించేవారు కాదు కబోలు! అవునా !'

'ఈ పద్యాలతోటే ఏడిపించేవాళ్ళు— ఏం ఆనాటి కుర్రాళ్ళు కాలేజి కుర్రాళ్ళు కాదనా నీ ఉద్దేశ్యం!' నవ్వేతూ జేబులోంచి సిగరెట్టు పేకట్టు తీశాడు...బలరాం. వచ్చి కిటికీలో లలిత పక్కన కూర్చుని సిగరెట్టు అంటించాడు...

'నువ్వు పాట పాడలేదేం ?' నెమ్మదిగా అడిగాడు.

'నావి చాలా పాత పాటలే బలరాం. ఇక్కడ పాడితే నవ్వుతారు.' అంది.

'పది దాటిపోయి చాలాసేపయింది ఇంక పోదామా ?'


నవ్వుకుంది మాటలు విని లలిత.

'నవ్వెందుకు లలితా ?'

'సరళ అన్నమాటలు జ్ఞాపకం వచ్చాయి. నాకైతే పోవాలనే ఉంది...వాళ్ళు పస్తారా?' కిటికీలోంచి దూకి నిలబడింది లలిత.

'అడిగి వస్తాను' అంటూ.

'వద్దులే—పోనీ సరళ బాగా ఎంజాయ్ చేస్తున్నట్టుంది. నువ్వేం ఎవరితో కలవ



ఉండా ఇలా కూర్చున్నావు?'

'వాళ్ల వయసుకన్నా నా వయసు బాగా పెరిగిపోయింది బలరాం. నేనిలాంటివాళ్లతో కలవలేను. వీరి మాటలు చేష్టలు సిల్లీగా తోస్తాయి నాకు.'

'ఈ కిటికీలోంచి చూస్తుంటే సర్వ ప్రకృతి నీవులాగే కన్పిస్తుంది నాకు. నీ పద్యాలన్నీ ఎక్కడెక్కడికో పయనించి ప్రతిధ్వనుల్లాగా తిరిగి నా చెవుల్లో విన్పిస్తున్నాయి. యివి నాకోసం చదివావనవూ బలరాం' అంటూ అతని బుజంమీద వాలి పోవాలన్న బలీయమైన కోరికని బలవంతాన అణచుకుంది లలిత.

మనసులోని భావాలని అద్దంలాగా చూపిస్తున్న లలిత ముఖంలోని కొత్త కాంతి బలరాం గుండె కోత కోస్తుంది ... వీరందరిలో ఎవరైనా లలిత మనస్సుని దోచుకున్నారా ? అన్న భయంపట్టి పీడించు తోంది.

'బాగా విసుగ్గా ఉంది నా కిక్కడ...'

'ఏం అమ్మమ్మగారి దగ్గర కూర్చో పోయ్...' అంటూ వేళాకోళం చేసింది లలిత —

'అవిడే నన్ను యిరుకున పడేసి ఆనం దిస్తుంది...'

'పోనీలే నీలో ఇంకో కొత్త కోణం బయటపడిందీవేళ. లేకుంటే నీలో యింత

ప్రేమించు ప్రేమకై

ప్రణయ స్వభావం దాగి ఉందని ఎప్పటికీ తెలిసి ఉండక పోను.'

గుస గుస లాడుతున్న ఆమె కంఠంమీద తన మునివేళ్లు రాయాలనిపించింది బల రాంకి. బలవంతంగా చేతిని జేబులో పెట్టు కున్నాడు.

'నువ్వెవరినైనా ప్రేమించావా బలరాం ?'

'ఇదివరకెవ్వరినీ ప్రేమించలేదు ...' ముక్తసరిగా చెప్పిన ఆ సమాధానంతో కొండంత ఆశ కన్పించింది లలితకి.

'మరిప్పుడు ?'

'పోనిద్దూ నా గొడవెందుకు ... చూడు ఈ కుర్రాళ్లందరిలో నీ కెవరేనా నచ్చారా? అంతా తగిన వరుళ్లేనమకో...'

'నీ సంగతి చెప్పు బలరాం — నువ్వీ వేళ తప్పించుకోలేవు' అంటూ అతనిచేయి మీద చేయివేసింది లలిత. తనచేయి ఆ చేయిమీద వేయాలనిపించింది బలరాంకి. 'ఔను నేను నిన్నే ప్రేమిస్తున్నాను — అని అన్నట్టు ముఖం కోసం ముక్తికోసం ప్రేమకోసం—నిన్నే...' ఏదేదో చెప్పాలని పించింది బలరాంకి.

'వెళ్లు వెళ్లు—యీ వెన్నెలా, యీ కళ్లుకొట్టే నక్షత్రాలూ ... కుర్రవాళ్ల

ఆరాధనా అంతా నిన్నే ... ప్రణయినిగా చేసేస్తున్నట్టుంది—సరళని అత్తయ్యని రమ్మను వెడదాం' అంటూ తన చెయ్యి వెనక్కి తీసేసుకున్నాడు బలరాం.

కోపం దుఃఖం ముంచుకు వచ్చాయి లలితకి.

'సరే పోనీ కాస్సేపు ఆడుకురానా !' చిన్న పిల్లలా అడిగింది కాని మండిపడుతూ అక్కణ్ణుంచి వెళ్లిపోయింది.

కుతూహలంగా ఆమెకేసి చూస్తూ ఆమె వదలిన కిటికీ సీటు తను ఆక్ర మించుకున్నాడు బలరాం.

అతని మనస్సు పరిపరి విధాల పోతూంది. లలితని దూరంగా ఉంచుతే తప్పించి తన తపనకి పరిష్కారం ఉండదని అనుకున్నాడు. కాని అలా దూరంలో ఉంచ డంలో తన గుండె పీకి తానే పారేస్తున్నంత బాధ తోచింది బలరాంకి. 'ఇప్పు డెందుకు రావాలి ? వన్నెందు కిలా కాలం మోసం చేసింది ?' అనిపించింది.

లలిత సరళకి సరస్వతమ్మ గారికీ చెప్పింది — బలరాం యింక కదులుదాం అంటున్నాడని ... ముఖం చిట్లించినా సరే వచ్చారు. లలిత అమ్మమ్మగారి దగ్గ రకి వెళ్లింది చెప్పి పోదామని.

'అప్పుడేనా ? పోనీ రాత్రికి ఇక్కడే ఉండిపో బలరాంకి చెప్తాను' అన్నారావిడ.

'లేదు. ఇక మళ్లీ వెళ్లిపోదామను కుంటున్నాను మా ఊరు—వెళ్లేముందొచ్చి రెండురోజు లుంటాను మీ దగ్గర' అంది లలిత. అలా అంటూంటే లలిత కళ్లు నీళ్లతో నిండిపోయాయి.

'ఈ పిల్ల ఎందుకో బాధపడుతోంది' అనుకున్నారావిడ ... అంతా ముందుగదిలో గుమిగూడారు — ఇక బయలుదేరుదామని. సరళ ఎక్కడో జారిపోయింది ! ... బాతా కాని కొడుతూ అలాగే నించున్నారు. జోకు లోటాగా — ఆడవాళ్ల బాతాకానికి అంత కట్టడ— మగవాళ్లకి సుదీర్ఘంగా గెడ్డాలు పెరిగిపోయేదాకా. 'వెళ్లొస్తా' నంటూనే ఉంటారట—వీధి గడపమీద నించుని ... బలరాం పరిస్థితి అలాగే ఉంది ... గాలు గాలిన పిల్లిలాగా తిరుగుతున్నాడు. ఆదరా బాదరాగా పరుగెత్తి వచ్చింది లలిత. 'రా సరళా నీ కోసమే చూస్తున్నాం' అంది— తొందర పెడుతూ,



'సరే, తెలిసినాయిన్ని గేటుదాకా సాగనంపి వచ్చాము' అంటూ అందరికంటె ముందు కారెక్కి కూర్చుంది సరళ. వీడ్కోలు చెప్పుకుంటూ ఉంటేనే కారు గేటు దాటింది.

మౌనంగా కూర్చుంది లలిత.

ఆమె మనస్సులో వేయి నయాగరాలు, వేయి అగ్నిపర్వతాలు పగులుతూ ప్రవహిస్తున్నాయి...'చెలి వలపితగాడు పట్టించుకోడు. వలపు తీగెకు జీవఫలం కాయనే కాయదు' అనుకుంది బలరాం చదివిన పద్యం జ్ఞాపకం చేసుకుంటూ.

బలరాం ఏం హడావిడిలో ఉన్నాడో తెలియదుగాని మేఘాలమీద తేలుకొచ్చాడు కారు...రంగయ్య గేటు తెరిచి ఉంచే ఉసుకు తీస్తున్నాడు.

'అంతా అలసిపోయినట్టు ఉన్నారు. ఎవరికీ మాట్లాడే ఓపిక లేదు నాకు తప్ప' అంది కారు దిగుతూ సరళ.

'ఏం నువ్వు అలసిపోలేదా ?' కుతూహలంగా అడిగాడు బలరాం.

'లేదు. నాకిప్పుడే ఆట మొదలైనట్టుంది' అంది నవ్వుతూ. మెట్లెక్కేసి వెళ్ళిపోయింది సరళ.

'పోయి పడుకుంటావ్రా' అంటూ సరస్వతమ్మగారు కూడా కూతుర్ని అనుసరించారు.

'థాంక్స్ బలరాం, గుడ్ నైట్...' అంటూ లలిత కూడా మెట్లెక్కింది... 'హావీతే స్వీట్ డ్రీమ్స్!' అంది.

'ఎవర్ని గురించి?' తేలికగా అడిగాడు.

'నీ కెవర్ని గురించి వస్తాయి! సరళ గురించి' తీవ్రంగానే అంది లలిత.

రెండంగల్లో వెళ్ళి లలితపక్క నిలబడ్డాడు బలరాం.

ఆమె జబ్బ పట్టుకుని 'ఏమిటి నువ్వనేది?...సరళకూడా నాకు నీలాంటిదే. అది మరిచిపోకు. మీరిద్దరూ నా బాధ్యతలు — అవి ఎంతత్వరగా వదిలితే అంత త్వరగా నాకు విముక్తి'

'నీకు బాధ్యతేగాని స్వార్థం లేదా! అసలు నీకు మనస్సు, ఆవేశం, కోపం, తాపం ఉన్నాయా? అక్కడా బాధ్యతేనా? నువ్వసలు మనిషివి కావు బలరాం, గుండె రాయి చేసుకొని బ్రతుకుతున్న శిలవి! మరవి! మనిషివి కానే కావు...తెలుసుకో...' గొంతు ఆవేశంతో ఒణికిపోయింది లలితకి.

'ఎక్కడకెళ్తా అ ఈ గంటువరకుంటేమో

వని భయం నీకు... అక్కణ్ణుంచి నీ గుండెల్లో ఎవరికేనా స్థానం చిక్కుతుందేమోనని భయం నీకు ... నిజమైన స్వార్థపరుడివి నువ్వే ... నువ్వే బలరాం — నన్నొదులు — చెప్పి పెడుతూంది' అంది కళ్ళు తుడుచుకుంటూ.

'లలితా!' ఆశ్చర్యం ముంచెత్తింది బలరాంని.

లలిత మాటలు సుత్తి పోటులాగా తగలకూడని అతని గుండెకి తగిలాయి. దేనిలో నైతే ఆమెని భద్రంగా దాచేసి పైకి తెలియనివ్వడంలేదో దాని కవచం పగులకొట్టింది లలిత.

'లలితా! లలితా త్వరగా లోపలికి వెళ్ళిపో.. నువ్విక్కడే నిలబడితే... నేనేం చేస్తానో నాకే తెలియదు — వెళ్ళిపో లలితా ప్లీజ్' ఎంతో నిస్సత్తువగా నుదుటిమీదికి చేయి పోనిచ్చి... తోటలోకి నడిచి వెళ్ళిపోయాడు. ఓ నిముషం కొయ్యబొమ్మలా పై మెట్టుమీద అలాగే నిలబడిపోయింది లలిత. తరవాత నెమ్మదిగా కాళ్ళీడ్చుకుంటూ తనగదికి వెళ్ళి మంచం మీద వాలిపోయి...వెక్కివెక్కి ఏడ్చింది... దుఃఖం తగ్గాక లేచింది...కాని మెడమీద చెయ్యి అలాగే ఉండిపోయింది. బలరాం యిచ్చిన పగడాలదండ అక్కడ లేదు... భయంతో లలిత గుండెలు దడదడలాడాయి. ఎక్కడ పడిపోయి ఉంటుంది? అమ్మమ్మ గారింట్లోనా? కారులోనా? ఇప్పుడు బలరాంకి తనేం చెప్తుంది? ... ఏం చేయాలి? ... అనుకుంటునే సరళగదికి నడిచింది లలిత.

లలితని చూస్తూనే నవ్వుతూ. 'నువ్వు వస్తావనే అనుకుంటున్నాను లలితా?' అంది.

'ఎలా ఊహించావు?... ప్లీజ్ సరళ, నా పగడాల దండ కనపడలేదు ... ఎక్కడ పడిపోయి ఉంటుందో...బలరాంకి తెలిస్తే ... ఏం చెయ్యాలి ప్పుడు?' ఆత్రంగా అడిగింది —

'పోయిందా?...నువ్వది మోహన్ కివ్వలేదు? డబ్బు కావాలంటే' అడిగింది సరళ.

'అదెక్కడో పడిపోయిందని బెంగపడి వస్తూంటే నీ గొడవేమిటి? నా కర్థం కావడం లేదసలు' నోట మాట కూడా రానంత నీరసం వచ్చింది లలితకి. సరళ ఏమిటంటుంది? ఎందుకిలాంటి అబద్ధం తనమీద సృష్టిస్తూంది? ఊహించలేని స్థితిలో ఉంది.

'అవెక్కడో ఒకచోట ఉండే ఉంటాయి. ఎవరెత్తుకు పోతారు అమ్మమ్మగారింటికి వచ్చిన వాళ్ళలో. నే నిప్పుడే బలరాంని లేపుతాను. ఇద్దరం వెళ్ళి చూసొస్తాం' అంది ధైర్యం తెచ్చుకుని.

'తీసుకెళ్ళు...అవి ఉన్నచోటు బలరాం కిప్పటికేనా తెలియడం మంచిది' అంది కూల్‌గా.

'నువ్వనేది నా కర్థం కావడం లేదు సరళా? ఏమిటి? నీకుతెలుసా అవెక్కడ ఉన్నాయో?' ఆత్రంగా అడిగింది ఓపక్క కళ్ళవెంట నీరు పొంగి ప్రవహించడానికి సిద్ధంగా ఉంది. ఓ పక్కనుంచి సరళ పీక నులమాలన్నంత కోపం పొంగి వస్తూంది లలితకి.

'నేను బయిల్దేర బోతూంటే నీ పగడాలు చేతిలో తిప్పుతూ మోహన్ వస్తున్నాడు. అందుకే అప్పుడక్కడ ఆలస్యం అయింది. నువ్విచ్చావని చెప్పాడు' అంది సరళ.

'నిజంగానా?' నమ్మ శక్యంగా లేదు లలితకి. తనేమిటి? బలరాం అరువిచ్చిన దండ మోహన్‌ని అమ్ముకోమని యివ్వడం ఏమిటి?

'నువ్వే ఇచ్చి ఉంటావని నేను నమ్ముతున్నాను. బలరాంకి చెప్తే అతను నమ్మక తప్పదు.'

'నేను మోహన్‌కి ఇచ్చానా? ఏమిటి నువ్వనేది. మతి కాని పోయిందా నీకు? నేనెందు కిస్తాను?'

'అతను నీ స్నేహితుడు కనుక. అతన్ని ఇదివరలో నువ్వు ప్రేమించావు కనుక.'

'నే నివ్వలేదు సరళా, ప్లీజ్ నమ్ము నమ్ము' గట్టిగా అరిచింది లలిత.

'గట్టిగా అరిస్తే నిజం అబద్ధం అయిపోతుందనుకోకు...' ఈసడించింది సరళ.

స్థాణువై నిలబడిపోయింది లలిత. అవును. ఏం చెప్పినా నమ్మదల్చని వారిని నమ్మించడం ఎలాగ? ... తనెక్కడేనా పారేసుకున్నదేమో. అవి మోహన్‌కి దొరికాయేమో...

'నేను బలరాంనిలేపి అంతా చెప్పేస్తాను...' అంటూ సరళ గది దాటి బయటికి వచ్చేసింది లలిత. సరళ పరిగెత్తి వచ్చి లలిత చేయి పట్టుకుంది ... 'నీ కిప్పుడు నిజంగానే మతి పోయింది...ఇప్పుడు లేపి బలరాంకి చెప్పి ప్రయోజనం ఏమిటి?' అంది.

'నిజం తెలియాలతనికి' అంది లలిత.

'పగడాలు చేతో పట్టుకుని అప్పుడు నిజం చెప్పు' అంది లలితకేసి వ్యంగంగా చూస్తూ.

'అది నిజమే. అవి నా చేతిలోకి వచ్చాక జరిగిన సంగతి చెప్తాను ... ఎక్కడుంటాడతను?'

'నీకు తెలియదా ఏం? ఆరోజు దింపావుగ అక్కడే' అంది సరళ.

మారుమాటాడకుండా అక్కణ్ణుంచి కదిలింది లలిత. తిన్నగా తన గదికి వెళ్ళి తలుపు జేరవేసి మెట్లు దిగింది. హాలు చీకటిగా ఉంది. తోటలోంచి వస్తున్నగాలికి కిటికీల సిల్కు తెరలు కదలాడుతున్నాయి.

పక్కతలుపు తెరచి గారేజీలకేసి నడిచింది. లలితలో ఎక్కడలేని మూర్ఖపు పట్టుదల తలెత్తింది. ఏమైనాసరే మోహన్ అంతు కనుక్కోవాలనుకుంది.

కారు బయటకి తీసింది. గేటు మూసి ఉంది. కారు గేటుదాకా రానిచ్చి దిగి తలుపులు తీసుకుని — అవతలికి దూసుకు పోయింది లలిత... 'ప్రాణం పోయినాసరే యీ అన్యాయం చూస్తూ చూస్తూ దిగమింగి ఊరుకోలేను!' అనుకుని ఆవేశంతో కారులోలడం మొదలెటి ంది.

వెనక్కు తిరిగి చూసిఉంటే వరండాలో వెల్గిన దీపం కన్పించేదే. కాని వెనక్కు తిరిగి చూడలేదు లలిత. తను వెళ్ళడం ఎవరు చూస్తేనేం? అన్నిధీమా వచ్చేసింది.

తోటలో కురుస్తున్న మంచులో గులాబిచెట్లని చూస్తూ ఏమీ ఆలోచనలు లేక శూన్యమైన మనస్సుతో కూర్చుని ఉన్న బలరాంకి కారుచప్పుడు వినిపించింది. ఎవరై ఉంటారింత రాత్రివేళ? అనుకున్నాడేకాని కూర్చున్న చోటునుంచి కదల బుద్ధికాలేదు.

ఇంతలో రంగయ్య తలపాగ చెవులంటా కట్టుకుని వచ్చి ఓ కాగితం యిచ్చి పోయాడు. 'సైకిలు మీదొచ్చి అర్జెంటుగా

యిచ్చి పారేయ్యాడయ్యా' అంటూ అక్కడే నిలబడ్డాడు.

'ఎంత సేపయింది? ఎవరో తెలియునా రంగయ్యా' నెమ్మదిగా అడిగాడు బలరాం.

'అమ్మగారింటి తోటాడి మనవడయ్యా' అన్నాడు రంగయ్య. గేటు వేసి ఇంట్లో కొచ్చాను. నువ్వక్కడ లేవు. అంతా తిరిగి ఇటొచ్చేను.' అంటూ ఆయాసాన్ని వివరించాడు రంగయ్య—

'ఎవరిదో కారు చప్పుడయింది — చూశావా ?'

'లేదయ్యా, నేనేగా గేటేసి వచ్చాను.' అంటూ ఎందుకేనా మంచిదంటూ గేటు కేసి పరుగెత్తాడు. గేట్లు రెండూ బార్లా తీసి ఉన్నాయి. ఎవరబ్బా ? వచ్చారా ? వెళ్లారా అని ఇంటి గుమ్మంకేసి పరుగెత్తాడు. పక్క గారేజి తలుపు తెరచి ఉంది. అమ్మాయిగారి కొత్త కారు లేదు. పరుగు పరుగున బలరాం దగ్గరకి వచ్చాడు రంగయ్య.

'అమ్మాయిగారు బాబూ, కారేసుకెళ్లి నట్టుంది—' అన్నాడు భయంగా—

'లలితా? ఎందుకెడుతుందీ టైములో' అంటూ ఒక్క ఉదుటున లేచి వరండా పిట్ట గోడమీంచి దూకి గుమ్మంలోకి వచ్చాడు. అక్కడ కుర్చీలో కూర్చుని ఉంది సరళ.

'ఏమిటిక్కడ కూర్చున్నావు సరళా ? లలిత కారేసుకు వెళ్లడం చూశావా ?' ఆత్రంగా అడిగాడు.

'చూడలేదు — కాని కారు గేటు దాటేక చూశాను...'

'ఎక్కడికెళ్లి ఉంటుంది ? ఎందుకింత రాత్రివేళ ఒక్కర్తే వెళ్లింది.'

'నీవెంత అమాయకుడివి బలరాం, ఓ ఆడపిల్ల రెండో కంటికి తెలియకుండా రాత్రిపూట ఎక్కడికి కెడుతుంది ప్రియుణ్ణి కలుసుకుందుకు కాకుంటే' నవ్వింది సరళ. బలరాం చేయిచాచి చెంపమీద కొట్టాడు. 'ఊ' అంటూ ఆశ్చర్యంనుంచి తేరుకుందుకు క్షణం పట్టింది సరళకి.

'ఏం నిజం చెప్పడం తప్పా?... ఎక్కడి కెడుతోందో నాకు తెలుసు కనక చెప్పాను' అంది చెంప తడుముకొంటూ. పళ్లు కొరికాడు బలరాం. చేతిలో కాగితం నలిపేశాడు — అప్పుడే గుర్తొచ్చింది — అదంతా తాను చదవలేదని ... నలిగిపోయినదాన్ని సాపు చేసి లైటు కిందకి కదిలాడు. చదువుతున్నంత సేపూ అతని ముఖం కొంతంత బిగుసుకుపోయింది. చదవడం ముగించి కాగితం జేబులో పెట్టేశాడు.

'మైగాడ్! నా పంచన ఎలాంటివాళ్లున్నారు!' అనుకున్నాడు.

'అది ఎవరికివారు తెలుసుకో కల్గాలి బలరాం, నేను చెప్తే నమ్మేవాడివా? జలసీ! అనేవాడివి. అవునా?' అంది దగ్గరగా వస్తూ—తన పథకం యింత బాగా అమలులోకి వచ్చినందుకు ఆనందంగా ఉంది సరళకి.

'షటప్, నువ్వూ బయలుదేరు నాతో... అంటూ గారేజికేసి నడిచాడు బలరాం.

అంతా అయోమయంగా తోచింది సరళకి.

'ఎక్కడికి? మనం ఎందుకు ఇప్పుడు వెళ్లడం?' అంటూనే కారు దగ్గరకి నడిచింది సరళ.

'ఇక మాటాడకు సరళా నే చెప్పినట్టు వినడమే నీవంతు. కారెక్కు' అని గదమాయించాడు.

'అటుకాదు ఇటు నువ్వు డ్రైవు చేయి. నేను కూర్చుంటాను' అంటూ డ్రైవరు సీటులోకి సరళని తోసి తలుపు వేశాడు బలరాం.


ఏమి చెయ్యలేక కారుని గారేజిలోంచి ఇవతలకి తెచ్చి నెమ్మదిగా గేటుకేసి మళ్లించింది.

ఈ హడివిడికి సరస్వతమ్మగారు బయటికి వచ్చారు.

'ఇప్పుడెక్కడి కర్రా పొయింత్రం అంతా అయిందిగ' అన్నారు వస్తున్న ఆవలింతలని ఆపుకుంటూ.

'నీవీ సరళవీ సామాన్లు సర్దుకోండత్తయ్యా, నే తిరిగి వచ్చేంతకి' అంటూ హెచ్చరించాడంతే బలరాం.

'మీకసలు పేకాటమర్యాదే తెలియదేమయ్యా! బస్ చార్జీ యిచ్చి పంపే అలవాటు లేదా మీ ఊళ్లో!





వాటి అంతరార్థం బోధపడలేదు సరళకి.

కారుగేటు దాటేసరికి ఇంట్లో దీపాలన్నీ వెలిగాయి.

పనివాళ్ళతోసహా అంతా ముందువరండా లోకి వచ్చేశారు.

బలరాం హెచ్చరిక అర్థంకాక అలాగే కుర్చీలో కూలబడిపోయారు సరస్వతమ్మ.

'లలిత ఎక్కడికెళ్ళిందో నీకెలా తెలిసింది!' సిగరెట్టు వెలిగిస్తూ అడిగాడు బలరాం.

కొంచెం కంగారు పడింది సరళ. 'నాకు చెప్పి వెళ్ళిందిగా?'

'ఎందుకు చెప్పింది?' సూటిగా అడిగాడు.

'మరేమో...మోహన్...

'ఊఁ మోహన్..., కానియి సరళా ఇంకా దాపరికం ఎందుకు?'

'మోహన్‌కి లలిత నగడాలిచ్చిందట అమ్మకోమని.'

'అందుకని'

'అవి యివ్వలేదంది నాతో...వెళ్ళి అడిగొస్తానంది...' సరళకి సరైన సమాధానాలు తోచడం లేదు.

'ఇచ్చిందని నీకెలా తెలిసింది?'

'నాకతను చెప్పాడు...' చెప్పక తప్పలేదు సరళకి.

'ఎప్పుడు?'

'సాయంత్రం...'

'మరతగాడు మాకు కనపడలేదేం?'

'మనం బయలుదేరబోయే ముందే వచ్చాడు...' పొడారిపోతున్న పెదవులని నాలుకతో తడుపుకొంది సరళ. స్టీరింగు మీది చేతులు వణుకుతున్నాయి.

'లలితని వాటికోసం పంపిస్తానని కూడా చెప్పావా?'

'లేదే, నేనెందుకు చెప్తాను!'

'నువ్వెందుకు చెప్తావులే ... ఇదిగో ఈఉత్తరం చెప్తుంది అంతా,' అన్నాడు జేబుని చేతితో తట్టి.

ప్రాణాలు పైకే పోయినట్టయింది సరళకి.

'ఎవరు రాసారది!' నీరసంగా అడిగింది...

'ఏం మోహన్ రాసి ఉండకూడదా?'

'మోహన్ ఎందుకు రాస్తాడు! అలా రాయనే రాయడు.' అంది సరళ.

'అయుండొచ్చు చూస్తాంగా.'

'ప్లీజ్ బలరాం నన్ను దింపేయి, నువ్వెళ్ళి తీసుకురా లలితని' అంది కారాపేస్తూ.

'అదేం కుదరదు సరళా. ఈరోజుతో ఈ ముసుగులో గుద్దులాటకి స్వస్తి. నువ్వే నడుపు' అన్నాడు బలరాం.

తిరిగి కారు స్టార్టుచేసింది సరళ.

ఎలాగైనా లలిత పూర్వ చరిత్ర బలరాంకి కొంచెం చెప్పడం మంచిదని తోచింది.

చాలా తీవ్రంగా ముఖం పెట్టుకుని బలరాం రోడ్డుచూస్తూ కూర్చున్నాడు.

'లలితకీ మోహన్‌కీ ఇదివరకు మంచి పరిచయం ఉంది.

'లేదని లలిత అందా ?'

'లేదన్నట్టు ప్రవర్తించిందిగాని వారికి చాలా సన్నిహితమైన స్నేహం ఉండేదట.'

'మోహన్ చెప్పాడా? లలితా?'

'మోహన్ చెప్పాడు. వాళ్ళత్తయ్య పెళ్ళికి ఒప్పుకోలేదట. చూశావా, లలిత ఎంత తెలియనట్టు ప్రవర్తించిందో'

'అన్నీ ఇంకో గంటలో తేలిపోతాయి సరళా. తొందరపడకు ముందు లలితని కలుసుకోనీ...' అంటూ సంభాషణ తుంచేశాడు బలరాం.

కారు స్పీడుగాకూడా తోలలేక పోయింది సరళ నిస్పృహలో.

(ఇంకా ఉంది)

అసత్య ప్రతిఫలం



ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

మానవస్వభావం దృష్ట్యా ఉత్తములే కావచ్చు. అబద్ధమంటే అసహ్యపడవచ్చు. అయినా, అలాంటివారు కూడా ఒక్కొక్కప్పుడు గొప్పవారి ఒత్తిడికి లోబడిపోయి, తృప్తిపరచడానికి అసత్యం పలకడం జరుగుతుంది. అట్టి సందర్భంలో ఆ అసత్య భాషణకు తగిన ప్రతిఫలం అనుభవించి తీరవలసిందే!


త్రిమూర్తుల్లోనూ బ్రహ్మకూ విష్ణువుకూ ఒకప్పుడు వివాదం వచ్చింది, ఎవరు గొప్ప అంటే ఎవరు గొప్ప అని. మహేశ్వరుడు యిందులో పాల్గొనక చల్లచల్లగా జారి ఒకచోట ఊర్ధ్వాధోలోకాలకు వ్యాపిస్తూ లింగమయి కూర్చున్నాడు. వీరిద్దరిదృష్టి ఆ లింగంపైన పడింది. బ్రహ్మ, విష్ణువులు దానిదగ్గరకు వెళ్ళారు. విష్ణువుకు ఒక ఆలోచన తట్టింది. అతడన్నాడుగదా...'ఇదిగో! ఈ లింగం ఊర్ధ్వలోకానికీ, పాతాళానికీ వ్యాపించినట్లున్నది. దీని పరిమితిని కనుగొని యెవరు ముందు వస్తే—మనిద్దరిలోనూ అతడే గొప్పవాడని నిర్ణయించుకుందాం' అని. దానికి బ్రహ్మ సమ్మతించాడు. కాలపరిమితి, పెట్టుకుని బ్రహ్మ పైలోకానికీ, విష్ణువు పాతాళానికీ, ఆ లింగాన్ననుసరించి బయలుదేరారు. ఎంతదూరం వెళ్ళినా అంతు కనబడలేదు అయినా, పట్టుదలకొద్దీ బ్రహ్మ ప్రయాణం చేస్తూనేవున్నాడు. ఆ లింగం అంతం కనుగొనడం సాధ్యంకాదని తెలుసుకుని విష్ణుదేవుడు వెనక్కువచ్చి బ్రహ్మదేవుడికోసం ఎదురుచూస్తూ అక్కడే కూర్చున్నాడు.

ఎంత మీదుగా పోయినా, బ్రహ్మకు దాని అంతం కానరావడం లేదు. పట్టుదలతో యింకా పోతూ పోతూ వుండగా, క్రిందికి వస్తున్న ఒక మొగలిపువ్వు కనిపించింది. బ్రహ్మ దానివృత్తాంతం అడగ్గా, అది 'ఎన్నోఏళ్లక్రిందట ఎవరో మహానుభావులు పూజలుచేస్తూ ఈ లింగంపైని నన్ను వుంచారు. నేను జారి కిందకు వస్తున్నాను—నేను బయలుదేరి చాలా ఏళ్లయింది' అన్నది. 'దీని అంతం నేను నియమితకాలంలో చూడగలనా? అని బ్రహ్మ అడగ్గా 'సాధ్యం కా'దని మొగలిపువ్వు చెప్పింది. 'నేను బ్రహ్మను; నిన్ను బతిమాలుకుంటున్నాను. దీని అంతం చూచినట్లు నాకు సాక్షిగావుండు' అని అతడు కోరగా అది సమ్మతించింది. ఇంకా మరో సాక్షి కావాలిగదా! అతడు కొంచెంసేపు పరీక్షిస్తూ వుండగా, మీదినుంచి ఒక ఆవు వస్తూ కనబడింది. బ్రహ్మదేవుడు దాని సమాచారాన్ని కూడా అడిగాడు ఎన్నోయేళ్ల క్రిందట ఆ లింగానికి క్షీరాభిషేకంకోసం తాను వెళ్లవలసి వచ్చిందనీ, కిందికివస్తూ వుండి కూడా చాలా ఏళ్లయిందనీ ఆ ఆవు చెప్పింది. తాను నియమితకాలంలో ఆ లింగం చివరిభాగం చూచి తిరిగిరావడం సాధ్యం కాదని దృఢపడింది. బ్రహ్మ తన్ను తెలుపుకుని, తాను అంతం చూచినట్లు సాక్ష్యమివ్వాలని కోరగా, పెద్దవారడుగుతున్నారుకదా అని మొగమోటపడి ఆవు దానికి సమ్మతించింది.


ముగ్గురూ విష్ణువు ఉన్నచోటికి వచ్చారు. తాను అంతం చూడలేకపోయానని విష్ణువు చెప్పగా, తాను చూచివచ్చినట్టు, బ్రహ్మచెప్పి, సాక్ష్యంగా మొగిలిపువ్వునూ ఆవునూ చూపాడు.


విష్ణువుకు జరిగినదేమిటో తెలియదు గనుకనా? ఆయన 'నిజమేనా?' అని మొగిలిపువ్వును అడగ్గా 'నిజమే' అని అన్నది. ఆవును ప్రశ్నించగా 'అవును' అని తల వూపుతూ, లేదని తెలియజేస్తూ తోకను ఆడించినది. అప్పుడు విష్ణుదేవుడు పూజకు యోగ్యంకానట్లు మొగలిపువ్వును శపించాడు. ఆవుముఖం అసత్యం పలికినందున, ఉదయాన్నే ఆవుముఖం చూస్తే పాపాలు వస్తాయనీ, తోక నిజంతెలిపినందున— ఉదయాన్నే ఆవు పృష్ఠభాగాన్ని చూస్తే పుణ్యం కలుగుతుందనీ శాసించాడు. అసత్యం పలికిన బ్రహ్మదేవుడికి పూజా పురస్కారాలు లేవని అందరికీ తెలుసు.


పెద్దల మెప్పుకయినా సరే! అసత్యం చెప్పకూడదు. అలాచెప్పితే, వెంటనే కాకపోయినా, కొద్దికాలానికయినా తగిన ప్రతిఫలం ముట్టుతుంది.









①


②

jayadev





గోడల్లేని జైలు

బొమ్మ: శ్రీ బాపు

పదిహేనేళ్ళ క్రిందట, కొండలతో, అడవులతో పిచుపిచుమంటున్న ఆ ప్రాంతంలో ఇప్పుడో మహా నగరం వెలసింది! ఆ చివరి నుండి, ఈ కొసదాకా, వందలాది విద్యుద్దీపాలు, రాత్రిని పగటి క్రింద మార్చేస్తున్నాయి. ఆనకట్ట మీది నుండి, కృష్ణవేణి దిగువకు దూకి, చిందులు చిందులై, తుంపరులుగా మారి, ఇంతెత్తున ఎగసి పడి, తిరిగి పేర్చి, సుడులు తిరుగుతూ. ముందుకు పరుగెత్తుతున్నది. ఆనకట్టకు ఎగువన జలాశయం, మసక మసగ్గా కొండలు; లైట్లకాంతి అలలమీద పడి ముక్కలయి, లయించ పోవడమూ చిత్రమైన అనుభవం!

తనిక్కడకు బదిలీ అయినట్లు తెలిసిన రోజున సూర్యారావు అక్షరాలా భయపడ్డాడు. తనకేవో సదుపాయాలూ, సౌకర్యాలూ లోపిస్తాయని కానే కాదు. అరవై మంది ఖైదీలను అజమాయిషీ చేయాలి. వారిచేత పని చేయించాలి; వారు పారిపోకుండానూ చూడాలి. ఖైదీలకిది గోడల్లేని జైలు— కానీ తను మాత్రం, ఈ ఖైదీల మధ్య ఖైదీ అయ్యాడు.

కావచ్చుగానీ — ఈ ఆరుమాసాల కాలంలోనూ, తను అరవై సంవత్సరాల అనుభవాన్ని సంపాదించాడు. ఒక్కో ఖైదీగాథ వింటుంటే, గుండెలు అవిసి పోతున్నాయి. కావడానికి అందరూ నేరస్థులే! కానీ. ఏ ఇద్దరి నేరస్థులకూ పోలికలే లేవు. నేరాన్ని తప్ప, ఆ నేరం చేయడానికి వెనుక గల పరిస్థితులను గ్రహించేటంత విపులంగా— న్యాయశాస్త్రం లేక పోవడం, దౌర్భాగ్యమే! చేసిన తప్పుకు శిక్ష ననుభవించడాన్ని ఎవరూ కాదనరు. కానీ — ఏ తప్పూ చెయ్యని వారు —ఖైదీలుగా మగ్గి పోతున్నారు.

తన గుండెను పట్టి పల్లార్చుతున్నవి ఇటువంటి సంఘటనలే!

సూర్యారావు ఉలిక్కిపడ్డాడు. ఖైదీల కాంపు గేటు దగ్గర, ఏదో నీడ కదులాడుతున్న ట్లనిపించింది. ఒక్కసారిగా నెత్తురంతా తలలోకి ఎగజిమ్మినట్లుగా గిజగిజ లాడిపోయాడు సూర్యారావు. కొంపదీసి, ఏ ఖైదీ అయినా పారిపోవడం లేదు గదా! ధరాలున లేచి, నాలు గడుగులు ముందుకేశాడు. గేటుదగ్గరి నీడ గేటును తీసి, రోడ్డుమీది కొచ్చింది. సూర్యారావు ప్రాణాలు, పైపై ఎగిరిపోయాయి. ఒక్క పరుగులో వెళ్ళి, అమాంతం వాణ్ణి వాటేసుకొంటే! 'పట్టుకోండి పట్టుకోం' డంటూ బిగ్గరగా అరిస్తే!!

నీడ క్రమంగా, సూర్యారావుకేసే వస్తున్నది. మధ్య, మధ్య ఆగి—అటూ ఇటూ చూస్తున్నది. ఎరిగిన ముఖా లేవీ లేకపోతే —ఉడాయిద్దామ నేమో! రోడ్డు దిగి, కొండల్లోకి పారిపోతే, వాణ్ణి పట్టుకోడం తన వల్ల కాదు.

సూర్యారావు నెత్తురుకు తిమ్మిరెక్కినట్లయింది. చొక్కా చేతులు మడిచి గబ గబా ముందుకు పోగాడు. జీబురు జుట్టు ఆనందం — అతని దగ్గరనే వచ్చి అల్లంత దూరంలో నిలబడ్డాడు.

'మీ రిదున్నారా దొరా!' అన్నాడు ఆనందం, రవంత ఆదుర్దాగా! 'తమర్ని గదికాడ ఎతికినానండీ! తల్పులు—బారా బాటకంగా తెరుసున్నాయండీ! ఏందా ఈ సిత్రమనుకుంటూ—నౌకేల — యాడగానీ ఉండారేమోనని— యెతుక్కుంటున్నానండీ!'

సూర్యారావుకు పట్టిన చెమటలు, ఆరిపోయాయి. రోడ్డు దిగి, నీళ్ళవెంపుకు తిరిగి కాళ్ళు బార్లాజాపి, చేతులు వెనక్కు చేర్చి, జారగిల బడ్డాడు.

ఆనందాన్ని 'కూచో' మన్నాడు. అతను రెండడుగులు వెనక్కువేసి, చదికిలబడి

సూర్యారావుకేసి చూశాడు...

'తమరెందుకో—నన్ను కనిపియ్యమన్నారంటగా బాబయ్యా?' అన్నాడు ఆనందం.

ఓక్షణం ఆలోచించాకగానీ, సూర్యారావుకు, తనెందుకు ఆనందాన్ని రమ్మన్నదీ జ్ఞాపకం రాలేదు. సన్నగా నవ్వి చేతిలోఉన్న మంటిబెడ్డను నీళ్లల్లోకి విసిరాడు.

'ఇందాక రిజిస్టరు చూస్తుంటే—నీపేరు కనిపించింది. మరోవారం రోజులకల్లా, నీశిక్ష పూర్తవుతుంది. ఆసంగతి చెబుదామని!'

'ఇంకా వారమేనా ఉంది బాబయ్యా!' అన్నాడు ఆనందం తలొంచుకొని.

అతనుగానీ, తన శిక్షాకాలాన్ని గుర్తు చేసుకొంటున్నాడేమో ననుకొన్నాడు సూర్యారావు.

ఓపావు నిమిషం ఆగాక—

'నిన్నో విషయం అడగాలని, చాలా రోజులుగా అనుకొంటున్నాను ఆనందం!'

ఆనందం మెల్లగా తలెత్తాడు చొక్కా అంచుతో కళ్లు తుడుచుకొన్నాడు.

'ఆరు మాసాలుగా నిన్ను చూస్తున్నాను. ఇక్కడున్న ఖైదీలందరిలోకీ నువ్వు మంచివాడివని, నా నమ్మకం. తోటి ఖైదీలు కూడా 'నువ్వు దేవుడి' వన్నారు. అవునా మరి—నీవంటివాడు—ఆ పాడుపని ఎందుకు చేసిందీ నాకు అర్థంగాలేదు.'

ఆనందం ఏడుస్తున్నాడు.

'నిజం చెబుతున్నాను బాబయ్యా! ఆ పాములు నేను తగంబెట్ట లేదుండీ!'

విషయం మార్చడం మంచిదనుకొన్నాడు సూర్యారావు. అందుకని, ఊరూవాడా, పొలంపుట్రా గురించి అడిగాడు

'నాది నాయుడు పాలెం బాబయ్యా!'

సూర్యారావు గతుక్కుమన్నాడు. నాయుడు పాలెం తనకూ తెలుసు తన అక్కా, బావా, సుందరం, అక్కడేగా ఉన్నదీ! పెద్ద చెరువూ, చుట్టూరా మర్రిచెట్లూ, వేణుగోపాలస్వామి వారిగుడీ, మెట్లకెదురుగా పోలీసు స్టేషను, ఇంకో మూలాన సత్రవూ, తను చిన్నప్పుడు మర్రిచెట్లమీద కోతికొమ్మచ్చులాడుకోవడం కొండమీద మల్లేశ్వరస్వామివారిగుడీ, తంగేడు పొదల్ని దాటుకొంటూ, తనూ సుందరమూ కొండెక్కి, కోనేట్లో ఈతకొట్టడమూ; ఎంత మంచిరోజులవి!

ఆనందం గుటకలు మింగి, సూర్యారావుకేసి చూశాడు.

'ఊఁ చెప్పు వింటున్నాను' అన్నాడు సూర్యారావు, పాతజ్ఞాపకాల తెరలను తొలగించుకొంటూ.

* * *

జిల్లాబోర్డులున్న రోజుల్లోనే ఆ వూరి వాళ్లు స్కూలు తెప్పించుకొన్నారు. ఆసుపత్రి పెట్టించుకొన్నారు. డొంకల్ని వెడల్పుచేసి, కంకరరోడ్లు వేయించుకొన్నారు. పెదకాపు అప్పయ్యగారు తూర్పుబజారుకు నాయకుడు నరసయ్యగారు పడమటిబజారుకంతా పెద్ద రైతు.

నకిలేశుగాడు చాలాకాలంగా అప్పయ్యగారి కమతంలోనే ఉన్నాడు. అరక్కట్టడం ప్రారంభించిందికూడ వారి పొలంలోనే! అప్పయ్యగారికి వ్యాపకాలు జాస్తి. వ్యవసాయమంతా నకిలేశుగాడి కప్పగించి, అప్పయ్యగారు నిశ్చింతగా ఉండసాగాడు.

నకిలేశుగాడయినా, తను జీతగాణ్నని ఒక్కనాడూ అనుకోలేదు. ర్రాతింబవళ్లు సొంత పనులుచూసుకొన్నట్లేచేశాడు. బస్తాలుతెచ్చి, మెట్టుగట్టి, తలగుడ్డ దులిపి, భుజాన వేసుకొని, మునగ చెట్టు మొదట్లో కూచుంటే, అప్పయ్యగారి భార్య గ్రహించి, మానెడో, అడ్డెడో పై గుడ్డలో పోసి పంపించేది.

ఉన్నరోజున కడుపు నిండా తిన్నాడు లేని రోజనే గటక తాగి, 'అమ్మో మరి గుడికాడ,' లిల్లాయి పాటలు పాడాడు.

ఏ మాటకా మాటే చెప్పుకోవాలి, లచ్చావ్ గూడా గొడ్డులాగా పని చేసేది. తొలకరి మళ్లగానే, గడ్డి గుడ్డ నెత్తి నేసుకొని చీకటితో, గనాల మీదికి పోతే, మధ్యాహ్నానికల్లా ఏనుగంత మూటేసుకొచ్చేది. ఏ రైతు ఇంటి దగ్గరో పడేసేది. ఇన్ని మిరపకాయలో, ఇంత ఉప్పు గోంగూరో, కొరివి కారపచ్చడో తెచ్చుకొనేది. ఎండాకాలం, పుల్లా పుటకా ఏరి, పొయి కింద బాధ తప్పించేది. కోతలయ్యాక పరిగ ఏరడానికి పొయ్యేది'

ఆనందంగాడికి రెండేళ్లొచ్చిందాకా, లచ్చావ్ ఎటు కదలడానికీ వీల్లేక పోయింది. అప్పటికీ ఉండబట్టలేక — తొలక లేరడానికో, కాయకొట్టడానికో — చంటాణ్ని కూడా తీసుకొని పోతూ ఉండేది.

— ఇంతగా విరగదీసుకొన్నా—సంవత్సరంలో సగం రోజులు, ఖాళీగానే ఉండాలిసొచ్చేది. ఆ బెట్ట రోజుల్లో గూడెం, గూడెమంతా—ఆవురావురుమని పోయేది. గూడెంలో ఉన్న పదిమంది పెద్దవాళ్లూ కూడబలుక్కొని, ఏ పెద్ద రైతునో, బతిమాలీ, బామాలీ—పదిబస్తాల గింజలు తెచ్చుకొని—కాలం వెళ్ల బుచ్చుకొనేవారు. బెట్ట రోజుల్లో అప్పులిచ్చిన రైతుల బాకీలు — సగానికి సగం కూలీకి వమ్మ చేసి — చెల్లుబెట్టాలి. ఆ షరతు మీదనే, రైతులు అప్పులిస్తారు. అందు కొప్పుకొనే, గూడెం వాళ్లూ గింజలు తెచ్చుకొంటారు.

కొడుక్కన్నా నాలుగక్షరం ముక్కలు చెప్పింతామని నకిలేశు చాలా తంటాలు పడ్డాడు. అయి నా వీలు పడింది కాదు. గూడెంలోనా—అప్పటి కింకా స్కూల్లేదు. పోనీ ఊళ్లో ఉన్న స్కూలుకు పంపుదామంటె — అప్పయ్యగారు జ్ఞాపకం వచ్చి వణికిపోయాడు నకిలేశు.

అదీగాక—వాణ్ణి కూడా ఏ 'అయ్యో' దగ్గరో పడేస్తే, వాడి పొట్ట వాడే పోసుకొంటాడు. బళ్లోకి గిళ్లోకి పంపుతే—బరువంతా తనే మొయ్యాలి. పొట్టకే అస్తుబిస్తుగా ఉంటే—వాడి పలకలు, పుస్తకాలు మంచి మంచి గుడ్డలు, ఇవన్నీ తనవల్ల అయ్యే పనులేనా!?

బీట్లో గొడ్లు మళ్లేయడం అయిపోయి, ఆనందంగాడు చాలు పట్టే ఈడు కొచ్చే నాటికి, నకిలేశు పూర్తిగా కుంగిపోయాడు. ఇదివరకు, అరవై మానికల ఉక్కటాన్ని అమాంతం లేపి, పెండెకట్టేవాడు. ఇప్పుడు, ఖాళీ బండి పోలెత్తాలంటేనే ఎగశ్వాస పుట్టుకొస్తున్నది.

'ఇక నా పనయిపోయిందే వాసేవ్!' అన్నాడొకరోజున నకిలేశు; నులకమంచం మీద వెల్లకితలా పడుకొని.

ఆ మొన్నాడే అప్పయ్యగారు, వాడికో జత కొత్త పంచలిచ్చి కమతం లోంచి పంపించాడు.

ఇది జరిగిన రాత్రే నరసయ్యగారు, గూడెం దగ్గర చిట్టికేశ్వరం చెట్టు దగ్గర నిలబడి, ఆనందానికి కబురు చేశారు. తన కమతంలో కొస్తే, అప్పయ్య ఇచ్చేదానికన్నా నాలుగుబస్తాలు ఎక్కువిస్తానన్నారు. తన పొలం తాళ్ల దగ్గరే ఉన్నదన్నారు. పోలాన్నానుకొనే బీడు

కోడల్లని వెలుగు

కూడా ఉన్నదున్నాడిలా

'మువ్వ గొడ్డునో గేదనో కొనుక్కోరా! కావాలంటే నేను అప్పిస్తాను తీసుకో. నా గొడ్డుతోబాటే దాన్ని, నా పట్టాల్లో మేపుకో. నేను కాదనను. మీ అయ్య నీకు పెళ్లి గిళ్లి చెయ్యాలంటున్నాడు. ఖర్చులు నేను పెట్టుకొంటానని చెప్పు... రేపు మంచిరోజు. పొద్దున్నే రా కొత్త పంచలు కట్టుకొని, పెళ్లి చేయిస్తాను నీ.'

'మా అయ్య నెరుగుతా దొరా!' అన్నాడు ఆనందం.

నరసయ్యగారు ఓ నిమిషం ఆలోచించి, తన పుట్టుమచ్చనొకసారి, ఓ సారి పాయసొర బులబులమిటకేసి చూశాడు.

'ఏవేరా నీ ఇష్టం!' అన్నాడు నరసయ్య. జాగుచేస్తాం గనా అనుకొన్నాడు. నీకా చింత ఎక్కడిదో నసం వేసుకొని పల్లెటూళ్లన్నీ వచ్చావు, తెచ్చానో తెలుగునీ—పెద్దన్నే వచ్చి పంచలు కట్టుకెళ్లు. అవి నీకిప్పుడే ఇప్పించాను.'

అర్రాత్రి ఆనందానికి నిద్ర పట్టలేదు. రెండు మూరలుచెర్లో తుండును తెసి, అంగిలి పెదవులు అనుకొన్నాడు తీరా చెప్పుకు, అయిన దారంట నా నరసయ్య గారు కూరాంలోని పేరంగం ఖానోందము. అందుకని వారిద్దరూ తెల్లారకుండా బయలుదేరారు! కయి మాగ ప్పడుం. పరి పెళంగా పట్టకోవట్టి.

నరసయ్యగారి పనింటికి ఆనందంగాను జీలాలనుకొని అప్పయ్యగారి మర్చిపోయాడు. ఆ మాటలు వినన్నారి రాజుపుచేసుకోవడం కోసం, పెద్దన్నయ్య నరసయ్య వారిలాగా వెళ్ళారు. ఆటంకలను సిగిరెట్ నోటి పెదవులు కనిపించారు.

అప్పయ్యగారు కూడా ఆలోచనా, ఆయన కళ్ళమ్మాత్రం నిప్పుల్లా మెరిశాయి.

మరో నెలకు పంచాయితీ ఎన్నికలు రాబోతున్నాయి. ఊళ్ళో ఉన్న పెద్ద మంది పెద్దలూ ప్రతిపక్షంలో చేరి ఆ మాట్లాడుతున్నారు. పోటీ లేకుండా ఎన్నికలు జరిపితే బావుంటుందన్నారు. కానీ నీళ్ల దగ్గర పొచ్చెంగికి పెద్దలు తలెత్తాయి. వీ పొర్టులో ఎవర్నీ నిలబెట్టాలో తెలలేదు. అప్పయ్యగారొక కొమ్ము కాశారు. రెండో కొమ్మును నరసయ్యగారు కాశారు.

సాయంత్రానికల్లా గ్రామం రెండు ముక్కలుగా చీలిపోయింది. ఎవరి మనుషుల్ని వారు నిలబెట్టుకున్నారు. ఇద్దరూ డబ్బు మూటలు విప్పటం మొదలెట్టారు.

నరసయ్యగారు ఐదొందల రూపాయలు ఆనందానికిచ్చి గూడెంలో పంచి పెట్టమన్నారు.

'ఈ నెలరోజులూ—పని గిని జాంతానై, మీ వాళ్ళందరినీ కలుసుకోరా! ఇంటికి ఏది కావాలన్నా పడేయ్. గూడెం వోట్లన్నీ మన పాడికే పడాల జాగర్త' అన్నాడు నరసయ్య.


కిటుకేమిటో తెలీదుగానీ — ఈ విషయాలన్నీ, అప్పయ్యగారికి చేరిపోతూ ఉండేవి. ఆయనొకరోజున వెయ్యిరూపాయల విల్లర నోట్లు సంచిలో వేసుకొని స్వయంగా గూడేనికి వచ్చాడు. ఇళ్లిల్లూ తిరిగి, వెయ్యి రూపాయలూ పంచిపెట్టి మీసాలు దువ్వుకొంటూ వచ్చాడు. ఆ రాత్రే, నరసయ్యగారూ, ఆనందమూ కలిసి, గూడేనికి వచ్చారు. 'ఆమ్మోరి' గుడి దగ్గర నరసయ్యగారు చిన్న సభ కూడా చేశాడు.

'మీకు నూతులు కట్టిద్దామనుకొంటున్నాను. మంచినీళ్లకు మీరు చాలా అవస్థ పడుతున్నారని ఆనందం చెప్పాడు. ఆనందం మంచి వాడు చాలా గని. ఆయన అడిగిన పని చెయ్యడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఇదుగో— రంగోవరంగా పోలక్కాక బావులు — రెండు బావులు; తీయిస్తాను సరా! ఆనందం చెప్పినవాళ్ళకే మీరు వోట్లేయండి!'

అందరిచేత, అమ్మవారిమీద ఒట్టు కూడా వేయించుకొన్నాడు నరసయ్య.

ఎన్నికలింకా మూడు రోజులున్నాయి. అప్పటికే.. అదనంగా కొంత మందిని పోలీసుల్ని, వాయిదుపోలెం వచ్చి, మునసబు కనీర్లో కీస్తేసారు. అటు అప్పయ్యగారూ, ఇటు నరసయ్యగారు కూడా, వారికి 'పన్నులుడు' అందించారు.

గ్రామమంతా, చెప్పరాని ఉద్వేగంతో



ముకుకుతోంది. దీపావళి. గ్రామమే రాగా ఎదటవాడిని, శత్రువేమో నాడీనట్లు అనుమానంగా చూడసాగారు. ఏ సమయానికి, ఏ అభ్యర్థిని ఎవ్వరెవ్వరు ఎత్తుకుపోతారో, మూడు విచిత్రంగా లెక్కలు లేకపోయాయి. ఇక తేలకలసిందల్లా గూడెంలోని వోట్లే! గూడెం ఎటువేపు మొగ్గితే, అటు గెలుపు ఖాయమవుతుంది!

రేపులేదు ఎల్లుండే పోలింగు ఉంది, నరసయ్యగారు, యాభై బస్తాల వడ్లు నత పట్టించి, గూడేనికి తోల పెట్టాను. పాలిక కోళ్ళను, సైకిళ్ళులను ఏంత రూపాయలమూ కూడా పంపించాడు.

ఆ మధ్యాహ్నమే అప్పయ్యగారు, రెండు బళ్లనిండా బియ్యబస్తాలూ, రెండు వేతి డబ్బాలూ, నిలువుటద్దం గుడ్డల మూటలు వాళ్లు గారు, పట్టించుకెళ్ళి గూడెంలోని పెద్దల కప్పగించి మరీ వచ్చాడు.

గూడెంలోని వాళ్ళకేమీ పాలు పోవడం లేదు. ఆ సందడి వికిపిస్తేనే మైకం పట్టుకుంది!

ఎన్నికల రోజున — తెల్లవారేటప్పటికే జనమంతా పోలింగ్ కేంద్రానికి వచ్చాడు. గూడెంలోని పోలింగ్ బూత్ దగ్గర, నరసయ్యగారూ, అప్పయ్యగారూ, వీరంగం చేస్తున్నారు. ఆనందం, గూడెం, గూడెం పెద్దల్ని నరసయ్య నిలబెట్టి, ఓట్లు వేయించి, బూత్‌లోకి పంపిస్తున్నాడు నరసయ్యగారూ, అప్పుడే, అప్పయ్యగారి పక్షంలో నిలబడి, వాళ్ళ మనుషుల దగ్గరే ఓట్లు తీసుకొన్నారు...

— ఫలితాలు తెలిశాయి.

వచ్చిందు వోట్ల తేడాతో, నరసయ్యగారి మనిషి ఓడి పోయాడు. ఈ సారి పల్లె, పంచాయితీలో, నరసయ్యగారికి పూజా గతే పోయింది. నేడో రేపో అప్పయ్యగారు గ్రామ సర్పంచ్ అయిపోతాడు.

అప్పయ్యగారి మనుషులు, ఆ రోజు సాయంత్రం, పెద్ద ఊరేగింపును జరిపారు. ఊరేగింపు నరసయ్యగారి ఇంటి ముందు చాలా సేపు నిలబడింది. చెప్పరాని మందుగుండు సామగ్రితో, ఎక్కువ భాగం నరసయ్యగారింటి మీదనే కాల్చారు. చాలా పొద్దు పోయిన తరువాతగాని ఊరేగింపు అక్కడ నుంచి కదలలేదు.

అర్ధరాత్రిపూట అప్పయ్యగారి గడ్డివాములకు నిప్పంటుకొన్నది. గ్రామమంతా

ఒక్కసారిగా గుప్పుమన్నది. నిప్పుముట్టించి పారిపోతున్న ఆనందాన్ని పట్టుకొని, పోలీసుల కప్పగించారు నరసయ్యగారు.

సూర్యారావు కొంచెం ముందుకు జరిగి, ఆనందం కళ్లను వెదికాడు.

* * *

'భగవంతుడి ముఖం చూసి చెప్పు ఆనందం! నిజంగా నువ్వావని చెయ్యలేదా?'

ఆనందం, అమాంతంగా సూర్యారావు కాళ్లు పుచ్చుకొని లబ్బుమని ఏడ్చాడు.

'లేదు బాబయ్యా! నేనే పాపం ఎరగనండీ! ఓడిపోయిన కోపంలో నరసయ్య బాబుగారే, ఆ రి వామికి అగ్గి ముట్టిచ్చారు బాబయ్యా! నేను కంటారా సూసినానండీ! నడిరేతిరికాడ — నరసయ్య బాబుగారు యాడికో పోతుంటే, ఆగా యిత్తం సేసుకొంటారేమోనని, యనక మారే నేనూ పోయ్యాను బాబయ్యా! ఆరు అగ్గెట్టి, నామీదికి తోసేసినారండీ! సాచ్చికమంతా నా కెదురు సెప్పింది...దోసిళ్లతో డబ్బు మప్పిరను బాబో, డబ్బు మప్పిరను!'

అల తిరిగి తూలిపడబోయాడు సూర్యారావు. ఆనందాన్ని లేపి. కూచో బెట్టాడు. తనూ కళ్లు తుడుచుకొన్నాడు.

'జరిగిందంతా మర్చిపో ఆనందం... శుభ్రంగా మీ ఊరెళ్లు...ఈ గొడవల్లోకి దిగకు...మంచిపేరు తెచ్చుకో.' అన్నాడు. సూర్యారావు, తుంపులు తుంపులుగా!

'వొద్దు బాబయ్యా, వొద్దు' అంటూ, సూర్యారావును వాటేసుకొన్నాడు ఆనందం! 'ఆడ నేను బతకలేను బాబయ్యా! జైల్లో పెడితే, గోడలు వగల్నాకి, నువ్వులు వొంచేసి పారిపోవొచ్చు. అక్కడుంటే బాబయ్యా — కనిపియ్యని గోడలు, సుట్టూరా ఉన్నయ్యి బాబయ్యా! అటిని దాట్టం, నా శాతకాదు బాబయ్యా! మీరేదన్నా కేసు పెట్టండి, దయ సూపిచ్చండి, నన్నిక్కడే వదుండనీయండి. ఇంత శాకిరీ సేస్కొంటూ బతుకుతా. నామీద — దొంగ కేసు పెట్టండి ...పారిపోతుంటే పట్టుకొన్నానని రాయండి బాబయ్యా! నన్నొగెయ్యకండ!'

ఆనందం అగ్గలకెత్తిపోతున్నాడు!

నిప్పుముట్టించి, సుఖంగా తప్పుకొన్న తన బావను తలుచుకొని, సూర్యారావు హృదయం ఘోష పెట్టింది! ●

రొంప ఎలా వస్తుంది?

అన్ని జబ్బులకంటే సర్వసాధారణమైంది రొంప. అయితే యిదేమీ ప్రమాదమయింది కాదు. మనుష్యులకి, చింపాంజీలకి తప్ప యిక ఏ యితర జంతువులకి రొంప పట్టదు. అందుకనే తక్కిన జబ్బుల్లాగే దీన్ని గురించి ప్రయోగాలు చేయ్యడానికి ఎలుకలు, పంది కొక్కులు పనికిరావు. ఈ కారణాలవల్ల దీన్ని గురించి మన విజ్ఞానం ఎక్కువ ముందుకిసాగడంలేదు. దానికి తోడు రొంపని గురించి అందరూ ఎంతో కొంత తెలిసినట్లే మాట్లాడుతారు. రొంప పట్టినప్పుడు చాలామంది అనేక కారణాలు చెప్పుకొస్తారు. వీటిల్లో చాలామటుకు మూఢ నమ్మకాలు, అపోహలమీద ఆధారపడి వుంటాయి.

యిటీవల శాస్త్రజ్ఞులు రొంపని గురించి పరిశోధనలు జరుపుతున్నారు. చింపాంజీల కంటే మనుష్యులే నయం కనుక ప్రయోగాలన్నీ మనుష్యులమీదే జరుపుతారు. దీనికోసం కొంతమంది వాలంటీర్లని పోగుచేస్తారు. తర్వాత రొంపపట్టిన వాళ్ల ముక్కుల్ని ఉప్పునీటితో కడిగి, ఆ కడిగిన నీటిని కొన్నిచొట్లు మామూలు వాళ్ల ముక్కుల్లో వేస్తారు. రొంపని కలిగించే వైరస్ (సూక్ష్మజీవి) ఆ నీటితో పాటు ముక్కులో ప్రవేశించి రొంపపట్టిస్తుంది. ఈ విధంగా అనేకరకాల ప్రయోగాలు చెయ్యొచ్చు. వీటివల్ల అనేక క్రొత్త విషయాలు తెలుస్తున్నాయి.

మొగవారికన్నా ఆడవారికి రొంప ఎక్కువగా పడుతుంది. ఇది అంటువ్యాధి. కాని కొంతమందికి అంతతేలిగ్గా అంటుకోదు. ప్రయోగాలు జరిపిన వాలంటీర్లలో 50 శాతం మొండి ఘటాలని తేలింది. రొంపపట్టి తగ్గాక కొంత నిరోధకశక్తి కలుగుతుంది. కాని యిది ఆట్టేకాలం ఉండదు. కొద్ది నెలల వ్యవధిలోనే రెండుమూడుసార్లు రొంప పట్టచ్చు. వయస్సుతో నిమిత్తం లేదు. పిన్నలకీ, పెద్దలకీ రొంప ఒకే విధంగా పడుతుంది. అయితే చిన్నపిల్లలు రొంపని ఎక్కువగా వ్యాప్తి చేస్తారు. రొంప తొలి దశలో వున్నవారిదగ్గర నుంచి తేలిగ్గా యితరులకి అంటుకుంటుంది. కొంతమందికి పైకి రొంపలక్షణాలు లేక పోయినా వారి దగ్గిర రొంపని కలిగించే శక్తి దాగి వుంటుంది. చన్నీటిలో తడిసినా, చలిగాలిలో తిరిగినా రొంప వస్తుందని ఒక నమ్మకం వుంది. కాని యిందులో ఏ మాత్రం నిజంలేదు. దానితోటు అదే రొంపని కలిగించే శక్తి దానికి లేదు. వైరస్ వుంటేనేగాని రొంప రాదు.

రొంప ఎన్నాళ్లుంటుంది అంటే నిశ్చితంగా చెప్పడానికి వీల్లేదు. ఒక్కొక్కప్పుడు తొలి దశలోనే తగ్గుతుంది. లేదా బాగా ఎక్కువయ్యాకగాని తగ్గకపోవచ్చు.

లోగడ చెప్పినట్లు రొంప, ఇన్‌ఫ్లూయంజా, మశూచికం వంటి జబ్బుల్లాగ, వైరస్‌వల్ల వస్తుంది. యిది బాక్టీరియాకన్నా కూడా చాలా చాలా చిన్నది. మామూలు మైక్రోస్కోపుకి కనబడదు. ఎలక్ట్రాన్ మైక్రోస్కోపుకి కొన్ని వేల రెట్లు మాగ్నిఫికేషన్ లో చూస్తే కనబడుతుంది. రొంప వైరస్ సుమారు 60 మిల్లి మైక్రాన్‌లు వుంటుంది. (మిల్లి మైక్రాన్ అంటే మిల్లీమీటర్లో మిలియన్‌వంతు) ఇది చిన్నసైజు వైరస్‌లలో ఒకటి. చాలా మొండిఘటం. పెనిసిలిన్, స్ట్రెప్టోమైసిన్ వంటి మందులేవీ దీనిమీద పని చెయ్యవు. దీనో డిగ్రీలు సెంటిగ్రేడ్ యింకా 760 ఉష్ణోగ్రత దగ్గిర ఉంచినా (అంటే —760) యిదేమీ చెక్కు చెదరదు. అప్పటికీ రొంపని పట్టించే శక్తి దానికుంటుంది.


ముక్కులోంచే కాకుండా, నోటి ముందు భాగాన్నించి వచ్చే ఉమ్మిలో కూడా రొంప వైరస్ వుంటుంది. మనం తుమ్మినప్పుడు ఆ ద్రవం చాలాదూరం వరకు నోట్లోంచి వస్తుంది. యిదికూడా రొంపని వ్యాపింప చేస్తుంది.

రొంప ఎలా వచ్చిందో అలాగే దానంతట అదే తగ్గిపోతుంది. అందుకే రొంప మందులు బాగా అమ్ముడుపోతుంటాయి. నిజానికి యింతవరకు రొంపకి సరైన మందు లేదు. రొంప రాకుండా నివారించడం కూడా ప్రస్తుతం సాధ్యంకాదు. టీకాలు లాంటివి రొంపకి యింకా కనిపెట్టలేదు. అందుకే దీన్ని గురించి పరిశోధనలు జరుపుతున్న ప్రసిద్ధశాస్త్రవేత్త ఒకరు అన్నారు: "మందుపుచ్చుకోకుండావుంటే రొంప 7 రోజులుంటుంది. జాగ్రత్తగా మందు పుచ్చుకుంటే, వారం రోజుల్లో నయమవుతుంది!"

—డా॥ ఆర్.ఎల్.ఎన్. శాస్త్రి

అపురూపమైన కాలభైరవాలయం

వ్యాసం ఎస్ నాగరత్నం
ఫొటోలు : ఎన్. రామకృష్ణ




తంజావూరు జిల్లాలోని క్షేత్రబలపురంలోని కాలభైరవుని దేవాలయం

కాలభైరవ మూర్తి గుడి ఉండటం అరుదు. అందులోనూ తంజావూరులోని క్షేత్రబలిపురంలోని కాలభైరవమూర్తి ఆలయం మరింత ప్రత్యేకమయినది. క్షేత్ర బలిపురం తంజావూరుకి సుమారు 5 మైళ్ళ ఉంటుంది.

దేశంలో 15 రకాల భైరవమూర్తులు ప్రతిష్ఠించి ఉన్నారు. ప్రయాగలో అశితాంగ భైరవుడు, కాశ్మీరంలో రురు భైరవుడు, భైరవ క్షేత్రంలో చండ భైరవుడు, యమ్ప్రస్థంలో క్రోధభైరవుడు, బ్రహ్మ కపాలంలో కపాల భైరవుడు, విరూపాక్ష క్షేత్రంలో భీషణ భైరవుడు, కాందీశ్వరంలో సంహార భైరవుడు, వేదారణ్యంలో పాతాళ భైరవుడు, కేదారంలో ఆపదోత్తరణ భైరవుడు, ఉజ్జయినిలో వడుగ భైరవుడు, క్షేత్రబలపురంలో క్షేత్రబల భైరవుడు, సూర్య ప్రస్థంలో మార్తాండ భైరవుడు; ఇంకా ఉద్దండ; మహా, ఉన్మత్త భైరవులు కూడా ఇతర ప్రదేశాలలో ఉన్నారు.

ఒకసారి శివుడు బ్రహ్మ తలనొక దానిని తీసివేశాడు. బ్రహ్మ శిరస్సు అతని చేతికి అంటుకు పోయింది. బ్రహ్మ హత్యా దోషం పోగొట్టుకొనటానికి శివుడు భూలోకానికి వచ్చాడు. చివరికి కుంభకోణం వద్ద



క్షేత్రబలపురంలోని కాలభైరవమూర్తి విగ్రహం

తిరువళంగుడికి రాగానే దోషం పోయింది; బ్రహ్మ తల చేతినుంచి వేరయి పోయింది. శివుడు శ్వేత వినాయకుని, శ్రీ కపోతీశ్వరుడిని దర్శించుకున్నాడు. అప్పుడు ఒక దివ్యవాణి శివుడిని అక్కడ తపస్సు చెయ్యమని ఆజ్ఞాపించింది. శివుడు తన దివ్య రూపాన్ని, త్రిశూలాన్ని త్యజించి క్షేత్రబలనామంతో తపస్సు చేశాడు.

ఆ పేరు అక్కడ స్థిరమయి పోయింది. నేడు అక్కడి ఆలయం మంచి పరిస్థితిలో లేకపోయినా కాలభైరవ విగ్రహం మాత్రం చక్కగా ఉంది. దీని ఎత్తు సుమారు 4 అడుగులు.

త్రిశూలం వేరుగా ఉంటుంది. స్వామికి సాధారణ శునక వాహనం కనిపించదు. పక్కన కొలను పేరు భైరవ తీర్థం.

క్షేత్ర బలం స్వామి మహిమ చాలా అధికం. వానలు కురవక పోతే దేవుడికి అభిషేకం చేసేవారు. వెంటనే వానలు పడేవని ప్రతీతి.

కాని, అభిషేకాలు, పూజలు క్షీణించి పోయి ఆలయం శిథిలం అయిపోతున్నది...

రథసప్తమి

ప్రసిద్ధులయిన పర్వాలలో రథసప్తమి ఒకటి. ఇది మాఘ శుద్ధ సప్తమినాడు వస్తుంది. నాడు ఆకాశంపైని గ్రహ నక్షత్రాల సన్నివేశం సూర్యోదయమప్పుడు రథాకారంగా ఉంటుందట! అందువల్లనే దీనికి రథసప్తమి అనే పేరు వచ్చింది. సూర్యుణ్ణి ఆరాధించే పండుగయింది; సూర్యగ్రహణంతో సమానమైనదట!

'సూర్య గ్రహణ తుల్యా సా
శుక్లా మాఘస్య సప్తమీ,
అరుణోదయ వేళాయాం
స్నానం తత్ర మహాఫలమ్.'

అనే దానివల్ల ఈ విషయం తెలుస్తున్నది.

ఇది ఉత్తమమైన వ్రతం. దీనికొక పద్ధతివుంది. షష్ఠినాడు తెల్లనువ్వుల పిండితో నలుగుపెట్టుకుని స్నానంచేసి, సూర్యుణ్ణి ఆరాధించాలి. అతిథులకూ, బంధుమిత్రులకూ భోజనంపెట్టి తాను తైలరహితంగా భుజించాలి. ఆ రాత్రి ఉపవాసం ఉండాలి. సప్తమినాడు చీకటితోనే లేచి కాల్యకృత్యాలు తీర్చుకొని లోహ ప్రమిదలో దీపంపెట్టి, దాన్ని తలపై ఉంచుకొని నది దగ్గరికిగాని, సరస్తీరానికిగాని వెళ్ళాలి. తర్వాత ఆ దీపపు ప్రమిదను నీటిలో విడిచిపెట్టి, ప్రభాతానికి ముందుగానే స్నానం చెయ్యాలి. ఇంటికివచ్చి, సూర్యవిగ్రహాన్ని రథంలోవుంచి పూజించి నానావిధ భక్ష్యాలనూ, ఫలాలనూ నైవేద్యం పెట్టాలి. నాటిరాత్రి జాగరం చేసి, మర్నాడు — అంటే అష్టమినాడు స్నానానంతరం బ్రాహ్మణులకు దానధర్మాలు చేసి, సూర్యరథాన్ని రక్తవస్త్రాలతో సహా గురువుకు దానమియ్యాలి. ఇలా చేస్తే సూర్యదేవుని అనుగ్రహంవల్ల కుమారుడు మహాతేజస్వియై సమస్త భోగాలనూ అనుభవించి ఉత్తమగతిని పొందుతాడు.

పయిరీతిగా ఇప్పుడు సప్తమీ వ్రతాన్ని జరుపుతున్నట్లు కానరాదు. కాని, రథసప్తమీ రోజున ఉదయాన్నే తలపైని జిల్లేడాకూ, దానిమీద రేగుపండూ పెట్టుకొని స్నానంచేస్తారు. తులసికోట దగ్గర పిడకలతో తంపిలో పాలతోనే బియ్యాన్ని ఉడికించి పాయసంచేసి, పుల్లలతో రథాన్నిచేసి అందు సూర్యుణ్ణి పూజించి ఆ పాయసం నైవేద్యంపెట్టి, దాన్ని తలో కాస్త ఆరగిస్తారు. సూర్యదేవుడికి దంతాలు — దక్షాధ్వర సమయంలో ఊడిపోయినందున, పాయసం, పళ్ళూ తప్ప మరేమీ నైవేద్యం పెట్టరు. జిల్లేడాకుపై రేగుపండు పెట్టి తలమీద వుంచుకొని స్నానం చెయ్యడం దీపపు ప్రమిదకు ఉపలక్షకం కావచ్చు.

ఉత్తరాయణం మకర సంక్రాంతితో ప్రారంభమయినా, సూర్యుడు ఉత్తర దిక్కుగా వెళ్ళడం రథసప్తమినుండే కానవస్తుంది. సూర్యునిరథం ఉత్తరదిశగా ఆ నాడే తిరుగుతుందని జనశ్రుతి. ఒకప్పుడు ఉత్తరాయణం రథసప్తమినాడే ప్రారంభమై ఉండవచ్చు.

'రథే విశ్వమయే చక్రం
కృత్వా సంవత్సరాత్మకమ్,
ఛందాం స్యశ్వాః సప్తయుక్తాః
స్వయం పర్యేతి భావయన్'.


అని సూర్యసిద్ధాంతంలో వున్నది. దీనిని బట్టి సమస్త ప్రపంచమూ ఒక రథం. దానికి సంవత్సరమనేది ఒకే చక్రం. ఆ రథానికి ఛందస్సులనే ఏడు గుర్రాలను పూన్చి సూర్యుడు వస్తున్నాడని తెలుస్తూ ఉన్నది. సంవత్సరంలో ఆరు ఋతువులు ఉంటాయి కాబట్టీన్నీ, అవి ఆవృత్తాలవుతూ వుండడం బట్టీన్నీ అది ఆరు రేకుల చక్రంగా ఊహించబడింది. సూర్యకిరణాల్లో ఏడురంగులు భాసించడం వల్ల వేర్వేరు వర్ణాలుగల ఏడశ్వములవలె అవి వర్ణించబడ్డాయి.


తిథి సప్తమి. సప్త సప్తి-అంటే ఏడు గుర్రాలు కల సూర్యదేవుని పూజ ఆనాడు చెయ్యడం, సూర్యుని పేరుతో ఉన్న అర్కపత్రాన్ని — జిల్లేడాకును — తలపై వుంచుకొని స్నానంచెయ్యడం ఉచితంగానే ఉన్నది. రథసప్తమినుంచే చలి తొలగిపోయి వేసవి ఆరంభమవుతుందని చెప్పవచ్చును.

'చలి ప్రవేశించు నాగుల చవితినాడు
మెరయు వేసవి రథసప్తమి దినమున'

అని కవి సార్వభౌముడు శ్రీనాధుడు చెప్పి ఉన్నాడు.

— బు. వేం. ర.





జరిగిన కథ

సురేఖ లాయరు రమణమూర్తిగారమ్మాయి. సురేఖ కంటె తర్వాత ఇద్దరు ఆడపిల్లలూ చూడ వచ్చటగా వుంటారు. ఆమె కంటె మూడేళ్ళు చిన్నది ఉమ. సురేఖ మాత్రం చామన చాయగా సామాన్యంగా వుంటుంది. రామకృష్ణ ఆమెకు మేనత్త కొడుకు. చిన్నప్పటి నుంచి అతని మీద ఆశలు పెంచుకున్నది సురేఖ. రుక్మిణమ్మగారు అందంగా వున్న ఉమని కోడలుగా చేసుకోవాలనుకుంటుంది. రామకృష్ణకీ ఉమనే చేసుకోవాలని వుంటుంది. అందుకు తలిదండ్రులు కూడా సమ్మతించడంతో సురేఖ చాలా బాధపడుతుంది. సురేఖకి సంబంధాలు వస్తున్నాయి పోతున్నాయి. సుజాతకి ఉద్యోగం దొరికింది. ఉమకి పెళ్ళి ఏర్పాట్లు జరిగాయి.

5

వీధిగుమ్మంలో రిక్షా దిగి చిన్న సూట్ కేసు చేత్తో పట్టుకుని లోపలికి నడిచింది సురేఖ.

రోడ్డు మీద వీధి వాకిట్లోనూ విశాలమైన పందిరి వేశారు. స్తంభాలకి పచ్చి కొబ్బరిమట్టలు చుట్టబెట్టి పందిరికి నాలుగు మూలలా మామిడాకు తోరణాలు కట్టారు.

'అక్కడ, సుబ్బమ్మగారింటి ముందు కూడ పందిరి వుంది—ఆ ఇల్లు విడిది ఇచ్చారేమో' అనుకుంటూ తల వంచుకుని నడుస్తున్న సురేఖని,

'పిన్ని వచ్చింది, అక్కయ్య వచ్చింది' అంటూ చుట్టేశారు పందిట్లో ఆడుతూ గెంతులేస్తున్న పిల్లలంతా.

'వచ్చావా—వస్తావని ప్రాణాలేగాని కాని ఇన్నాటిదాకా రాకపోయేసరికి అమ్మ మళ్ళీ టెలిగ్రాం ఇప్పించింది—ఏమ్మా. పెళ్ళివారితో సమంగా దిగాలనుకున్నావా—పోనీలే ఇవాళయినా వచ్చావు' అంటూ అక్కయ్యా వాళ్ళూ పలకరించారు.

'టెలిగ్రాం ఇచ్చారా—నేను బయలుదేరాక అందిందేమో' అంది సురేఖ ఓరోజు ముందుగానయినా వచ్చాను కాను అనుకుంటూ.

కాస్సేపటిలో పెళ్ళివారు వస్తారుట. రమణమూర్తిగారూ కొడుకులూ ఇంకా కొందరు పెద్దలూ స్టేషనుకి వెళ్ళారు—పట్టుచీర కట్టుకుని హడావిడిగా అటూ ఇటూ తిరుగుతున్నారు వరలక్ష్మమ్మగారు, 'వచ్చావా అమ్మా' అంటూ ఆప్యాయంగా పలకరించబోయింది కాని ఆవిడ మొహం మాత్రం ఏదో తప్పు చేసినట్టు వెలవెలబోతూనే వుంది.

పెళ్ళికివచ్చిన బంధువులతో ఇల్లంతా ఒకటే సందడి—ఒకరిమాట ఇంకొకరికి వినపడకుండా అంతా ఒక్కసారే గడిబిడగా మాట్లాడేస్తున్నారు.

పెరట్లోకి వెళ్ళి కాళ్ళూ మొహం కడుక్కువచ్చి తల్లిచేతిలో కాఫీగ్లాసు అందుకుంది సురేఖ.

'నీళ్ళు పోసుకుని తలా అదీ దువ్వుకో. ఆ విడిదిలో ఏర్పాట్లవీ చూసి వస్తాను' అని వెళ్ళిపోయిందావిడ — మనవరాలు వచ్చిన ఖబురు విని వంట పందిట్లోంచి వస్తూ, 'వెంకమ్మా — కాసిని వేన్నీళ్ళు తోలిపి గదిలో పెట్టు — అమ్మాయి స్నానం చేస్తుంది' అంది కామాక్షమ్మగారు— ఓపిక లేకపోయినా ఆవిడా వూరికే కూర్చోకుండా అన్నిపనుల మీద అజమాయిషీ చేస్తూ అటూ ఇటూ తిరుగుతోంది.

'అక్కా ఇలా రా' అంటూ ఊర్మిళ సురేఖ చెయ్యిపట్టుకుని ఉమ దగ్గరికి తీసుకు వెళ్ళింది.

ఆ ఉదయమే పెళ్ళికూతుర్ని చేశారు. నుదుట కళ్యాణంబొట్టు, బుగ్గని చుక్క, కాళ్ళకి పారాణి—తలంటి స్నానం చేసిన పొడి జుట్టు వదులుగా జడ అల్లుకుంది. జడలో పచ్చెడు ఎర్రగులాబీల చెండు. చెల్లెలి వంక చూస్తూ ఒక్క క్షణం అలాగే నిలబడిపోయింది సురేఖ. 'ఉమ వంటిమీద ఆ పట్టుచీరకే మరింత అందం వస్తుంది— ఆ చీరలో ఉమ మరింత అందంగా మెరిసిపోతోంది' అనుకుంది తను తెచ్చిన చీర తలుచుకుని. ఉమని పలకరించాలంటే మాత్రం నాలుక నమ్మి చేసినట్టు నోరు పెగలనట్టు అయిపోయింది— ఉమ కూడా సిగ్గుపడుతూ మాట్లాడలేదేమో అనుకుంది కాని తనే ముందుకు వచ్చి అక్కగారి చెయ్యి అందుకుంటూ 'నాకు ఏమిటి తెచ్చావా?' అని అడిగింది.

'తెచ్చాను నీకు నచ్చుతాయో నచ్చవో కాని.' అంటూ పెట్టె తెరచి అన్నీ బయట పెట్టింది.

గద్వాల్ జాకెట్టు గుడ్డలు బాగున్నాయని ఉమ మెచ్చుకుంది. ఎవరెవరికి ఏ జత ఇస్తే బాగుంటుందో ఎన్నిక చేస్తూ గాజులన్నీ చేతుల్లో పెట్టుకుంది ఊర్మిళ.

'ఇది నీకు నా ప్రెజెంటేషన్.' చీర ప్యాకెట్టు ఉమ చేతిలో పెట్టింది సురేఖ.

పర పర పైన కవరు చించి చీర పైకి తీసింది ఉమ — ఆ పిల్ల కళ్ళు తళుక్కున మెరిశాయి.

'మెనీ మెనీ థ్యాంక్స్ అక్కా —నాన్నగారూ ఓ పట్టుచీర కొన్నారనుకో — ఒరే మరి గోరంత వుంది. రేపిదే కట్టుకుంటాను— బ్లౌజు పీసుకూడ చాలా బాగుంది—' అంటూ మురిసిపోతూ చీర మడతని భుజం మీద వేసుకుని అద్దంలో చూసుకుంది. ఎలా వునా పెట్టుకుని చూసుకుని కట్టుకుంటే ఎలా వుంటుందో అని వూహించుకుంటూ సాగింది.

సురేఖ స్నానం అయినా చెయ్యకుండా ఖబుర్లలో మునిగిపోయింది — ఇంతలో పెళ్ళివారు వచ్చి విడిదిలో దిగారంటూ వార్త పట్టుకొచ్చారు సుందరం, సూర్యం.

'ఇంకా అలాగే వున్నావా — కాఫీ ఫలహా

రాలు పట్టించుకు వెళ్ళాలి— కామాక్షీ ఊర్మిళా మీరు రండి.' అంటూ వర్ధనమ్మ గారు వాళ్ళని తీసుకు వెళ్ళిపోయింది — కోడలు భారతి పసిపిల్ల తల్లి—పైగా ఆ పిల్లకి కొత్తగా వేయించిన టీకాలు పొక్కి బాధ పెడుతున్నాయి— అందుచేత ఆ పిల్ల తోటే సరిపోతోందావిడకి.

ఏదో పనిమీద వచ్చి మళ్ళీ హడావిడిగా విడిదికి వెళ్ళబోతున్న రమణమూర్తిగారు సురేఖ వచ్చిన వార్త విని పలకరించారు ఓ సారి గంభీరంగా వుండటానికి ప్రయత్నిస్తూ.

మర్నాడు ఉదయం పది గంటలకి లగ్నం— తెల్లవారకుండానే మొదలయిన సందడి నిము షాలు గడుస్తున్న కొలదీ మరీ గడిబిడగా హడావిడిగా తయారయింది— ఎవరికి వారే లొడలొడ ఏదో చెప్పేసే వాళ్ళూ — ఆ పెళ్ళి బాధ్యతంతా తమ భుజస్కంధాల మీదే మోసి భరిస్తున్నట్లూ తను క్షణం విశ్రాంతిగా నిలబడిపోతే ఎక్కడి పను లక్కడే ఆగిపోతాయేమో నన్న హడావిడితో ఇటూ అటూ తిరిగే వాళ్ళూగా వుంది ఇల్లంతా — నుదుట నయాపైసా అంత బొట్టు పెట్టుకుని కాళ్ళకి పసుపు రాసు కుని, ఒంటెడు నగలు బరువూ ఓ ప్రక్క నుంచి దిగలాగుతున్నా అవి తమ హోదా చిహ్నాలుగా తలచి సంతోషంగానూ గర్వం గానూ భరిస్తున్న ముత్తయిదువులతోనూ, కట్టుకున్న చీరకీ తొడుక్కున్న జాకెట్టుకీ మేచ్ అయిందో లేదో చూసుకుంటూ చీర కుచ్చెళ్ళు చెదిరి పోకుండా వుండి వుండి సర్దుకుంటూ ఆ సందడి కంతటికీ ఒక అలంకారంగా మెల్లిగా తిరుగులాడే అమ్మాయిలతోనూ ఒకటే కోలాహలంగా వుంది.

కామాక్షి ఆరోగ్యం ఇంకా పూర్తిగా బాగుపడలేదు—అందుకే తను మరీ హైరాన పడకుండా ఓ దగ్గర విశ్రాంతిగా కూర్చుంటోంది—

గదిలో ఓ మూల పెట్టెమీద కూర్చుని పుస్తకం చదువుకుంటున్న సురేఖ వర్ధనమ్మ గారి కంటపడింది— ఏదో పనిమీద వచ్చినా విడ అది అలాగే మరిచిపోయి 'పట్టు చీర కట్టుకో — వాళ్ళంతా వచ్చేవేళయింది.' అంది— 'సరదాలేదు లెద్దూ — ఈ చీర బాగానే వుంది.' అంది సురేఖ లేతగులాబీ పువ్వుల పుల్‌వాయిలు చీర వంక చూసు కుంటూ.

వర్ధనమ్మగారు మరేమీ చెప్పలేక పోయింది. ఉన్నట్టుండి ఆవిడ కళ్ళు రెండూ చెమ్మగిల్లి గొంతులో చెప్పలేని బాధ సుళ్ళు తిరుగుతూంటే, తనలోని బలహీనత ఎవరికంటా పడరాదన్నట్లు ఓ ప్రక్కకి వెళ్ళి గబగబ కళ్ళు తుడి చేసుకుంది.

'ఏవమ్మా—రవికలగుడ్డలు తెస్తానని ఇక్కడే వుండిపోయావు.' అంటూ మరో ముత్తైదువ లోపలికి రావటంతో మాట్లాడకుండా పెట్టె తెరిచి రవికలు గుడ్డలు తీసుకుని మళ్ళీ తాళం వేసే సింది. ఈవిడ పరిస్థితిని అర్థం చేసుకో గలిగిన ఆవిడ ఓ నిట్టూర్పు విడిచి బయ టకు వెళ్ళిపోయింది.

తను అలా అంటే ముట్టనట్లు ముభా వంగా వుండిపోవటం తల్లికి బాధ అని పించటమే కాక నలుగురి విమర్శకి కూడ



గురి అవుతాననే భయంతో తల్లి వెనకే సురేఖకూడ నడిచింది.

ముహూర్తం అయిపోయింది. వచ్చిన వాళ్ళందరికీ ఊర్మిళా కామాక్షీ బొట్టు పెట్టి గంధంరాసి తాంబూలాలు ఇస్తున్నారు. కామాక్షికూతురు ఆరేళ్ళ పిల్ల పన్నీరుబుడ్డి తీసుకుని ఉద్రేకంగా జల్లేస్తోంది 'ఇంక చాలమ్మా చాలు' అని అవతలివాళ్ళు చేతులు అడ్డంపెట్టుకుని బతిమాలుతున్నా వినకుండా 'పన్నీరు చాలు కాని అందరికీ బొట్టుపెట్టు' అంటూ కుంకంభరిణ దాని చేతికిచ్చి తాంబూలం పళ్ళెం పుచ్చుకుంది ఊర్మిళ — వచ్చిన వాళ్ళు చాలామంది ఉండటంచేత అక్కగారి ఒక్కతివల్లా కావడం లేదసలు— ఆ పిల్ల ఎటునుంచి మొదలుపెట్టుకు రావాలా అన్నట్లు ఒక్కక్షణం పాలుగు వేపులా చక్రాల్లా కళ్ళుతిప్పి చూసింది— చివరికి, దోసెడు నెమళ్ళు జరీలంచు పట్టుచీర కట్టుకుని, మెడలో అరువరసల పలకసర్లు, ఓ చేతికి పది బంగారుగాజులు మరో చేతికి స్ప్రేర్ వాచీ పెట్టుకుని, రింగుపెట్టి సిగ చుట్టుకుని తనకి దగ్గరగా వున్నావిడ మొహాన్ని మెత్తేసింది రెండు వేళ్ళతోనూ తీసిన వచ్చెడు కుంకాన్ని. ఉద్వేగంగా పెళ్ళి తంతు చూస్తూ కూర్చున్న ఆ పూర్వ సువాసిని అమాంతం పులిక్కిపడి కెవ్వుమనబోయి మళ్ళీ తమాయించుకుంది కాని చుట్టూవున్న నలుగురూ ఆ పిల్లని చివాట్లుపెట్టి, అభమూ శుభమూ తెలియని పసిదాని చేతిలో కుంకంభరిణ పెట్టిన పెద్దవాళ్ళకికూడ నాలుగు అక్షింతలు వేశారు.

ఏమీ పట్టించుకోకుండా తను అలా కూర్చుండిపోతే బాగుండదని సురేఖ లేచి వచ్చింది. ఆ అమ్మాయి చేతిలోంచి తాంబూలం అందుకుంటున్న ప్రతి ముత్తయిదువా, 'అయ్యో, పాపం, నువ్వా!' అన్నట్లు కళ్ళల్లో గంపెడు సానుభూతి నింపుకుని చూడటం తను రెండడుగులు అటు వెళ్ళగానే,

'పెద్దకూతురికి చెయ్యకుండా చిన్నదానికి చెయ్యటం వర్ధనమ్మగారికీ బాధగానే వుంది — ఇందాకా ఆవిడ కళ్ళంట నీళ్ళు పెట్టుకుంటూంటే చూశాను.' అని ఒకరు—

'అయినా కొస్త చాయ తక్కువన్నమాటేగాని ఈ పిల్లా బాగనే వుంటుంది మరి.' అని ఇంకొకరు—

'రుక్మిణమ్మ అయినా కొస్త మంచి చెడ్డా ఆలోచించాల్సింది— ఈ పిల్లనే చేసుకుంటే ఎంత లక్షణంగా వుండేది' అని మరోకరూ ఇలా గుసగుసలు పోవటం స్పష్టంగా సురేఖ చెవుల్లో పడటంతో ఆ అమ్మాయివంటినిండా తేళ్ళూ జెర్రులూ పాకినట్లయింది. అక్కడ ఒక్కక్షణంకూడ నిలవబుద్ధి కాలేదు.



'ప్రపంచంలో అంతా అప్సరసలే వుండరు. నేను కురూపిని కుంటిదాన్ని కాదు- నాలో ఎలాంటి లోపం లేదు— ఇంక నేనెందుకు సిగ్గుపడాలి' అని అదివరకు ఎన్నోసార్లు తనని సమాధానపరుచుకుని, 'నాకేం తక్కువ' అనే ఆత్మగౌరవంతో నిటారుగా నిలబడాలని నిశ్చయించుకుంది.

కాని, ఇవాళ వాళ్ళ మాటలవల్ల గాయపడిన హృదయం 'భగవంతుడా, నన్నెందుకు ఓ సౌందర్యరాశిలా సృష్టించలేదు— నీకు నేనేం అపకారం చేశాను— నలుగురిలో నన్నిలా అవమానాలపాలు చేసి నువ్వు వినోదం చూస్తూ కూర్చుంటావా' అంటూ కనిపించకుండా దాక్కున్న దేవుణ్ణి వెతికి పట్టుకుని కసితీరా నిలదీసి అడగాలనిపించింది.

'ఛ నేనసలు ఈ పెళ్ళికి రాకుండా వుండాల్సింది— వాళ్ళు ఏమనుకున్నా నా చెవుల బడేవి కావు' అనుకుంటూ గదిలోకి వెళ్ళిపోయి అక్కడ పసిపిల్లని బుజంమీద వేసుకుని నిద్ర పుచ్చుతున్న వదినగారితో... నువ్వెళ్ళి అక్కడ పనేదో చూడు— నేను పాపని నిద్ర పుచ్చుతాను' అని తీసుకుంది.

కాస్సేపటి తరవాత వివాహపు తంతూ అంతా ముగిసింది— భోజనాలు హడావిడికూడ అయిపోయింది.

సాయంకాలం రిసెప్షన్ సమయంలో ఉమామహేశ్వరంగారి తమ్ముడు కూతురు మద్రాసులో కొన్నాళ్ళు భరతనాట్యం నేర్చుకుందిట. ఆ పిల్ల ప్రోగ్రాం ఏర్పాటు చేశారు.

బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటూ లేచి జడ వేసుకుంది ఉమ- స్నానానికి వెళ్ళబోతూంటే అప్పుడే ఫుల్‌సూటులో ముస్తాబయి వచ్చిన రామకృష్ణ,

'నేను హైదరాబాదునుంచి తెచ్చిన చీర కట్టుకో' అన్నాడు ప్రత్యేకం ఆ విషయం చెప్పటానికే వచ్చినట్లు.

అతను కోరిన విధంగానే ముస్తాబయిన ఉమ బయటికి రావటానికి సిగ్గుపడుతున్న దానిలా గదిలోనే కూర్చుండిపోయింది— ఇంట్లో అంతా ఫలహారాలుచేసే వాళ్ళూ కాఫీలు తాగేవాళ్ళూగా సవరి గొడవలో వాళ్ళున్నారు.

అటూ ఇటూ చూసి ఎక్కడా కనిపించక తలుపు కొద్దిగా తెరిచి చూచి 'అమ్మ

దొంగ ఇక్కడున్నావా' అంటూ లోపలికి వచ్చాడు—ఉమ బెదురు చూపులు చూస్తూ ఏదో అనబోతూంటే ఆమెని మాట్లాడ నివ్వకుండానే కొంగుపట్టి గబుక్కున దగ్గిరికి లాక్కుని చటుక్కున పెదవులమీద ముద్దుపెట్టేసుకున్నాడు — ఆ కౌగిలిలో ఉక్కిరి బిక్కిరి అయిపోతున్న ఉమ 'అక్కయ్య' అంది ఇబ్బందిగా.

అప్పుడు అతని దృష్టిని గది నాలుగు మూలలా ప్రసరింప జేశాడు—ఓ ప్రక్కగా వున్న మంచం మీద అడ్డదిడ్డంగా పడేసిన పరుపు చుట్టల మధ్య ఎలాగో కాస్త చోటు చేసుకుని ముడిచి పెట్టుకుని పడుకుని పుస్తకం చదువుకుంటున్న సురేఖని ముందుగా చూడనందుకు సిగ్గుపడిపోతూ గబుక్కున అవతలకి వెళ్ళిపోయాడు—

సురేఖా, ఉమా ఎవరికి వారే తప్పు చేశాం అన్న భావంతో ముడుచుకుపోయి ఆ పూటకి ఒకరి నొకరు పలకరించుకోటానికి కూడ ధైర్యం లేనట్లు తప్పించుకు తిరిగారు.

మర్నాడు ఎంతమంది చెప్పినా వినకుండా 'శలవలేదు, వెళ్ళిపోవాలి.' అంటూ ప్రయాణం అయింది సురేఖ.

అత్తయ్యా బావా మరో మూడు రోజులుండి అప్పుడు ఏకంగా పెళ్ళికూతుర్ని గృహ ప్రవేశానికి తీసుకు వెళ్తారుట— ఆ మూడు రోజులైనా సరదాగా వుండమని అందరూ చెప్పారు.

'నాకేం సరదా, ఇక్కడుంటే నిప్పుల మీద వున్నట్లే వుంటుంది నా మనస్సుకి అని వీళ్ళకి తట్టదా — అయినా ఈ కాంప్లెక్సు నాలో పెరగనివ్వకూడదు—ఏ పని లేకపోతే ఆలోచనలు మరీ వుక్కిరి బిక్కిరి చేస్తాయి— వాటినుంచి పారిపోవటానికయినా క్షణం తీరికలేని పని కల్పించుకోవాలి.' అనుకున్న సురేఖ శలవ కాన్సిలు చేసుకుని మర్నాడే కాలేజికి వెళ్ళిపోవాలనే మరో నిర్ణయానికి కూడ వచ్చింది.

* * *

ఆదివారంనాడు తీరుబడిగా తలంటి నీళ్ళు పోసుకుని, మధ్యాహ్నం కాస్త ఆలస్యంగా భోజనం చేసి భుక్తాయాసంతో మంచాల మీద వాలి ఖబుర్లు చెప్పుకుంటూనే నిద్రలో పడిపోయారు సురేఖా, శ్యామలా.

తలుపు మీద మెల్లిగా తట్టుతున్న శబ్దానికి ముందుగా సురేఖకే మెళుకువ వచ్చింది. కళ్ళు నులుముకుంటూ టేబిలు మీద టైంపీసు కేసి చూసింది—నాలుగవుతోంది—

'వస్తున్నా.' అంటూ లేచి, జుట్టు వెనక్కు తీసుకుని గట్టిగా ముడివేసుకుంటూ వెళ్ళి తలుపు తెరిచింది — నరసమ్మ ప్రక్కన మరో ఆవిడ నిలబడి వుంది.

'మీ కోసమేనమ్మా.' అని ఆ వ్యక్తిని చూపించి తన పని అయిపోయింది అన్నట్లు వెళ్ళిపోయింది నరసమ్మ.

ఆవిడెవరో సురేఖకి గుర్తు రావటం లేదు—అయినా తన కోసం వచ్చిన మనిషిని అలా బయటే నిలబెట్టి పేరూ వూరూ అడగటం భావ్యం కాదనిపించి 'రండి,'

అంటూ తలుపులు బార్లా తెరిచింది.

'నన్ను గుర్తుపట్టలేదు కదూ—మర్చి పోయావా మీ రంగమ్మత్తని.' ఇంతేనా నీ అభిమానం అన్నట్లు సురేఖ కళ్లలోకి చూసింది కుర్చీలో కూలబడుతూ.

'ఆఁ ఆఁ ఇప్పుడు జ్ఞాపకం వచ్చింది—చాలా రోజులయిపోయిందికదూ చూసి—ఈ వూళ్లో వుంటున్నారా?' అంది సురేఖ.

'ఆ—ఎనిమిది నెల్లయింది అబ్బాయికి ఇక్కడికి ట్రాన్స్ఫరయి—మీ మామయ్య పోయి అయిదేళ్లయింది— అప్పటికే అబ్బాయికి బొంబాయిలో వుద్యోగం—నేను అక్కడే వుండిపోయాను—చాలారోజులయి మనవేపు లకే వెళ్లలేదు — మొన్న తప్పనిసరిగా మావూరు వెళ్లాల్సి వచ్చింది—ఆపల్లెటూరిలో ఆ ఇల్లు బాగులూ దిబ్బా లేక పూర్తిగా కూలిపోయేలా వుంది. ఏముంది. అయిన వాళ్లు దగ్గరుండి చూసుకోకపోతే అలాగే వుంటాయి—ఆ పొలం మీదయినా రైతులు సరిగ్గా ఇచ్చేవాటం లేదు—ఏకంగా అవన్నీ అమ్మిపారేసి ఇక్కడ ఇల్లేదయినా కొనుక్కుంటే బాగుండునని పించింది. ఆ విషయాలన్నీ చూసుకోటానికే వెళ్లాను—అంతదూరం ఎలాగూ వెళ్లానుకదా అని మనవూరుకూడా వెళ్లి నాలుగు రోజులున్నాను—రుక్మిణి కొడుక్కి ఉమని చేసుకుందిటగా—ఏమిటో ఎవరికెవరు రాసిపెట్టి వున్నారో తెలియదు—ఆ అప్పుడే తెలిసింది నువ్విక్కడున్నట్లు.' పాఠం అప్పచెప్పినట్లు ఆవిడ మాట్లాడేస్తూంటే మౌనంగా వింటూ కూర్చోటం తప్ప ఆవిడ ధోరణికి అడ్డుపడే ప్రయత్నం చెయ్యలేదు సురేఖ. ఆవిడ చెప్పటం అయిపోయాకకూడ ఏం మాట్లాడాలో తెలియలేదు ఆ అమ్మాయికి—ఇంతలో శ్యామల లేవటంతో,

'మాఫాదర్సు కజిన్' అని ఆ అమ్మాయికి

'ఈవిడ శ్యామల—సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటులో పని చేస్తోంది.' అని ఆవిడకి చెప్పింది.

'మనవాళ్లేనా — ' అని గబుక్కున అడిగేయబోయి మళ్లీ బాగుండదనిపించి వూరుకుని—ఏదో అడగబోయి మానేసి నట్లుండకుండా' మీరిద్దరూ అన్నమాట ఈగదిలో—హాస్టల్ సౌకర్యంగానే వున్నట్లుందిలే.' అంది రంగమ్మ—ఉంది అన్నట్లు తలవూగించి, 'అక్కడ నరసమ్మ వుందేమో

సురేఖాపరిణయం

—అందరికీ కాఫీలు చెప్పేద్దూ' అంది సురేఖ.

'అలాగే' అని టవలూ సోపుబాక్సు తీసుకుని గదిలోంచి వెళ్లిపోయింది శ్యామల.


'రేపు శలవేనా మీకు' అంది రంగమ్మ.

'శలవే'

'ఇప్పుడు నాతో వచ్చేసెయి — రేపు సాయంకాలమో ఎల్లుండి పొద్దుటో మళ్లీ ఇక్కడికి వచ్చేద్దువుగాని. రెండురోజులుండా లంటే ముందుగా చెప్పాలేమో చెప్పు'—

'అబ్బే—ఎందుకు—ఇంకెప్పుడను చెప్పండి—ఈసారెప్పుడయినా వస్తాను' మొహమ్మాటపడింది సురేఖ.

'ఒక్కరోజు వుండటానికి అంత బిడియపడి పోతున్నావేమిటే — వేనేం పరాయిదాన్నా—మీ రుక్మిణత్తయ్య ఎలాంటిదో నేనూ అలాంటిదాన్నే — అప్పటికి మీ కింకా చిన్నతనం— బాగా గుర్తులేదోమో - ప్రతిఏడూ పుట్టింటికి వచ్చినట్లు మీ ఇంటికివచ్చి పదిరోజులైనా పిన్ని బాబాయి దగ్గరవుండి వెళ్తేకాని తోచేది కాదు—నాకు అదీ పుట్టిల్లే అనిపించేది—ఓ వేలుకి ఓ వేలు ఎడం అన్నమాట ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నాం కాని, ఆ రోజుల్లో అంతా ఒక్క తల్లికడుపున పుట్టినవాళ్లల్లాగే వుండేవాళ్లం—అదిగో మీ మామయ్యకి వుద్యోగంవచ్చి ఢిల్లీ భోపాలు అంటూ వెళ్లిపోయి బంధువులందరికీ దూరంఅయిపోయాం — నీ చిన్నప్పుడే అనుకున్నాను సంబంధం కలుపుకోవాలని — సరేలే అన్నీ అలా జరగవలసి వున్నాయి...' మొహంనిండా విచారం పులుముకుని దీర్ఘంగా నిట్టూర్చింది—కొంచెంసేపటి తరువాత ఇంకేదో చెప్పబోయి బయట ఎవరో వస్తున్న అలికిడి అయి వూరుకుంది.



తడిమొహం తుడుచుకుంటూ శ్యామల ఆ వెనకే కాఫీట్రేతో నరసమ్మా లోపలికి వచ్చారు—ఆవిడ మాట్లాడుతూంటే వినటానికే భయంగా వున్నట్లు బితుకు బితుకుమంటూ కూర్చున్న సురేఖకి ప్రాణం లేచి వచ్చినట్లయింది.

కాఫీ తాగ్గానే మరోసారి హెచ్చరించింది రంగమ్మ సురేఖని త్వరగా తయారవమని.

'ఈ గండం ఎలాగో తప్పించు బాబూ, నీకు పుణ్యంవుంటుంది' అన్నట్లు చూసింది సురేఖ శ్యామలవంక.

'ఇప్పుడు తీసుకెడతానంటారా — మేం సరదాగా సినిమాకి వెళ్దాం అనుకున్నామే' అంది శ్యామల అద్దంలో చూసుకుని పాపిడి తీసుకుంటూ.

'ఆ—సినీమాలకేం భాగ్యం — ఎప్పుడంటే అప్పుడే చూడొచ్చు— నేను వూరినుంచి వచ్చి రెండురోజులయింది. అప్పట్నించి ఎప్పుడెప్పుడు వద్దామా అని ప్రాణం ఇదయిపోయాను. అనుకోకుండా రెండురోజులు శలవలుకూడ కలిసివచ్చాయి — అసలు నిన్న సాయంకాలమే వచ్చి తీసుకెళ్లవల్సింది' అందావిడ.

'నీ మొహం—నీకూ ఆ చచ్చు సినీమా వంక తప్పితే మరేమీ దొరకలేదా—నా ఖర్మ' అన్నట్లు శ్యామల వంక చూసిందే కాని అంతకన్న బలమైన కారణం ఏం చెప్దామా అని తనే తికమక పడిపోతోంది సురేఖ.

'ఛ—అబద్ధాలాడటంకూడ చేతకాదు.' అని విసుక్కున్నదికూడ లోలోపలే.

చివరికెలాగో, 'సరే—ఈరాత్రి భోజనం చేసి వచ్చేస్తాను—మీరేం అనుకోకండి—రేపు కొంతమంది స్టూడెంట్సు వస్తామన్నారు పాఠాలు చెప్పించుకోటానికి...' అని ఆవిడ్ని అంగీకరింపజేసింది.

(ఇంకా ఉంది)



ప్రతిబింబాలు

గన్నిశెట్టి వెంకటేశ్వరరావు

అందరిలానే అచ్యుత రామయ్యగారూ మృత్యుదేవతముందు ఓటమి నంగీకరించక తప్పలేదు. నెలరోజులపాటు అహోరాత్రాలు మృత్యువుతో హోరాహోరి పోరాడిన ఆ వృద్ధమూర్తి మరణించి, అప్పుడే పది హేడు రోజులు గడచినై. ఆయన అర్థబలం, అంగబలం, - అపారమైన కీర్తి ప్రతిష్ఠలు, డాబు దర్పాలు, ఇవేవీ ఆయన్ను ఆదుకోలేకపోయినై పాపం!

ఆయన అంతస్తుకు తగిన విధంగా చాలా భారీయెత్తున కర్మకాండలు జరిపించి, 'తాతకు తగ్గ మనుమడు' అని నలుగురి ప్రశంసల నందుకోగలిగాడు హరిబాబు. అచ్యుతరామయ్యగారి పవిత్రాత్మ శాంతించి వుంటుందన్న భావనతో, బంధువర్గమంతా తృప్తిపడి వెళ్ళిపోయాక, మేడమీద గదిలో ఒంటరిగా కూర్చుని జమా ఖర్చులు సరి చూచుకొంటున్న హరిబాబు దగ్గరకు వచ్చి, సన్నగా పొడిదగ్గు దగ్గాడు, అచ్యుత రామయ్యగారి ఆంతరంగిక కార్యదర్శి, ఆస్తిపాస్తుల అజమాయిషీ చూచే గుమాస్తా అయిన కుటుంబరావుగారు, తన రాక నాతడు గుర్తించటం కోసం.

'కూర్చోండి కుటుంబరావుగారూ.' అన్న హరిబాబు గొంతుకలో అచ్యుత రామయ్యగారు ధ్వనించటముతో కుటుంబరావు మేను పులకించింది. అదేరూపం. అదే దర్జా. అదే కంఠం! అంతా ఆయన ప్రతిబింబమే! తృప్తిగా నిట్టూర్చి ఎదురుగా వున్న పేము కుర్చీలో కూర్చున్నాడా ముసలి గుమాస్తా.

కొంతసేపు కుటుంబ వ్యవహారాలు, లావాదేవీలు పరిశీలించారిద్దరూ. కొత్త యజమానికి అవసరమైన వివరాలన్నీ తెలియపర్చి వెళ్ళబోయేముందు, కాస్త తటపటాయిస్తున్న కుటుంబరావును చూచి 'ఇంకేమయినావుంటే రేపు చూద్దాం మీరు వెళ్ళిరండి, ప్రొద్దు పోతోంది.' అన్నాడు హరిబాబు. ఫైళ్ళు బీరువాలో వుంచి తాళంవేస్తూ,

'రేపు సాయంత్రము మన మామిడి తోటవేపు వెళ్ళొద్దామా బాబూ?' అన్న కుటుంబరావు ప్రశ్నకు, 'ఎందుకు?' అని ఎదురుప్రశ్న వేయకుండా. 'అలాగే' అన్నాడు హరిబాబు.

'ఈ తోట, ఈ కోనేరు అంటే మీ నాన్నగారికి పంచప్రాణాలు బాబూ! శేఖరంగారు గ్రామంలో వుంటే పగలంతా దాదాపు యిక్కడే గడిపేవారు!' అన్నాడు

ప్రతిబింబాలు

కుటుంబరావు కోనేటిగట్టున కూర్చొని చూస్తూ; ఆ రెండవరోజు సాయంత్రం.

'నాన్నగారికా!' కొంచెము ఆశ్చర్యముగానే అన్నాడు హరిబాబు. కుటుంబరావుగారు ఈమధ్య ఏది మాట్లాడినా, అచ్యుత రామయ్యగారి మంచిచెడ్డలు గురించీ, ఆయన అభిరుచుల గురించేగాని, తనతండ్రి విషయం ఎత్తటం వినలేదతను. ఒక్క కుటుంబ రావేకాదు. ఈమధ్య తనతో ఎవరు మాట్లాడినా అచ్యుతరామయ్యగారి గురించే! అలాంటి దిప్పుడు అకస్మాత్తుగా ఏనాడో తనకు ఊహ తెలియని రోజులలో గతించిన తన తండ్రి చంద్రశేఖరంగారి ప్రస్తావన రావటం కొంచెము ఆశ్చర్యముగానే వుంది హరి బాబుకు కాని 'అలాగా' అని మాత్రమే అనగలిగాడు.

కొన్నిక్షణాలు మౌనంగానే గడచి పోయినై. కుటుంబరావుగారు దేన్ని గురించో తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. కొద్దిగా సంశయం, ఆందోళన ఆయన ముఖంలో తెరలు తెరలుగా తొంగి చూస్తున్నై. ఏదో చెప్పాలన్న ఆదుర్దా, చెప్పడానికి సందేహం!

హరిబాబు స్మృతిపథంలోనికి ఆయన బాల్యం తొంగి చూచింది. తనకు ఊహ తెలిసిన దగ్గరనుండి తనయింట్లో తనకు కనుపించినదల్లా తాతగారు మాత్రమే! ఆయనగారే తనకు తల్లీ, తండ్రి, తాత అన్నీ. తనతండ్రి రూపాన్ని ఫోటోలోనైనా చూడగలిగేవాడు కాని, తనతల్లి ప్రతి రూపంకూడా తానెరుగడు. ఆ భవనంలో - అక్కడ పుట్టినవారివీ, మెట్టినవారివీ, చిన్నా—పెద్దా; అందరి ఫోటోలు వున్నై. జీవించివున్నవాళ్ళవీ, చనిపోయిన వాళ్ళవీ కూడా. కాని, తనకి జన్మనిచ్చినతల్లి రూపమే కరువైపోయింది. అది తనకు చాలా బాధగానే వుండేది. చిన్నతనంలో కూడా తాతగారిని అనేక సార్లు కదిపి చూచాడు. 'మాఅమ్మ ఫోటో ఎందుకులేదు తాతా?' అని. 'ఎందుకనో తీయించటము పడ లేదురా!' అని కొన్నిసార్లు, అమె తీయించు కోడానికి ఒప్పుకోలేదని కొన్నిసార్లు చెప్పే వాడాయన.

ఎవరున్నా లేకపోయినా, తాతగారి మూలంగా ఆలోటు కనుపించ లేదింతవరకు. తనకేలోటూ రాకుండా ఆయన నీడలో పెరిగి పెద్దవాడయ్యాడింత కాలం. ఇప్పుడానీడ తొలగిపోయింది. తను పాతికేళ్ళ వాడవు తున్నా, ఎందుకనో, ఆయన లేకుండా ఎలా? అన్నభావం తనలో మెదిలి, తన అసహాయతను, అశక్తతను స్ఫురింజేస్తోంది. అది ఒక రకమైన భీతిని కల్పించుతోంది. కళ్ళు చెమ్మగిలినై; ఈ భావం రావటముతో హరి బాబుకు.

ఐతే ఈ విషయం కుటుంబరావు గ్రహిం చాడనుకోలేదతను 'బాబూ!' అని కుటుంబ రావుగారు పలకరించటముతో త్రుళ్ళిపడి కొనగోటితో కనుకొలుకులనుండి జారటానికి ప్రయత్నిస్తున్న అశ్రుబిందువులను తుడి చేశాడు. కుటుంబరావుకూడా మరో నిమి షమువరకు నిశ్శబ్దముగా వుండి పోయాడు.

'తాతగారు అన్ని విషయాల్లోను న్యాయం గాను, ధర్మచ్యుతి లేకుండానే ప్రవర్తించే వారు, కాని...ఒక్క విషయంలోనే ఆయన సరైన మార్గంలో ఆలోచించలేక పోయా రేమోననిపించేది బాబూ!' ఈ మాటలన డానికి ఆయన ఎంత బాధపడుతూ అంటు న్నాడో వినేవాళ్ళకు తేలికగా అర్థమవు తుంది.

హరిబాబు చకితుడయ్యాడు—'కుటుంబ రావుగారూ!' చాలా తగ్గు స్వరంలో అన్నాడు హరిబాబు. ఆయన మొహంలోనికి చూస్తూ 'ఏమిటి మీరంటున్నది?'

'అవును చినబాబూ!' గొంతు సర్దుకొని మాట్లాడుతున్నాడు కుటుంబరావు. 'ఆయన అందరి విషయంలోను న్యాయం చేయటానికే ప్రయత్నించేవారు. ఒక మీ అమ్మగారి విషయంలోనే అన్యాయం జరి గింది.' కళ్ళొత్తుకొన్నాడు కుటుంబరావు గారు. హరిబాబు దిగ్భ్రాంతి చెందాడు. కుటుంబరావుగారి ధోరణి అతనికేమీ అర్థం కాలేదు.

ఈ రోజు — ఏ అవసరం లేకుండానే తనను తోటలోనికి తీసుకరావటం — ఈ కోనేటి గట్టున కూర్చుండ బెట్టి, తనకు ఊహ రాకముందే గతించిన తల్లిదండ్రుల ప్రస్తావన తేవటం, అందులోను తన తల్లికి ఏదో అన్యాయం జరిగినట్లు ధ్వనించటం— ఇదంతా ఏదో తుఫాను రాబోయే ముందర వాతావరణంలా అనిపిస్తోంది హరిబాబుకు. అయినా చాలా నిబ్బరం కలవాడు కాబట్టి, పెద్దగా చలించనట్లు కనుపించాడతను చూచేవాళ్ళకు. 'సాక్షాత్తు ఆ తాతగారికి ప్రతిరూపమే!' అని కుటుంబరావుగారను కోవటానికిదే కారణం. ఎన్ని తుఫాను లొచ్చినా, మిన్నువిరిగి మీద పడుతున్నా వీసమెత్తయినా చలించటం అచ్యుతరామయ్యా గారి జాతకంలో లేదు.



'మా అమ్మగారికి జరిగిన అన్యాయ మేమిటి కుటుంబరావుగారూ!' తన దిగ్భ్రమ నుండి తేరుకుని చాలా తాపీగానే అడిగాడు హరిబాబు.

'ఈ విషయం మీకు ఎన్నటికీ తెలియకుండా వుండాలన్నదే తాతగారి అభిమతం. కాని... ఇది దాచడం యిహ నా వల్లకాదు బాబూ!' ఆయన కంఠము వణికింది. రెండు క్షణాలు తొట్రుపాటు తర్వాత కథ మొదలుపెట్ట గలిగాడు కుటుంబరావు.

తన జీవితానికి సంబంధించి, ఓ విచిత్ర కథ వుంటుందని గాని, ఏదో నవలలాగ, సినిమాలోలాగ, తను వినవలసి వస్తుందని గాని ఏనాడూ ఊహించి వుండని హరిబాబు చాలా ఆసక్తితో తన కథ వింటున్నాడా సాయంసంధ్యలో కోనేటి గట్టున కూర్చొని.

అచ్యుతరామయ్యగారు ఆ చుట్టుప్రక్కల పది గ్రామాలలో మంచి పలుకుబడి గలిగిన మోతుబరి ఆసామీ. తెల్లవాడి పరిపాలనలో సైతం జిల్లాకలెక్టరు లాంటి ప్రభుత్వోద్యోగులు కూడా ఆయనకు తమతోపాటు కుర్చీ యిచ్చి కూర్చుండ బెట్టేవారు. డబ్బుతోపాటు అపారమైన కీర్తి ప్రతిష్ఠలార్జించా డాయన రకరకాల వ్యాపారాలతో, వ్యాపకాలతో.

ఆయనకు చంద్రశేఖరంగాకొక్కడే సంతానం. చంద్రశేఖరాన్ని తనకంటే గొప్ప వాణ్ణి చేయాలని — తండ్రిని మించిన తనయుడనిపించాలని రేయింబవళ్ళు తపించి పోయేవాడా తండ్రి. అందుకే కొడుకుని పట్నం పంపించారు అచ్యుత రామయ్యగారు, 'లా' చదవటంకోసం. లాయరైతే లక్ష్మీ సరస్వతులింట్లో తాండవిస్తాయన్న ఆశ పాపం ఆయనగారికి!

కథలోని పాత్రలను తన యిష్టప్రకారం నడిపించుకుంటూ పోతూన్న రచయిత హఠాత్తుగా అవి ఎదురుతిరిగి తమ స్వరూపాల్ని మార్చుకుంటే ఆ రచయిత స్థితి ఎలా వుంటుందో ఊహించి చూడండి.

కొండంత ఆశగా తనూహిస్తున్న కొడుకు తను కట్టుకొంటున్న కోటగోడలు కూలదోస్తే ఏ తండ్రయినా ఎలా సహించ గలడు ?

ఎంతో బుద్ధిమంతుడని తను మురిసి పోతున్న చంద్రశేఖరం, 'స్వాతంత్ర్యము నా జన్మహక్కు' 'బానిస చదువులు నా కక్కర లేదు.' అని కాలేజీవదలి ఖద్దరు టోపీతో బజార్న పడేసరికి, కడుపు తరుక్కుపోయింది అచ్యుత రామయ్యగారికి. కొడుకును అదుపులో పెట్టడం చాతకాక, తన అహం చంపుకోలేక, తన ఆశలు అడియాసలయిన వన్న ఉక్రోషము పట్టలేక, దారం తెగే వరకూ లాగిన అచ్యుతరామయ్య చివరకు కొడుకుని దూరం చేసుకున్నాడు పాపం!

తల్లిదండ్రుల్నీ, తన అంతస్తునీ, తృణప్రాయంగా వదలి వేసి కూలీ గుడిసెల మధ్య కాపురం పెట్టాడు చంద్రశేఖరం. ఒక సామాన్య కాంగ్రెసు కార్యకర్తగా, ప్రయివేటు బడిపంతులుగా బ్రతుకుతున్న అతన్నిచూచి ఏమీచేయలేక, బండికి కట్టిన పోట్లగిత్త తప్పించుకుని పారిపోతుంటే, పరిగెత్తలేక అలసిపోయి నిలబడిపోయిన బక్కరైతులా బాధపడుతున్నాడు అచ్యుత రామయ్యగారు.

అసలే రోగిష్టిగా వున్న చంద్రశేఖరం తల్లి శాంతమ్మగారు, కొడుకు దూరమైన దిగులుతో మరీ కృంగిపోయి, తనువు చాలించింది.

దీనికంతకూ కొడుకే కారణమని భావించిన అచ్యుతరామయ్య చంద్రశేఖరానికి, తల్లి కడసారి చూపు దొరకకుండా చేయడమే గాక దహన సంస్కారాలకు సైతం దరికి చేరకుండా చేసాడు కొడుకుని.

భార్య మరణంతో అచ్యుతరామయ్యగారికి కొడుకు మీద కక్ష పెరిగిందే కాని తరగ లేదు. కుటుంబరావులాంటి సన్నిహితులెంత ప్రయత్నించినా ఆయన్ని మార్చలేక పోయారు. చంద్రశేఖరం తన బ్రతుకు బాటను మార్చుకోలేదు. తండ్రి కొడుకుల జీవితాలు కలయని రైలు పట్టాలలా సాగి పోతున్నై.

సమాజంలో అత్యున్నత స్థాయి గల అచ్యుతరామయ్యగారి ఏకైక పుత్రుడు, ఒక మిల్లు కూలివాని కూతుర్ని, అందునా కులంగాని కులంలోని పిల్లను, పెళ్ళాడబోతున్నాడంటే, ఊరు నాడూ కోడై కూయకుండా ఎలా వుంటుంది?

అచ్యుతరామయ్యగారు నిప్పులు త్రొక్కిన కోతిలా మారిపోయాడు.


'ఎలాగైనా సరే, ఈ పెళ్ళి జరగ కూడదు.' అన్నాడు కుటుంబరావును పిలచి. ఆయన అభిప్రాయమదైతే కావచ్చు—కాని జరగకుండా వుండదన్న విషయం కుటుంబరావుకు బాగా తెలుసు. కాని, యజమాని సంతృప్తి కోసం శతధా ప్రయత్నించి విఫలుడై, ఓడిపోయిన సిపాయిలా ఆయన ముందు నిలబడ్డాడు పాపం కుటుంబరావు.

మరోసారి ప్రత్యర్థి ఆటను కట్టించలేక పిచ్చెత్తిపోయిన అచ్యుతరామయ్యగారు 'పెళ్ళి గాదు వాడి శ్రాద్ధం.' అని శుభలేఖ చింపి పొయ్యిలో పారవేశాడు.

జీవితంలో మనం కావాలనుకొన్న మంచి జరక్క పోవచ్చుగాని చెడు కోరుకుంటే అతి త్వరగా జరిపోతూంటూందొక్కొసారి మతిలో యింతుంటే, గతిలో అంత.'

దైవప్రార్థన జనగణమన రాగంలో పెట్టుమన్నారీ పాడేదీ— ఇంకా మీటింగు ప్రారంభం కాక ముందే జనం లేచి పోయారు!?





కొన్ని ప్రాంతాల్లో దీనిని లక్ష్మి పురుగు అంటారు. సాధారణంగా మన ఇళ్ళల్లో బొద్దింకలు కొంత అసౌకర్యాన్ని కల్గిస్తాయి. వంటగదులు, సామానుగదులు, స్నానాల గదులు—ఇలాంటిచోట్ల వాటి ఉనికి. పగలంతా దాగి రాత్రిపూట తిరుగుతాయి. ఒక విధంగా మనకి ఉపయోగమే. మనం తిని వదలివేసిన ఆహారపుతునకల్ని తీసికొని శుభ్రపరుస్తాయి. పైగా కొన్ని పురుగుల్లాగా మనకు జబ్బుల్ని అందిస్తున్నట్లుకూడాలేదు. (దోమలు మలేరియా లాగా) అయినా వాటి ఉనికి వల్ల ఒక విధమైన కంపు వస్తుంది. వాటికి అవి మట్టుకు శుభ్రంగా ఉంటాయి. శరీరం అంతా ఒక్కొక్క భాగం. నీటుగా చేసుకొంటుంది.

వీటికి తినడానికి ఏదైనా సామాన్యంగా పనికొస్తుంది. మనవేళ్ళ చివర నుండే క్రొవ్వుని కొన్ని బొద్దింకలు కొరుకుతాయి! స్టాంపులకున్న బంకను తింటాయి. గుడ్డల్నికూడా కొరికేస్తాయి. ఇవన్నీచేసి మనంతినే ఆహారాన్ని కల్తీ చేస్తాయి.

బొద్దింకకు చాలాపొడవైన 'మీసాలు' ఉంటాయి. ఇవి జ్ఞానేంద్రియాలు. వాటితో తమ పరిసరాల్ని గ్రహిస్తాయి. మూడుజతలకాళ్ళు బలమైనవి కావడం వల్ల త్వరగా పరిగెట్టగల్గుతాయి. రెండు జతల రెక్కలున్నా లోపలి జత మాత్రం ఎగరడానికి పనికొస్తుంది. పైజతరెక్కలు కేవలం రక్షణకు మాత్రమే.

శరీరం పల్చగా ఉండడంవల్ల బొరియల్లోకి సందుల్లోకి సులభంగాపోయి దాక్కోగలదు. ఆవిధంగా శత్రువులయిన బల్లులు, చుంచులు మానవులునుండి రక్షించుకొంటుంది.

ఆడబొద్దింక గుడ్లని కొన్నిటిని (సుమారు 16) ఒక పెట్టెమాదిరి దానిలోఉంచి భద్రమైన స్థలంలో పెడుతుంది. దానినుంచి పిల్లలు వస్తాయి. అవి అన్నివిధాల తల్లిలాగే ఉంటాయి. అయితే ముఖ్యంగా రెక్కలుండవు. ఎదిగి, కొన్నిసార్లు పొర (చర్మం) విడిచాక రెక్కలొస్తాయి!

—జమ్మి కోనేటిరావు

ప్రతిబింబాలు

అనే సామెత రుజువవుతూంటుంది!

ఏ విష ఘడియను అచ్యుతరామయ్య గారామాటన్నాడో గాని, సంవత్సరం తిరక్క ముందే నిండు గర్భిణిగా వున్న భార్యను, ప్రేమతో పెంచి పెద్దవాడ్ని చేసి తన చుట్టూ ఎన్నో కలలు ప్రోగు చేసుకొని, వాటికి రూపకల్పన చేయలేక, ఆ కసిలో తనకు శత్రువుగామారిన తండ్రినీ వదలి. 'స్వరాజ్యం నా జన్మ హక్కు' అంటూ పరపీడన చెర వదల్చాలన్న దీక్షతో, స్వాతంత్ర్య సమరంలో లాఠీ దెబ్బలకు, చిత్రహింసలకు గురై పీడిత ప్రజల విముక్తి కోసం, జాతి ఔన్నత్యం కోసం, అసువులర్పించి అమరుడయ్యాడు చంద్రశేఖరం.

అచ్యుతరామయ్యగారు పసిబిడ్డలాగె ఏడ్చాడు. తనకు తాము చాలా ఎక్కువగా అంచనా కట్టుకున్న మనిషి తానేమీ కాదు అని తెలుసుకో గలిగినప్పుడు ఆ వ్యక్తి పడే బాధ వర్ణించడం చాలా కష్టం కాదా!

ఇప్పుడు—జీవితంలో ఆశలన్నీ అంతరించి — జీవితాకాశం మాయమబ్బులతో నిండిపోయి, బ్రతుకొక శాపంగా పరిణమించి అల్లాడిపోతున్న అచ్యుత రామయ్యగారి కిప్పుడు ఆత్మీయు లెక్కువయ్యారు. అంతో యింతో ఎంతదూరాన్నయినా సరే ఏదోఒకచోట చుట్టరికమంటూ కలుపుకోవటానికి అవకాశం దొరికిన ఏ ఒక్కరూ, ఆయనకు దూరంగా వుండటానికి మనస్కరించక పాపం దగ్గరకు చేరుతున్నారాయన్నాదు కోవటానికి!

ఈ ముసురుతున్న ఈగలతో మరి బాధగా వుంది అచ్యుతరామయ్యగారికి. వీటిని తోలుకోలేక, ఈబాధ భరించలేక, కుటుంబరావును వెంటబెట్టుకొని తీర్థయాత్రలకని బయలు దేరాడు పాపమా అభాగ్యుడు.

తీర్థయాత్రలవలన పుణ్యమే వస్తుందో, పాపమే వస్తుందో తరవాత విషయం కాని అచ్యుతరామయ్యగారి విషయంలో మాత్రం మంచే జరిగింది యాత్రల మూలంగా.

చంద్రశేఖరంగారి భార్య గిరెమ్మకు (గిరిజ చంద్రశేఖరం పెట్టుకున్నపేరు) మగపిల్లవాడు పుట్టినవార్త ఇంటిదగ్గరుండగానే విన్నప్పటికీ, కొడుకు పోయిన దిగులులో వున్న ముసలాయన ఏమీ పట్టించు

కోలేదు. తనకు సంబంధములేని వార్తగానే అనిపించిందప్పుడు.

కన్యాకుమారినుండి తిరిగి వస్తుండగా రైల్లో అన్నాడు అచ్యుత రామయ్యగారు; కుటుంబరావుతో. 'శేఖరానికి కొడుకు పుట్టాడనికదూ అన్నారు?'

ఉన్నట్లుండి ఆయన అలాగ అడగటం ఆశ్చర్యంగా వున్నా, కుటుంబరావుకెందుకో శుభ వాతావరణానికి నాందిగా కనిపించింది ప్రశ్న.

'అవును. మన మొకసారి చూసివస్తే బాగుంటుందేమో ?' అన్నాడు కుటుంబ రావు జంకుతూ.

ముసలాయన ఏ భావాన్ని ప్రదర్శించ లేదు. విన్నాడా ! లేదా ! అన్న అనుమానం వచ్చింది కుటుంబరావుకు. కాని, అంతకుమించి ధైర్యము చెయ్యలేకపోయాడా క్షణాన.

ఆ తర్వాత ఇల్లు చేరేలోపల ఈ ప్రస్తావన ఇద్దరూ తేలేదు. కుటుంబరావు ఒకటి రెండుసార్లు మాట్లాడబోయి ఆగిపోయాడు.

'ఒక్కసారి అటువైపు వెళ్ళి అసలు కుర్రాడెలావుంటాడో చూచిరాకూడదూ?' బొంబాయి వెళ్తున్న కుటుంబరావు చెవిలో రహస్యంగా ఊదాడు అచ్యుతరామయ్యగారు. కుటుంబరావు సన్నగా నవ్వుకొన్నాడు.

చూచి రమ్మంటే కాల్చిరాగలడు కుటుంబరావు. సూదివట్టేసందు కనిపిస్తే ఏనుగులని తోలటానికి వెనుకాడడు. ఆయనలో బలవంతముగా అణచిపెట్టుకొస్తున్న గిరెమ్మ, ఆమె బిడ్డలమీద కల సానుభూతిని వెళ్ళగక్కి బరువు తీర్చుకోగల తరుణం వస్తున్నదన్నభావం కలిగిందాయనకు. అందుకే త్వరత్వరగా కార్యరంగములోనికి దిగదల్చాడు.

పట్నంనుండివస్తూ, వస్తూ కుర్రాడి ఫోటోకూడా తీయించుకొచ్చి ముసలాయన చేతి కందించాడు.

'అంతా తమరూపే ననుకొంటాను?' ఫోటోవంక దీక్షగా చూస్తున్న ముసలాయన మొఖంలోనికి ఓరగాచూచాడు కుటుంబరావు.

ఆయన మొఖంలోని మెరుపు గమనించి తృప్తిగా గాలిపీల్చి వొదిలాడు. ముసలాయన చేతిలోనిఫోటో అనుకోకుండా ఆయన పెదాల దగ్గరకు నడచింది.

కుటుంబరావుకు చంద్రశేఖరం భార్యాబిడ్డలమీద ఎంతో సానుభూతివున్నా ముసలాయన మొండి ఘటమనితెలుసు కనుక బయటపడలేక పోయాడింత కాలం.

ఆ పసికందును తన వంశాంకురంగా అంగీకరించి గలిగిన అచ్యుతరామయ్యగారు, ఆ పసిగందుకు జన్మనిచ్చిన మాతృదేవిని తనింటి కోడలిగా స్వీకరించలేక పోయాడు. గిరెమ్మకు కావలసిన సదుపాయాలన్నీ సమకూర్చి బిడ్డను తన దగ్గరకు తీసుక రమ్మన్నాడు కుటుంబరావును.

బిడ్డ భవిష్యత్తును ఆలోచించిన గిరెమ్మ, తనబిడ్డను అచ్యుతరామయ్యగారి మనుమడిగా పంపటానికి అంగీకరించింది. కాని తనను కోడలిగా అంగీకరించలేని ఆ పెద్దమనిషి నుండి భరణం స్వీకరించలేనంది. అలాచేస్తే తనబిడ్డను అమ్ముకోవటమే అవుతుందని ఆమెభయం.

అందుకనే తాను నవమాసాలుమోసి కన్నబిడ్డను అచ్యుతరామయ్యగారికి అప్పగించి, తన మమతల్ని బలవంతముగా తెంచుకోగలిగిందా మాతృమూర్తి; తనబిడ్డ సుఖంగావుంటే చాలునన్న భావంతో.

అది మొదలు హరిబాబు అచ్యుత రామయ్యగారి మనవడై పూరిగుడిసె వదలి అష్టయిశ్వర్యాల మధ్య పొర్లాడసాగాడు.

ఆ మాతృమూర్తి కటిక దరిద్రముతో కాలం గడుపుతూ ఆఖరికి కన్నబిడ్డను చూచుకొనే అదృష్టానికి సైతము దూరమై జీవితాన్ని భారంగా గడుపుతోంది. కుటుంబరావుగారి పుణ్యమాని ఎప్పుడైనా దూరంనుండే చూచుకోగలిగేది కొంతకాలం. బిడ్డకు ఊహవచ్చాక ఆమె కంటబడితే కొంపలు మునుగుతయ్యని ఆమెరాకను పూర్తిగా అరికట్టాడు అచ్యుత రామయ్యగారు. అప్పటినుండీ ఆమె జీవచ్ఛవంలా బ్రతుకుతోంది. ఒక పూరిగుడిసెలో.

....

తన జీవితకథను విన్నతర్వాత, హరిబాబు ఎంత తల్లడిల్లి పోతాడోనని భయ

[illegible] అచ్యుత రామయ్యగారి [illegible] కుటుంబరావు—హరిబాబులోని విశృంఖలతను చూచి విస్తుపోయాడు.

ఏదో సినిమా కథను విన్నట్టు విన్నాడా కథను హరిబాబు.

'ఉదయం ఒకసారా ఊరెళ్లి వద్దాం' అన్నాడు. కొన్నిక్షణాల తర్వాత చాలా గంభీరంగా.

....

ఆ మరునాడు గిరెమ్మ వుంటున్న మురికిపేటలో ఖరీదైన కారాగింది. 'వెళ్లి చూచిరండి ఆమె ఉన్నదో లేదో' అన్నాడు హరిబాబు స్టీరింగు దగ్గరే కూర్చుని.

'గిరెమ్మా!' అంటూ గుడిసె ముందు కెళ్లి బిగ్గరగా పిలిచాడు కుటుంబరావు.

సన్నగా కొంచెం కురచగావున్న స్త్రీ ఆకారం బయటకు వచ్చింది. ఒకప్పుడు, అందం ఆకర్షణ అన్నీవున్న స్త్రీ లాగే వుంది. ఇప్పుడు వాటి ఛాయలు ఎంతో పరీక్షగా చూస్తే తప్ప కనుపించవామెలో. చాలా పాతదయిన చీర, రవిక ధరించింది. తల తైల సంస్కారం కరవై గడ్డి పరక లాగా రేగివున్నై వెంట్రుకలు. దైన్యాం తాండవిస్తుంది ఆమె ముఖంలో. కాని కళ్లల్లో లోలోపల ఏవో కాంతులు వెలికి రావాలని ప్రయత్నిస్తున్నయ్.

ఆమెతో ఒక పెద్దమనిషి మాట్లాడటం, ఆ సందు మొదట ఒక ఖరీదైన కారాగి వుండటం చూచిన ఆ వాడకట్టు పిన్నా పెద్దా అంతా ముసిరా రామెచుట్టూ—కారు చుట్టూను:

చాలా కాలంతర్వాత కుటుంబరావు రాక ఆమెకు ఏ భావాన్ని కలిగించలేదు. ఆయనెప్పుడైనా తను గుర్తొస్తే వచ్చి పలకరించి పోతుండటం జరుగుతూంటుంది.

'బాగున్నావా గిరెమ్మా?' చాలా ఉత్సాహంగా అడిగాడాయన. ఏదో కొంతగర్వం. 'చూశావా నీ కోసం నేను ... అన్నభావం వుందాయన గొంతుకలో, 'చాలా కాలానికి దయచేశారు!' అంది గిరెమ్మ వచ్చేదగ్గు నాపుకుంటూ. 'బాబు ...' ఆమెమాట పూర్తిచేయలేక పోయింది దగ్గుమూలాన.



సైఫన్ ద్వారా కాలవలోని నీటిని మళ్లను పెట్టేవిధానాన్ని అమెరికన్ వ్యవసాయ ఇంజనీరు శిరాబర్ట్ హెచ్. డూబోయిస్ గరికబాద్‌లోని వ్యవసాయదారులకి ప్రదర్శిస్తున్నారు. కొత్త వ్యవసాయ పద్ధతులద్వారా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ అభివృద్ధికి గత ఒకటిన్నర సంవత్సరాలుగా ఈయన కృషి చేస్తున్నారు.

'నా బాబును [illegible] ఏ కష్టాలు తీరిపోయినై'. ఆమెకేమీ అర్థం కాలేదు. 'బాబును తీసుకరావటమా!!!' తన చెవుల్ని తను నమ్మలేక పోయింది. 'అదుగో కారులో!' అన్నాడుత్సాహంగా కారువేపు చెయ్యిచూపుతూ. ఆమె దాదాపు మైమరచి పోయింది. 'నా బాబు! నా బాబు!' కారువైపుకు చకచక వెళుతుంది. ఆమె చుట్టూవున్న పిల్లలంతా ఆమె ననుసరించారు.

కారులో స్టీరింగుముందు కూర్చున్న హరిబాబు యిదంతా గమనిస్తూనేవున్నాడు. అతని కెందుకో గజిబిజి అయిపోయిందీ ఐదు నిమిషాలలో. ఆ మురికిపేట—దుర్గంధము—చింపిరి తలతో జీర్ణ వస్త్రాలతో, శవాకారంలోవున్న ఆ స్త్రీ, ఆమెచుట్టూ ఈగల్లా ముసురుకునివున్న ఆ పిల్లలు, ఆ వాతావరణం అతనికి చాలా జుగుప్స కలిగించాయి.

ఆమెకారు దగ్గరగా వస్తోంది. పదిగజాలైనా యెడంలే దింకా. అత నామెను విశితంగా చూశాడు.

'ఈమె—నా—తల్లి!'

అతని మనస్సంతా ఆందోళన పడింది. తను, తన అంతస్తు, తన వంశ ప్రతిష్ఠ, చచ్చి స్వర్గంలోవున్న అచ్యుత రామయ్యగారు—వాటి ప్రక్కనే ఈ బికారి స్త్రీ. ఈ వాతావరణం.

భరించలేక పోయా డతను. తన కు తెలియకుండానే కారు స్టార్టు చేసుకొని ముందుకు వెళ్లిపోయాడు: ఆమె నాలుగు గజాల ఎడంలో వుండగా.

'బాబూ!' కుప్పలా కూలిపోయింది. మాతృమూర్తి.

ఆమెకు కొంచెం దూరంలో నిలబడి కొయ్యలా బిగుసుకు పోయాడు కుటుంబరావుగారు.

'అవును. ఆ తాతకు — మనుమడు. ఆయన ప్రతిరూపమే! ఆయనలోని అహం, భేషజం, అన్నీ మూర్తీభవించి వున్నై హరిబాబులో ఆ వంశం—దానిలోని మనుషులందరిలో ప్రవహించేది ఒకేరక్తం. కాని, అదేవంశంలో పుట్టిన హరిబాబు తండ్రి మాత్రం భిన్నంగా ఎలా వుండగలిగాడో తల్లంకాలేదు. కుటుంబరావుకు. ●

ము ూడేళ్ళ క్రితం లారెన్స్ హెర్పర్ అనే ఆయన సిగరెట్టు పీకను నిర్లక్ష్యంగా పారేసినందువల్ల యిల్లు అంటుకుని ఇద్దరుపిల్లలు చనిపోయారట. మళ్ళీ మొన్న ఆయనే సిగరెట్టు కాల్చి ఆ పీకను నిర్లక్ష్యంగా పారెయ్యడంవల్ల ఆయనా, ఆయన సతీమణి కూడా నిలువునా తగులబడి చనిపోయారట. ఇద్దరి శవాలనూ బయటికి తీసిన అధికారు లీవిషయం తెలియ జేశారట. ఇది మెచిగాన్ బే సిటీలో జరిగింది.

మీసాలు మెలేస్తే

రసపుత్రులవలె హరిజనులు తమ మీసాలను మెలివేయ వీల్లేదనీ, ఎంత పెద్దమీసాలనుపెంచినా అవి క్రిందికి దించే వుండాలని మధ్యప్రదేశ్‌లో గల రత్లాంలో ఓ అలజడి వంటిది బయలుదేరింది. ఈవిషయం అస్పృశ్యతా సంఘనివారణ సంఘ ఛైర్మన్ ఎలాయి పెరుమాల్ అన్నారట. మోహన్



దాస్ కరమ్‌చంద్‌గాంధి పుట్టిన పోరుబందరులో హరిజనులు నీరు పట్టుకోడానికి ఓ రెండు కుళాయిలు ప్రత్యేకించి వున్నాయట. వారు యిష్టారాజ్యంగా నీళ్ళు ఎక్కడపడితె అక్కడ పట్టరాదట. నైవేలి దగ్గర ఇరుళ్ళుప్పర్ గ్రామంలో సైకిలు తొక్కిన నేరానికి గాను యిద్దరు హరిజనులను కొట్టి, ఒక్కొక్కరికి 200 రూపాయలు జరిమానా విధించారట.

అభినవ కురుక్షేత్రం

కురుక్షేత్ర యూనివర్సిటీ ప్రాంగణంలో ఒక విద్యార్థి ఒక స్త్రీని (ఆమె విద్యార్థిని) బలాత్కరించాడట. (వేళాకోళం చేసి, ఏడ్పించడం ఆర్పుడికించడం వంటిదని కొందరి అభిప్రాయం.) దానికి సర్యవసానంగా ఆ యూనివర్శిటీలోని స్త్రీలందరూ తమ ప్రాథమిక హక్కులు కాపాడుకునేందుకు ఛాన్సలర్‌కి ఓ తంతి పంపి, వారు



సమ్మె ప్రారంభించారట. అయితే ఆ విద్యార్థి మీద విశ్వవిద్యాలయం ఏ చర్యయినా తీసుకుంటే సహించమని, పురుష బృందం వూరోక్కదనీ, సమ్మె చేసి తీరుతుందనీ వారూ బెదిరించారట. వెనుక నుయ్యీ, ముందు గొయ్యిగా యీ సమస్య తయారయి, కురుక్షేత్ర విశ్వవిద్యాలయం అభినవ కురుక్షేత్రంగా తయారయ్యింది. ఏది ఏమయినా విషయాన్ని పరిశీలించి చర్య తీసుకోవలసిన బాధ్యత ఛాన్సలర్‌కు లేకపోలేదు—

మతిభ్రమణం

కౌలాలంపూర్, (మలేషియా) కు 40 మైళ్ళ దూరంలో సుంగై లాంగ్‌లో జనవరి 5 న తన్ను తాను తగులబెట్టుకోడమే గాక ఎదిగిన యిద్దరి కూతుళ్ళనీ మంటపెట్టాడట. 60 ఏళ్ళ యార్టిబిన్ కష్షాన్స్ కొన్నిన్నాళ్ళక్రితం పిచ్చాసుపత్రిలో చికిత్స పొం డట. 21,18 వయస్సు గల యిద్దరు కూతుళ్ళనూ ఓ స్థంభానికి కట్టేసి నిప్పు అంటించాడట. ఈ చర్యకు కారణం కేవలం అతని మతి భ్రమనే అయ్యుండాలనుకుంటున్నారు.

* * *

సింహళ సుప్రీం కోర్టు న్యాయమూర్తులలో ఒకరైన శ్రీ ఇ. పి. స్కంద రాజయ్య అనే ఆయన హృద్రోగంతో మరణిస్తే, శవాన్ని అంత్యక్రియలకు తీసుకు వెళుతుండగా ఆయన సోదరి సెల్వనాయగం తన అన్నగారి చావుకు విలపించి, గుండె ఆగి, అక్కడికక్కడె చనిపోయిందట. స్కందరాజయ్య భార్య ఏదో పానీయం త్రాగి, ప్రమాద పరిస్థితుల్లో ఆసుపత్రిలో చేరిస్తే, అక్కడ చనిపోయిందట. ఈ ముగ్గురూ పాపం ఇంచుమించుగా ఒకే సమయంలో చనిపోయారు.

చావు ఎలా ఉంటుంది?

జెనీవాలో 41 సంవత్సరాల అల్బర్టోగియోవన్నాయ్ మోర్టిని అనే ఆయన రెండు సీసాల ఆస్ప్రిన్ మాత్రలూ, రెండుడబ్బాల బార్బిట్యులెట్స్ అనే మందూ మింగి, "చావు అనేది ఎలావుంటుంది' అని ఓ కాగితం మీద రాశారట. "16.08 లకు మింగాక. కడుపులో ఏదోలా వుందనీ నాడివేగం 142 అయ్యిందనీ— 16.10 గంటలకు నాలుక పిడచ కట్టు కుంటున్నట్లయ్యిందనీ అయినా మాట బాగానే వస్తోందనీ—16.12 గంటలకు బుర్ర కొంచెం తిరుగు తున్నట్టయ్యిందనీ, అయినా లేచి నిలబడ గలుగుతున్నాననీ—రాసి, ...16..."అని చివరికి అసంపూర్తిగా రాసి, చనిపోయారట. ఇన్నీ రాసినాయన తనలానిర్ణయానికి ఎందుకురావాల్సివచ్చిందో మాత్రం రాసిపెట్టలేదట.

కుటుంబ కలతలు

రేపల్లె (శ్రీకృష్ణనిదికాదు) కు చెందిన 20 ఏళ్ళ బేబీసరోజిని అనే ఆమే కుటుంబ కలకత కారణంగా తన కూతుర్ని (వయస్సు ఓ ఏడాది) కృష్ణలో పారేసి, తనూ దూకి ఆత్మహత్య చేసుకుందట.

తన పెళ్లి అందుకోడానికి పారాచ్యూట్ లో దిగిన యువకుడు

వెల్లింగ్టన్‌లో ఫ్రాన్స్‌ఫెస్బెలనే యువకుడు తన పెళ్ళికి కాలంమించి పోతున్నందువల్ల అనుకున్న టైముకు చర్చికి వెళ్ళాలనే ఆత్రంలో ఎగురుతున్న విమానంలోంచి పారాచూట్ సహాయంతో 900 మీటర్ల ఎత్తునుంచి దూకేశాడట. సరిగా తను తన పెళ్లికి వెళ్ళాల్సిన చర్చికి కొన్ని గజాల దూరంలో పడ్డాడట—సకాలంలో.



ఒక విహారం విపరీతం 12 అమానుష హత్యలు

తూర్పు తంజావూరుకు చెందిన వెన్మణి అనే గ్రామంలో అమానుషమైన హత్యలు జరిగాయి. ఇరుక్కై అనే గ్రామానికి చెందిన కొంతమంది వనివారు, కల్కిక్కుడి అనే గ్రామంలో [illegible] ఆ గ్రామానికి చెందిన [illegible] వ్యవసాయ దారులు గొడ్డళ్ళతో, కొడవళ్ళతో, గూండాలతో [illegible] ఎదుర్కొన్నారట. అలా ఆరంభమైనాయి యీ రెండు రెండు పక్షాలుగా విడి (అందులో ఒకటి మార్క్సిస్టు కక్షి అంటున్నారు.) ఇళ్ళు తగుల బెట్టుకోవడం, ఒకళ్ళనొకళ్ళు నరుక్కోవడం- ఆనక కాల్పులవరకూ వెళ్ళింది. మొత్తం పన్నె రెండు మంది చనిపోయారట. ఈ సందర్భంలో నూట నాలుగు మందిని అరెస్టు చేశారట.

విచిత్ర బహుమతి

ఒకసారి ఓ శృంగార పత్రిక [illegible] ప్రశ్నలు



-బహుమతిగా అదే శీర్షికలో పుత్తమైన ప్రశ్నకు ఓ విచిత్ర మైన బహుమతి ప్రకటించింది. జాన్సన్ [illegible] హార్మన్స్ అనే [illegible] ఆ శీర్షికలో ప్రకటించి గెలుపొందిన [illegible] 48 గంటలు [illegible] గడప [illegible] "గెలుస్తే [illegible] నన్ను [illegible] ఎనిమిది గంటలు" అని [illegible] హార్మన్స్ అను 60 [illegible] లాగినవారినీ, శారీరక ఆరోగ్యం లేనివారినీ [illegible] చెప్పిందట - [illegible]

[illegible]

[illegible] ([illegible]) [illegible] 13 [illegible] [illegible]

ఉప్పిరాలు

19 [illegible] అంధుడు [illegible] (యువత్) [illegible] 31 [illegible] 4 30 [illegible] 6-10, [illegible] 30 [illegible] 17 [illegible] 13 [illegible] ...!...

* * *

[illegible] ([illegible])లో 80 [illegible] (ఆరేళ్ళ) [illegible] [illegible]

* * *

[illegible] ([illegible])లో [illegible] 1½ [illegible]

క్షేమేంద్రుని బృహత్కథామంజరి కథలు

అనువాదం: తిరుమల రామచంద్ర

సవతుల మాయలు



'సఖీ, స్త్రీలు ఈర్ష్యా ద్వేషాలతో ఎన్ని మాయలనయినా చేస్తారు. మాయా వినుత వైరంనుంచి ఎంతటి వాడయినా విడివడడం కష్టం. ఒక కథ చెబుతాను విను.' అంటూ సోమప్రభ కళింగసేనకు, ఆమె — చేసిన అనౌచిత్యం వివరిస్తూ మరొకకథ చెప్పసాగింది:

పూర్వం ద్రుతవర్మ అనే రాజు వుండేవాడు. ఒకనాడు అతడు తన నగరం నుంచి వేటకు బయలుదేరాడు. అతని గుర్రం అతనిమాట వినకుండా ఇక్షుమతీ నదీ పరిసరాలలోవున్న వనానికి అతనిని చేరవేసింది.

అది తపోవనం. మంకణుడనే మహర్షిది. గాలికి ఆవనంలో చెట్లు, లతలు ఊగిసలాడుతూ ఎంతో రమ్యంగా కని పించింది. ఆ వనంలో లావణ్య లలితాకృతి అయిన ఒక కన్య రాజు కంటబడింది. చంద్రోదయంతో సముద్రం కల్లోలితమయి నట్లు ఆమెను చూడగానే రాజు మనస్సు క్షోభపడింది. అతడు తాళలేక పోయాడు. మహర్షివద్దకు వెళ్ళాడు. అతనికి నమస్కరించి,

'భగవాన్, ఈ కన్య ఎవరిపుత్రిక? ఈ తపోవనంలోనూ ఈమె కడగంటి చూపులు ఆలంబనంగా మన్మథుడు నా మనస్సును కలుషితంచేసి లాగివేస్తున్నాడు' అని ప్రశ్నించాడు.

మహర్షి రాజుమాటలు విన్నాడు. అతనికా కన్యను పెళ్ళాడుదామనే మనసు ఉందని గ్రహించాడు. తానే కన్యను రాజుకు ఇద్దామని నిశ్చయించుకొన్నాడు. రాజుతో ఇలా అన్నాడు:

'మహారాజా, ఈ కన్య నా కుమార్తె. నే నొకమారు అప్సరస అయిన మేనకను చూడడం తటస్థించింది. నా ధైర్యం జారిపోయింది. నా తేజస్సు అరటిచెట్టు గర్భంలో పడింది. ఈ కన్య ఆ కదళీ గర్భంలో పుట్టింది. అందువల్ల ఈమెకు కదళీగర్భ అని పేరు పెట్టాను. ఈ చంద్రముఖిని స్వీకరించు. నీవు ఈమెకు అర్హుడవి. పూర్వం కణ్వుడు దుష్యంతునికి తన కన్యను దానంచేశాడు. అలాగే నేనూ ఈ కన్యను దానం చేస్తున్నాను.'

మహర్షి ఈ విధంగా చెప్పి, పొడుగాటి కండ్లలో అందంగా వుండే ఆకన్యను రాజుకు అప్పగించాడు. ఆమె వివాహానికి అప్సరసలే తగిన అన్ని మంగళకార్యాలు ఏర్పాటు చేశారు. వివాహం రాజోచితంగా జరిగినది. రాజువెంట వెళ్ళవలసిందని మహర్షి తనకుమార్తెను ఆదేశించాడు.

అప్సరసలు కదళీగర్భకు మంత్రపు ఆవాలు — సిద్ధసర్షపాలు — ప్రేమతో ఇచ్చారు. 'పుత్రి, నీవు సవతుల విషయంలో సావధానంగావుండి ఆత్మరక్షణ చేసుకోవాలి. మానవతులయిన మహిళలు తమ భర్త ఇతరులవద్దకు వెళ్ళడం సహించరు.



...బ్రహ్మహత్యా—ధావళంజలి

భర్త గృహంలో కష్టంకలిగి, ఖేదంతో నీవు తిరిగి వచ్చేటట్టయితే, నీకు తండ్రి ఇల్లు ఆనవాలు తెలియాలికదా! అందు వల్ల ఈ మంత్రపు ఆవాలు నీకు ఇస్తున్నాము. నీవు వీటిని దారిపొడుగునా చల్లుతూపో. బాగా ఎదిగి, నీవు తిరిగి ఆశ్రమానికి రాదలిస్తే దారి చూపుతాయి.' అని ఆమెకు మంచిమాట చెప్పి అప్సరసలు వెళ్ళిపోయాడు.

కదళీగర్భ ఉదయించిన సూర్యుని కాంతి లాగ రాజుపై రక్తురాలై అతనిని ఎడ బాయకుండా, రాజధాని చేరింది. రాజధానిలో, రమ్యమైన ఉద్యానవనంలో ప్రియుని ప్రణయం తనను పాలించగా, ఆమె అతనితో నిరంతరం సుఖిస్తూ వుండేది.

అన్నిపనులూ వదలి, కదళీగర్భతోనే నిరంతరం రాజు గడుపుతూవుండడం చూచి, పట్టపురాణి చాల దుఃఖపడింది. మంత్రులను రహస్యస్థలానికి పిలిపించింది. కన్నీళ్లతో 'క్ష్మాపతి కదళీగర్భయందాసక్తుడై వున్నాడు. ఇది మంచిదికాదు. నివారించండి.' అని వారిని కోరింది.

మంత్రులు మహారాణి మాటలు విన్నారు: దేవి, మహారాజు ఆమె విషయంలో చాల అనురక్తులుగా వున్నారు. ఆయన ప్రేమను విచ్ఛేదం చేయడం మా తరంకాదు. ఈలాటి పనులకు భిక్షుకీగణాన్ని, తాపసీగణాన్ని స్త్రీలు వినియోగిస్తారు. స్త్రీలు సహజంగా మాయలకు, మోసాలు కపటాలకు, కుటిలాలకు కోశాగారాలవంటివారుకదా!' అని మహారాణికి విన్నవించారు.

ఆ మాటలు పట్టణపురాణి విన్నది. సిగ్గుపడినదానిలాగ పైకి నటించింది, కాని, వారిమాటను మనసులో బాగా పదిలం చేసుకొన్నది. కాని, పైకి దంభంతో, 'అలాచేయడం యుక్తం కాదులెండి' అని వారిని పంపివేసింది.

ఒక గర్భదాసుని—బానిసను—పంపి, ఒక తాపసిని పిలిపించింది. దానిని అన్ని విధాలుగను సమ్మానించి, సవతి బాధను ఎలా పరిహరించడమా అని ఆ తాపసితో యోచన చేసింది. ఆ తాపసి గర్భపాతం, గర్భం కలిగించడం, వశీకరణం, ఆకర్షణం,

కారణం మొదలగుసన తంత్రాలలో లబ్ధ ప్రతిష్ఠురాలు. 'మహాదేవీ, తప్పక నీ సపత్నీ బాధ తొలగిస్తాను' అని అంగీకరించింది ఆ తాపసి.

తాపసి తన ఆశ్రమానికి తిరిగి వచ్చింది. పట్టమహిషికి ప్రతిజ్ఞచేసింది. కాని, పశ్చాత్తాపం కలిగింది — రాజగృహాలలో నా మాయలు, మోసాలు ఎలా పనిచేస్తాయి! అక్కడ రత్నాలు, మంత్రౌషధాలు, గొప్ప జ్యోతిష్కులు, పెక్కు విషయాలు తెలిసిన పురోహితులూ వుంటారు. ఇలాటి రాజనగరులో క్షుద్రమైన సిద్ధులు నశిస్తాయి, పనిచేయవు— ఇలాటి ఆలోచనతో తాపసికి చాలదుఃఖం కలిగింది.

ఆ తాపసికి ఒక నాపితుడు మిత్రుడు. అతడు మాయలకు, మోసాలకు, ధూర్తత్వానికి రాశివంటివాడు. అతనికి రాజ పట్టమహిషి చెప్పిన సంగతిని పూర్తిగా వివరించింది తాపసి. 'ఈ పనిలో నీవు నాకు సహాయుడుగా వుండాలి' అని అతనిని కోరింది.

ఆ ధూర్తుడు తాపసిమాటలు విన్నాడు అంతా ఆలోచించాడు మనస్సు సంతోషంతో నిండిపోయింది, ఇలా ఆలోచించాడు- దైవవశాత్తు ఇది ఘటిల్లింది. ఈ పనిలో తాపసే వచ్చి నా సహాయం కోరుతూంది. సమంజసమైన మాటలుచెప్పి, ఈమెనుంచి లాభంపొంది తిందాము తాగుదాము ధూర్తులైనవారికి పుణ్యవశాత్తు ఇలాటి జడబుద్ధులు దొరుకుతారు, వారికి లొంగిపోతారు.'

ఇలా బాగా ఆలోచించి ఆ ధూర్త నాపితుడు ఆమెతో ఆదరంగా ఇలా అన్నాడు: 'అశేష మాయా కల్లోలాలకు సాగరంవంటి వాడిని నే నిక్కడ వున్నాను గదా! పట్టపుదేవికి సవతిపీడ లేకుండా చేస్తాను నీ మనస్సులో వుండేదంతా యుక్తితో సాధిస్తాను. నా బుద్ధి వైభవాన్ని వెరగుపడకుండా శ్రద్ధగా విను. నీకు చెవులకు ఇంపుగాను ఉంటుంది విను :—

పూర్వం నేనొక రాజువద్ద పనిచేసే వాడిని. అతనిపేరు దుశ్శీలుడు. అతడు నా ప్రియురాలిని రహస్యంగా అనుభవించేవాడు. ఆ దుఃఖంతో నేను చిక్కి శల్యమైపోయాను. వాంతులు, విరేచనాలు నిరంతరం పీడించే వానిలాగ నాదేహం పాలిపోయింది. రాజు ఒకసారు అడిగాడు నేను చిక్కిపోవడానికి కారణమేమని. నేను ఇలా మనవి చేశాను.

'మహారాజా ఏమని చెప్పను? నాభార్య ఢాకిని. రాత్రిళ్లు నా ప్రేగులను ఆసనం గుండా లాగి తింటూంది. అందువల్ల నేను చిక్కిపోతున్నాను. కళాకాంతులు తగ్గిపోతున్నాయి.'

నా మాటలకు రాజు మనస్సులో బాగా సంశయం నాటింది. ఇంటికి తిరిగివచ్చాను. తలవంచుకొని, కన్నీళ్లు కురిపిస్తూ వున్నాను: నా భార్య ఆ స్థితిలో నన్ను చూచింది. అప్పుడు, దానితో ఇలా అన్నాను :—'రాజు ఆసనద్వారంలో రెండు భయంకరమైన కోరలు మొలిచాయి వాటికి నా కత్తి విరిగిపోతూంది. నేను పనిచేసే వాడిని. ఎప్పుడూ నా పొదిలోని కత్తులన్నీ విరిగిపోతున్నాయి. రోజుకొక కత్తి ఎక్కడి నుంచి తీసుకొనిరాను? ఇలా నా వృత్తి పాడై పోయిందికదా అని ఏడుస్తున్నాను'

నా భార్యకు కుతూహలాశ్చర్యాలు కలిగాయి, ఇలాటిది జరుగుతుందా అని అనుమానించలేదు ఆ రాత్రి రాజు వచ్చినప్పుడు, క్రీడాసమయంలో ఆమె రాజు ఆసన ప్రదేశాన్ని చేతితో తడిమింది, నా మాటనిజమా, కాదా, అన్న కుతూహలంతో. రాజుకు నా మాటలపై విశ్వాసం కలిగింది. అదిఢాకిని అనే నమ్మకంతో కాకికిబుద్ధి చెప్పాడు ఈ విధంగా ధూర్తత్వంతో, యుక్తితో రాజు బారినుంచి నా భార్యను తప్పించాను కనుక నా బుద్ధివైభవం అలాటిది.'

ఇలా అన్నప్పటికీ నాపితుడు మనసులో ఆందోళన పడుతూనే వున్నాడు. ఇలా అనుకున్నాడు :—'నేనేమో రాజద్రోహం చేయలేను. వాళ్లకు వీళ్లకు చక్కని మాటలు చెబుతూ బతుకుతున్నాను. అందువల్ల యుక్తితో పని సాధించాలి.'

ఆయుక్తి ఏమిటో ఆలోచించి తాపసితో ఇలా అన్నాడు:—'తాపసీ, ఒక్క ఉపాయం ఆలోచించాను. రాజుగారి నగరులో కదళీగర్భాదేవి మందిరం సమీపంలో మానవుల చేతులు, కాళ్లు, తలలు మొదలయినవాటి ముక్కలు పడవేయాలి. అప్పుడు రాజుగారికి వాటిసంగతి తెలిసి బయటపడుతుంది. ఆయనకు కదళీగర్భాదేవిపైన అనుమానం కలుగుతుంది ఆమె పిశాచి అనే అపవాదమూ వ్యాపిస్తుంది. దానితో ఆమెను రాజుగారు వదలి పెడతాడు.'

తాపసి నాపితుడు చెప్పిన ఉపాయం పట్టపురాణికి మనవిచేసింది ఆమె హితం కోసం రహస్యంగా అన్నిపనులూ చేయించింది రాజు వినిలో ఇదంతా పడింది. అయన దానిని [illegible] తానే వచ్చి చూచాడు. [illegible] అపవాదం అని [illegible] పోయాడు మూర్ఖుడు. [illegible] ఢాకిని పిశాచి [illegible] వదిలిపెట్టాడు

కదళీగర్భ [illegible] మంత్రిపు [illegible] మొదలైన ముక్కలు [illegible] చేసుకొంది. తండ్రి సంగతి, [illegible] వివరించింది. [illegible] పుట్టింటికి [illegible] వచ్చి, ఎంతో [illegible] విశ్వాసం కలిగించాడు

'అందువల్ల, సపత్నుల [illegible] చాల భయంకర మయినపని చెబుతున్నాను నీ బోటి మృదుహృదయులు ఆ మాయను దాటలేరు. నేను వెళ్లిపోతున్నాను. ఓ చక్కని కనుబొమలు కల సుందరీ, నీవు సావధానురాలై వుండు. నీవు ఏ రాయి యింటలో వున్నావు నేను ఇక్కడికి రాగూడదని నా భర్త చెప్పారు. కనుక నే నిక రాను ఒకవేళ రావలసి వచ్చినప్పుడు, ఆయనను సంతోషపెట్టి, ఆయన అనుమతితో వస్తాను'

సోమప్రభ కళింగసేనకు ఇలా— హితవు చెప్పి, అనుమతిపొంది గగన మార్గంలో వెళ్లిపోయింది.

(ఇంకా ఉంది)



వరకట్నం

వరకట్నం సమస్య ఈనాటిదికాదు. తరతరాలుగా ఆడపిల్లల బ్రతుకుల్లో చెరలాట మాడుతున్న సమస్య. యువతీ యువకుల్లో అభ్యుదయ భావాలు, నవ నాగరికత ఈ పద్ధతిమీద ప్రభావం చూపించకపోలేదు చట్టంకూడా ఒకటి వచ్చింది. అయితే ఇలాంటి సమస్యలు చట్టాలవల్ల పరిష్కారమయేవికావు. జనంలో చైతన్యంరావాలి. సినిమాలవల్ల వస్తుందా? అనుకోవచ్చు కాని, రామకృష్ణ అండ్ ఎన్. ఎ. టి కంబయిన్స్‌వారి సాంఘిక సమస్యా చిత్రం 'వరకట్నం' వినోదాన్ని అందించడమేకాదు, కట్నం సమస్యని వేలెత్తి చూపుతూ ముల్లుకర్ర పుచ్చుకుని జాగ్రదవస్థకు తీసుకు వస్తుందనడం సత్యదూరం కాకపోవచ్చు!

ఇతివృత్తం వరకట్నమే అయినా— పంతాలు పట్టింపులవల్ల పెళ్ళిళ్ళ రసాభాస కావడం, అత్తారికంతో కోడళ్ళ అగచాట్లు మొదలైనవాటికి ఎక్కువ ప్రాధాన్యమిచ్చి తత్ఫలితమైన అనర్థాలను నిరూపణం చేశారు.

చిత్రం ఏ ప్రాంతంనుండి చూస్తున్నా — చూస్తున్నంతసేపూ ఒక సంపన్నమైన గ్రామసీమలో వున్నట్టే అనిపిస్తుంది. అందుకు ముఖ్యకారణం పాత్రల వేషభాషలు, ఉత్తమంగా ప్రతిబింబింప చేసిన గ్రామజీవనమూ సామాజిక వాతావరణమూను.

యన్. టి. రామారావు నటుడుగానే కాకుండా కథా రచయితగాను, స్క్రీన్‌ప్లే రచయితగాను, దర్శకుడుగానుకూడా అగ్రగణ్యుడని మరోసారి ఈ చిత్రంద్వారా నిరూపించుకున్నారు. పై నాలుగు అంశాలనీ అగ్రశ్రేణిలో నిలబెట్టి వరకట్నాన్ని 'అవార్డు' పిక్చరుగా రూపొందించడమే అందుకు ప్రత్యక్ష సాక్ష్యం!

పద్మనాభానికి సంబంధించిన ఉపకథ చిత్రానికి ప్రాణంపోసింది. రెండు కుటుంబాల పరిస్థితిని సమన్వయ పరుస్తూ ఇతివృత్తాన్ని మలచడంద్వారా కథ సజీవం కావడమే కాకుండా తగినంత వినోదం సమర్పించింది. ఇది ప్రేక్షకులని బాగా రంజింపజేస్తుంది.

కథానాయకిగా కృష్ణకుమారి నటన చిరస్మరణీయం. పద్మనాభం విశిష్టమైన పాత్ర పోషణతోపాటు అతనిభార్యగా చంద్రకళ నటన ఉత్తమంగా వుంది. ఈ చిత్రంతో చంద్రకళకి ఒక ప్రత్యేక స్థానం లభించడానికి అవకాశా లున్నాయి. పెరుమాళ్ళు తన పాత్రని సజీవంచేసి ఆయా సన్నివేశాలకి నిండుజీవం పోశాడు. సూర్యకాంతం అత్తపోరు సమస్యని బాగా ప్రస్ఫుటం చెయ్యగల్గింది. తదితర ముఖ్య తారాగణంలో రేలంగి, నాగభూషణం, మిక్కిలినేని, అల్లు రామలింగయ్య, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రాజనాల, హేమలత మొదలైనవారు చిత్రాన్ని సర్వాంగ సుందరం చేశారు.

మద్దిపట్ల సూరి, సముద్రాల (జూ) సంభాషణలు చిత్రంమీద ప్రేక్షకుల 'అపేక్ష'ని పెంచుతాయి. రవికాంత్ నగాయిచ్ కెమెరావర్కు చిత్రానికి ప్రత్యేక శోభ కూర్చింది.

టి. వి. రాజు సంగీత సారధ్యం పాటలని పల్లె వాతావరణంలో ముంచెత్తి, ఇతివృత్తానికి సానపట్టింది.

ఇలాంటి సమస్యాత్మక చిత్రాలకి వినోదపు పన్ను మినహాయింపు ప్రజలకి మేలు చేసిన దవుతుందని ప్రభుత్వం గుర్తిస్తే హర్షదాయకం. సంఘం దురాచార వ్యవహారాల్లో నలిగిపోతున్న 'స్త్రీ' దుర్భర జీవితాన్ని కరతలామలకం చేసిన 'వరకట్నం' చిత్రనిర్మాత త్రివిక్రమరావు అభినందనీయులు. ●



ఎన్. టి. రామారావు.

దేవుడిచ్చిన భర్త

ఒకే కథలోనుంచి పుట్టిన జానపద చిత్రాలని అనేకం మనం చూసివున్నాం. విసిగిపోయిన ప్రేక్షకుల అంతరంగాన్ని బాగా అర్థం చేసుకున్న యస్. భావనారాయణ 'దేవుడిచ్చిన భర్త' చిత్రం ద్వారా చక్కని 'రిలీఫ్' నందించారు.

ఏకలవ్యుడుగా ప్రవేశించిన కథానాయకుడు ఇద్దరిని పెళ్ళి చేసుకోవడంతో అంతమయ్యే ఈ చిత్రంలో ఇతివృత్తం సర్వజన మనోరంజకంగా మలచబడింది. చెట్టుమీద బ్రహ్మరాక్షసి, రావి ఆకులపై శ్రీదత్తునికి మంత్రసిద్ధి, అతని విచిత్ర లీలలు ప్రేక్షకుల్ని బాగా అలరిస్తాయి. చిత్రీకరణ ఆద్యంతమూ వేగపూరితంగా వున్నందున ప్రతిసన్నివేశమూ ఆకర్షణీయంగానే కనిపిస్తుంది.

శ్రీదత్తు ఒక ద్వారపాలకుని కుమారుడు. అతనికి అస్త్ర (?) విద్య నేర్చుకోవాలని అభిలాష. కాని అతను రాజకుమారుడు కాకపోవడంవల్ల విద్య నేర్పడానికి గురువుగారు తిరస్కరిస్తాడు. అతను ఏకలవ్యుడిలా విద్య నుపాసిస్తాడు. యువరాజును మించి శౌర్య పరాక్రమాల్ని ప్రకటించడంతో కఠినశిక్షకు గురికావలసి వస్తుంది. ఆశిక్ష అతనికి వరంగా పరిణమించి మంత్రశాస్త్రాధ్యయనానికి దారితీస్తుంది. ప్రతిఫలంగా అతను ముసలివాడై పోతాడు. అదృష్టం కలిసొచ్చి అతనికి అతని ప్రియురాలితోనే వివాహమవుతుంది. అంతతో మళ్ళీ యథాశక్తి, రూపు వచ్చేస్తాయి. రాక్షసుడు, యువరాజు అతనిమీద కసి తీర్చుకుందామని ప్రయత్నించి విఫలులవుతారు. రాక్షసుని దునిమాడిన శ్రీదత్తు యువరాజును మన్నించి చిత్రాన్ని ముగిస్తాడు



"దేవుడిచ్చినభర్త"లో రాజశ్రీ, కాంతారావు

కథ ఇంతేఅయితే మామూలు కథే అయ్యేది. కాని మరోమలుపు వున్నది. అది యువరాణి గర్వభంగం. ఆమె అమృతవల్లికి ముసలిమొగుణ్ని కట్టబెట్టి కళ్లకి పండుగ చేసుకున్నది. అమృతవల్లి శాపఫలం వల్లనే తిరిగి తనుకూడా ముసలి మొగుడికి భార్య అవుతుంది. ఇద్దరి భర్త కథానాయకుడే అయినందున అంతా సవ్యంగానే ముగుస్తుంది. ఈ వృత్తాంతం కథకి సరికొత్త ఆభరణం!

శ్రీదత్తుగా కాంతారావు ప్రతిభావంతమైన నటన కనబరచి పాత్రకి రాణింపు తెచ్చారు. జయంతి ఉచ్చారణ, నటన యువరాణి పాత్రకి ప్రాణం పోశాయి. అమృతవల్లిగా రాజశ్రీ మనోజ్ఞంగా నటించింది. తదితర ముఖ్యపాత్రలని రాజనాల, సత్యనారాయణ, రాజ్‌బాబు, విజయలలిత, మిక్కిలినేని, కాశీనాథ్‌తాతా మొదలైనవారు పోషించి చిత్రాన్ని రక్తికట్టించారు.

అప్పలరాజు సంగీతానికి, పాలగుమ్మి పద్మరాజు ప్రతిభావంతమైన దర్శకత్వానికి ఉదాహరణ కాగల గౌరీ ఆర్ట్ ఫిలింస్‌వారి 'దేవుడిచ్చిన భర్త' అబాలగోపాలాన్ని మురిపిస్తుంది.

—సిరరాజు ●

సినిమా

ఆ రోజున నా ప్రయాణం ప్రసాద్ దాకా వెళ్లింది. అక్కడ నేను చూసిన షూటింగును మీరూ తెల్సుకోవాలిగ.

జయలలిత నెత్తిన జామపండ్ల బుట్టను పెట్టుకుని వీధివీధిన అమ్ముకుంటూ పోతూంది. పసిడి మేనిచ్ఛాయతో ధగధగ మెరిసిపోతున్న ఆమె రూపురేఖావిలాసాల్ని చూచి ప్రతివాడు అయిస్ అయిపోతున్నాడు ఆమె దగ్గర పండ్లను కొనడానికి ముందంజ వేస్తున్నాడు నెత్తిపైన బుట్టను పెట్టుకున్న జయలలిత వూరుకుందా? ఒక కమ్మటి పాటను ప్రారంభించింది.

పళ్లండి, పళ్లండి, పళ్లు
జామపళ్లు, జామపళ్లు
పలకమారినపళ్లు, చిలకగొట్టిని పళ్లు
కలకత్తా జామపళ్లు—కంటికి
యింపైన పళ్లు

అంటూ పాడుతుంటే వూరు వూరంతా యెగబడ్డారు. కొసరాజు వ్రాసిన యీ పాటను ఎల్. ఆర్. ఈశ్వరి పాడగా, టి. వి. రాజు 'కథానాయకుడు' చిత్రానికిగాను శారదా స్టుడియోలో రికార్డు చేసాడట. కె హేమాంబరధరరావు దర్శకత్వం వహించే యీ చిత్రంయొక్క షూటింగు దాదాపు పూర్తయింది. పూర్ణా పిక్చర్స్ విడుదల చెయ్యనున్న యీ చిత్రాన్ని గోపాలక్రిష్ణ నిర్మించాడు.'

* ● ●

ప్రసాద్ స్టుడియో మేకప్ గదిలో కొన్నేపు రెస్టు తీసుకుందాం అనుకుంటున్న సమయంలో జి. వి. జి. విసన్ స్టుడియోలో వున్నట్టు, అక్కడ అందరికి జోస్యం చెప్తున్నట్టు తెలిసింది. నాకు కూడ నా భవిష్యత్తునుగూర్చి తెల్సుకోవాలనిపించి టాక్సీ యెక్కి విసన్‌కు వెళ్లాను. నేను వెళ్లడం, నా కెదురుగా ఏడిద నాగేశ్వరరావు, జి. వి. జి రావడం ఒకే సారిగ జరిగింది ఇద్దరూ గుమ్మడివద్దకు వెళ్తున్నట్టు తెలిసింది. నేనూ వెంబడించాను. జి వి జి. ని చూచి ఆశ్చర్య పోయాను. అచ్చం శాస్త్రుల్లాగే తయారయ్యాడు. అంటే నేను విన్నది చిత్రం తాలూకు వార్త అన్నమాట. శ్రీ దేవి కంబైన్స్ నిర్మిస్తున్న 'భలే అబ్బాయిలు' చిత్రంలో జ్యోతిష పండితుడిగా జి. వి. జి నటిస్తున్నాడు. సెట్టులో గుమ్మడి వున్నాడని వ్రాసానుగ. వాళ్లమధ్య జరిగిన సంభాషణను మీరూ తెల్సుకుంటారా!

రంగనాథం: శాస్త్రిగారూ—ఈ కోటి—క్షమించాలి ఈ కోటేశ్వరరావు.

కోటయ్య: నిజం చెపుతూ క్షమాపణ దేనికి. శాస్త్రిగారూ, పేదవాడిగ పుట్టాను. అమ్మా నాన్న పెట్టిన పేరు కోటయ్య. స్నేహితులంతా కోటీఅని పిల్చేవారు ఇప్పుడు ధనవంతుణ్ణయ్యాను. అంతా కోటీశ్వరరావని గౌరవిస్తున్నారు.



"బొమ్మలు చెప్పిన కథ"లో విజయనిర్మల, కాంతారావు

శాస్త్రి: పేరులోనే స్ఫురిస్తుంది.

రంగ: చక్కగా చెప్పారు. ధనవంతుడే గాదు. రత్నాల్లాంటి ముగ్గురు బిడ్డల్ని కూడా కన్నాడు అబ్బాయి లెక్కడ ?

కోటయ్య: పిలిస్తేగాని పెద్దలమధ్యకు రారుగా. చంటీ, చిట్టీ, బాబ్జీ రండి, రండి.

ముగ్గురు పిల్లలు వచ్చి శాస్త్రిగారికి నమస్కరిస్తారు.

శాస్త్రి: ఆయురారోగ్య ప్రాప్తి రస్తు. బాగున్నారు.

'భలే అబ్బాయిలు' అని దీవిస్తాడు.

ఈ సన్నివేశం 'భలే అబ్బాయిలు'కు గాను దర్శకుడు సహజంగా పండేట్టు తీసారు. ఇందులో రంగనాథంగా ఏగిద నాగేశ్వరరావు, కోటయ్యగా గుమ్మడి, శాస్త్రిగా బి. వి. జి నటించారు. తోట సుబ్బారావు నిర్మిస్తున్న యీ చిత్రానికి ఘంటసాల సంగీతాన్ని, చిట్టిబాబు కెమరాను: వాలి ఆర్టును, జయరామ్ డ్యాన్సును స్టిల్సును రాధాకృష్ణమూర్తి నిర్వహిస్తున్నారు. పినిసెట్టి రచన చాలా జోరుగా సాగిన యీ చిత్రాన్ని పేకేటి శివరాం డైరెక్టు చేస్తున్నాడు.

* * *

పండుగ నెలలో ప్రారంభమవుతున్న

సినిమా

కొత్త చిత్రాల వివరాలను మీకు తెల్పడం నా ధర్మం. అందుకే వాటిని యిక్కడ పొందుపరుస్తున్నాను.

జనవరి 3 న దిగ్విజయ ఫిలింస్ తమ తొలిచిత్రంయొక్క షూటింగును మద్రాసులోని మొబ్బారీస్ రోడ్డులోగల ఒకపెద్ద భవంతిలో ప్రారంభించారు. విజయనిర్మల, హరనాథ్, నాగయ్య. మిక్కిలినేని పాల్గొన్న దృశ్యాలను దర్శకుడు శోభనాద్రిరావు చిత్రీకరించాడు. జయశేఖర్ అండ్ రత్నం నిర్మించే యీ చిత్రానికి తాతినేని చలపతి రావు సంగీత దర్శకుడు. ఈ చిత్రం రాయలఫిలింస్ద్వారా విడుదలౌతుంది.

* * *

జనవరి 6 న అనూరాధా ఫిలింస్ నిర్మించే సాంఘికం యొక్క షూటింగు గోల్డెన్ స్టుడియోలో ప్రారంభించబడింది వాణిశ్రీ, హరనాథ్, గీతాంజలి; రామకృష్ణకు సంబంధించిన సన్నివేశాలను దర్శకుడు దాసు చిత్రించాడు. జి. రామినీడువద్ద సహాయకుడిగ వుండిన దాసు పరిశ్రమయొక్క లోతుపాతులను క్షుణ్ణంగా అవగాహన చేసుకున్న యువకుడు.

* * *

మీకు తెలుసా?

నటి సావిత్రి, ఎన్. టి. ఆర్ దర్శకత్వంలో 'వరకట్నం' చిత్రంలో నటించింది; సావిత్రి దర్శకత్వంలో రామారావు 'మాతృదేవత' చిత్రంలో నటించనున్నారు.

ప్రముఖ హిందీ తారలు వహీదా రెహ్మన్, మాలాసిన్హాలు బొంబాయిలో ఒకే యింటిలో వేర్వేరుగా (మిద్దెపైన వహీదా, క్రిందభాగంలో మాలాసిన్హా) నివసిస్తున్నారు.

మద్రాసులోని సినిమా ప్రేక్షకులో కొందరు ఎం జి. ఆర్.ను 'వాదియార్' అనడం అలవాటు. ఎం. జి. రామచంద్రన్ కాళి ఎన్ రత్నంను, కె. పి. కేశవన్ను తనకు 'వాద్యార్' అంటాడట

నేడు ప్రముఖ సంగీత దర్శకుడిగ చెలామణి అవుతున్న కోదండపాణి ఒకప్పుడు కోరస్పాటలు పాడేవాడు.

వై. ఆర్. స్వామి దర్శకత్వంలో సంగం ఫిలింస్ నిర్మిస్తున్న తమిళ సాంఘికచిత్రంలో ఎన్. టి. రామారావు హీరోగా నటించడానికి అంగీకరించారట.

జనవరి 10 న ఫల్గుణా పిక్చర్స్ నిర్మించే క్రయిం చిత్రంయొక్క షూటింగు శారదా స్టుడియోలో ప్రారంభ మయింది. అయ్యన్ మూర్తి దర్శకత్వం వహించే యీ చిత్రానికి 'జగత్కిలాడీలు' అని పేరుపెట్టారు. రంగారావు, గుమ్మడి వాణిశ్రీ, కృష్ణ ముఖ్య భూమికల్ని ధరించే యీ చిత్రాన్ని పి. ఏకామ్రేశ్వరరావు అండ్ రాఘవులు నిర్మిస్తున్నారు.

* * *

జనవరి 29 న మరి రెండు కొత్త చిత్రాల షూటింగు ప్రారంభంకానున్నది. 'అగ్గిమీద గుగ్గిలం' నిర్మించిన నవభారత్ ఫిలింస్ తమ రెండవ జానపదాన్ని ఆరోజు మొదలెడుతున్నారు. కాంతారావు, రాజనాల, రాజశ్రీ పాల్గొనే దృశ్యాలను జి. విశ్వనాథం డైరెక్టు చేస్తాడు.

* * *

విఠల్ కంబైన్స్ నిర్మించే జానపద చిత్రంకూడ అదేరోజున ప్రారంభ



"శ్రీ రామకథ"లో రేలంగి, సూర్యకాంతం



'ప్రేమమనసులు'లో సరోజాదేవి.

వస్తుంది. బి. వి. శ్రీనివాస్ దర్శకత్వం వహించే యీ చిత్రంలో ఎన్. టి. రామారావు, జయలలిత, విజయలలిత, రామకృష్ణ పాల్గొంటారు. ఈ చిత్రానికి విజయ కృష్ణమూర్తి సంగీత దర్శకుడు.

* * *

పండుగ నెలలో విడుదలైన, విడుదలయే చిత్రాలను కూడ మీరు తెలుసుకోవాలిగా.

జనవరి 1 న పద్మనాభం దర్శకత్వం వహించిన 'శ్రీ రామకథ' విడుదలయింది జయలలిత, శారద, లంజలీదేవి, హరనాధ్, రామకృష్ణ, గుమ్మడి అండ్ పద్మనాభం ముఖ్య పాత్రధారులు. ఈ చిత్రానికి కోదండపాణి సంగీత దర్శకుడు.

* * *

జనవరి 3 న వి. మధుసూదనరావు డైరెక్టుచేసిన 'అదృష్టవంతులు' విడుదలయింది. నాగేశ్వరరావు, జయలలిత, జగ్గయ్య, విజయలలిత, పద్మనాభం, గీతాంజలి, గుమ్మడి ముఖ్యపాత్రలను పోషించిన యీ చిత్రానికి కె. వి. మహదేవన్ సంగీత దర్శకుడు; వి. బి. రాజేంద్రప్రసాద్ నిర్మాత.

* * *

జనవరి 10 న మధు పిక్చర్స్ నిర్మించిన 'మంచి మిత్రులు' విడుదల అయింది. కృష్ణ, శోభన్‌బాబు విజయనిర్మల, గీతాంజలి ప్రధాన పాత్రలను పోషించిన యీ చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడు, కోదండపాణి సంగీత నిర్దేశకుడు పి. మల్లికార్జునరావు నిర్మించిన యీ చిత్రం నవయుగాద్వారా విడుదల అయింది.

* * *

జనవరి 12 న ఎస్. భావనారాయణ నిర్మించిన 'దేవుడిచ్చిన భర్త' చిత్రం విడుదల అవుతుంది. పాలగుమ్మి పద్మరాజు దర్శకత్వంలో ముస్తాబయిన యీ జానపద చిత్రంలో కాంతారావు, రాజశ్రీ, రాజనాల, రాజబాబు, విజయలలిత, జయంతి ముఖ్య తారాగణం.

* * *

జనవరి 31 న ఎ. వి. ఎం. స్టుడియోలో నిర్మితమయిన 'మూగనోము' విడుదల కానున్నది. నాగేశ్వరరావు, జమున, రాజనాల, నిర్మల ప్రధాన పాత్రలను ధరించిన యీ చిత్రానికి యోగానంద్ దర్శకుడు.

* * *

జనవరి ఒకటవతారీఖు అనుకుంటా. ఉదయం ఎనిమిది గంటలు అయివుండొచ్చు; నా రూముతలుపును యెవరో తట్టి హెచ్చరించింది. తీసి చూసేసరికి జాక్ పాట్ వీరుడు మోహన్‌కుమార్ సాక్షాత్కరించాడు. రండి, కాఫీకి వెడదాం అన్నాడు. ఇద్దరం ఉడ్‌లాండ్స్‌కు వెళ్ళాము. కాఫీ ఫలహారాలు ముగించుకుని వెలుపలికి రాబోతుంటే అల్లంతదూరంలో విజయలలిత గొంతు వినపడింది. నేను ఆమెను కలుసుకోవాలి, మీరూ వస్తారా అని మోహన్ కుమార్‌ను అడిగాను. నాకు అర్జెంటు పనుందని వెళ్ళిపోయాడు. నేను విజయలలితను సమీపించేసరికి ఆమె ఒక లాగుడు బండి నిండా రేగుపండ్లు పోసుకుని వచ్చేపోయేవాళ్ళను కొనమంటూవుంది. నిన్నటిదాకా బాగానే వుండిందిగదా, యీపూట యీమెకు యీ దారుణ పరిస్థితి యెలా యేర్పడిందని తలబద్దలుచేసుకున్నా నేను. కళ్ళుమూసుకుని ఆలోచిస్తున్న సమయంలో వి. రామచంద్రరావు నా భుజం తట్టాడు. 'ఏం, స్వామీ, పెళ్ళికలలు కంటున్నావా?' అన్నాడు. 'అబ్బే లేదండీ. విజయలలితను గూర్చి ఆలోచిస్తున్నాను' అన్నాను. 'ఓస్, యిల్లు బంగారంకాను. ఆమె 'పణమా పాశమా'లో యిలాంటి వేషం వేస్తుందయ్యా' అన్నాడు. రామచంద్రరావుతో కలిసి మరింత దగ్గరగా వెళ్ళాను. **విజయలలిత** యిలా పాడ ప్రారంభించింది.

'రేగుపండ్లు—రేగుపండ్లు'



"అన్నదమ్ములు"లో విజయనిర్మల, కృష్ణ

'శ్రీరస్త్ర శస్త్రీవళ్ళు—తియ్యనితియ్యనవాళ్ళు!
పువ్వేళ్ళు మెచ్చినవళ్ళు—యివి లేవో
ళ్ళకు వచ్చేవళ్ళు;
పండ్లు బాబు పండ్లు!!

ఇలాంటి పాటలను వ్రాయడంలో సిద్ధహస్తుడు కొసరాజు. ఆయన కృషి ఫలించడానికి కోదండపాణి తీసుకున్న శ్రద్ధాసక్తి పాట విన్నప్పుడు మీకే తెలుస్తుంది. సుందరలాల్ నహతా అండ్ డూండీలు నిర్మించే యీ చిత్రంలో కృష్ణ, వాణిశ్రీ, రేలంగి, వరలక్ష్మి, పద్మనాభం, విజయలలిత, ఏడిద నాగేశ్వరరావు, బృందావన చౌదరి, రామచంద్రరావు, ఉదయలక్ష్మి, రవిరెడ్డి, రాజకుమారి ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు. వి. రామచంద్రరావు డైరెక్టుచేసే యీ చిత్రానికి వి. ఎస్. ఆర్. స్వామి ఛాయాగ్రాహకుడు.

విజయలలితవద్ద కాసిని రేగుపండ్లు కొనుక్కుని తిని ఉడ్‌లాండ్స్‌నుండి బయట పడి టాక్సీకోసం యెదురు చూస్తున్న సమయంలో 'కథానాయకుడు' నిర్మాత గోపాలకృష్ణ బ్లాక్ అంబాసిడర్‌లో వస్తూ 'వాహినికి వస్తారా' అని అడిగాడు. 'అక్కడికి వెళ్ళాలనే టాక్సీని యెదురు చూస్తున్నాను' అన్నాను. 'ఏమిటి అక్కడి విశేషాలు' అని ప్రశ్నించాడు. జయలలిత డ్యాన్సు చేస్తూవుందట. వెళ్ళి చూద్దామని బయ

సినిమా

ల్దేరాము. కారు పదినిమిషాల్లో వాహిని కారిడారును చేరుకుంది. నేను ఫ్లోర్‌వైపు, గోపాలకృష్ణ ఎడిటింగు రూమువైపు వెళ్ళాము.

నేను వెళ్ళేసరికి డ్యాన్సు చూడ్డానికి వచ్చిన జనం షుమారు మూడువందల మందిదాకా గుమిగూడి వుండడాన్ని గమనించి, ఆ గుంపులోనుంచి దూరి ముందుకి వెళ్ళిపోయాను. నాకళ్ళు యెదురుగావున్న ఒకవ్యక్తిని చూడసాగాయి. ఇతడెందుకు వచ్చాడిక్కడికి? పాపం యీమెను యేం చేస్తాడో అని భయపడసాగాము. నేను వూహించింది అక్షరాలా జరిగింది. ఆవ్యక్తి యెవరు? అతడేంచేసాడు? అని మీకు తెల్సుకోవాలని వుంటుందిగ. ఆవ్యక్తి మరెవ్వరోకాదు. రాజనాలే. జయలలితను మోసంచేసి తన భవనానికి రప్పించాడు. తనప్రియుడు ఎన్. టి. రామారావు వున్నాడంటే నమ్మివచ్చిన జయలలితకు రాజనాల పన్నిన పన్నాగం అర్థమైంది కాని, ఏం చేస్తుంది? అందుకే రాజనాల చెప్పినట్టల్లా ఆడింది, పాడింది. ఆమె పాడిన పాట వింటుంటే నాకళ్ళంట నీళ్ళు రాలసాగాయి. అపాటను మీరూ వింటారుగా. వినడానికి ముందు కంటారా?



"టక్కరి దొంగ—చక్కని చుక్క"లో విజయలలిత

నను పలికించేవాడు
మనసిచ్చిన నాప్రియుడు
నా పిలుపులు వింటాడు
నన్ను చేర్చుకుంటాడు
నిను రెండుగ చీలుస్తాడు
గుండెలు ఖండిస్తాడు
నీరక్తం నా పాదాలకు
పారాణిగ పూస్తాడు.

ఆ పాటను అభినయిస్తున్నప్పుడు జయలలిత ముఖంలో ఆవేదన, ఆందోళన, కప్పిమొండిధైర్యం మారిమారి గోచరించింది. ఈ సన్నివేశం డి. వి. ఎస్. ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న జానపద చిత్రంలో కనిపిస్తుంది. బాక్సాఫీస్ దర్శకుడు బి. విఠలాచార్య దర్శకత్వం వహిస్తున్న యీ చిత్రంలో ఎన్. టి. రామారావు ద్విపాత్రాభినయం కొంగొత్త పోకడల్లో వుండే విధంగా కథ వ్రాయబడింది. ఎన్. టి. ఆర్‌తో బాటు జయలలిత, దేవిక నాయికలుగ నటిస్తున్నారు. దేవిక వివాహానికనంతరం యిదే ఆమె నటిస్తున్న మొదటి తెలుగుచిత్రం. విఠలాచార్యకు సహాయకుడిగ వైకుంఠరామశర్మ, కెమరాను ఎస్. ఎస్. లాల్, సంగీతాన్ని టి. వి. రాజు నిర్వహిస్తున్న యీ చిత్రం విశాలాంధ్రలో విజయకంబైన్సు ద్వారా విడుదలౌతుంది. డి. వి. ఎస్. రాజు నిర్మించే యీ సాంఘిక,

సినిమా డైరీ

● మాధవి పిక్చర్స్ "బందిపోటు దొంగలు" చిత్రానికిగాను మైసూరు బృందావన్‌గార్డెన్స్‌లో జనవరి 7, 8, 9 తేదీల్లో ఒక యుగళగీతాన్ని కె. ఎస్. ప్రకాశరావు చిత్రీకరించారు. జమున నాగేశ్వరరావు పాల్గొన్నారు.

● శ్రీప్రొడక్షన్స్ నిర్మిస్తున్న "పణమా—పాశమా" తెలుగు చిత్రం యొక్క పతాక సన్నివేశాన్ని వాహిని మూడవ ఫ్లోర్‌లో జనవరి 8 న వి. రామచంద్రరావు చిత్రీకరించారు.

● గోపాలకృష్ణాపిక్చర్స్ నిర్మిస్తున్న "కథానాయకుడు" చిత్రానికిగాను జయలలిత వానలోతడుస్తూ పాడే పాటకు దర్శకుడు హేమాంబరధరరావు ప్రసాద్ స్టుడియోలో జనవరి 4 న చిత్రించాడు.

● గౌరి ఆర్టుఫిలింస్ సమర్పించు మహేశ్వరి పిక్చర్స్‌వారి "దేవుడిచ్చిన భర్త" జనవరి 12 న పూర్ణా ద్వారా విడుదలయింది.

● సురేష్ కంబైన్స్ జనవరి 10 న కొడైకెనాల్‌కు వెళ్ళి 18 వరకు మూడుపాటల చిత్రీకరణ జరిపి 19 కి మద్రాసుకు తిరిగి వచ్చింది. డి. రామానాయుడు నిర్మించే యీ చిత్రానికి జి. విశ్వనాథం దర్శకుడు.

● సారథి స్టుడియోస్ నిర్మిస్తున్న సాంఘిక చిత్రంయొక్క అవుట్‌డోర్ షూటింగ్ జనవరి 2 నుండి 6 వరకు ఊటిలో జరిగింది. నాగేశ్వరరావు, వాణిశ్రీ పాల్గొన్నారు. డి. మధుసూదనరావు నిర్మించే యీ చిత్రానికి వి. మధుసూదనరావు దర్శకుడు.

● హేమా ఫిలింస్ "సప్తస్వరాలు" యొక్క క్లయిమాక్సు ఘట్టాలు వేదాంతం రాఘవయ్య దర్శకత్వంలో గోల్డెన్ స్టుడియోలో జనవరి 8, 9, తేదీల్లో జరిగింది.

...ాయాలు కల్గిన దానవదానికి జి. కృష్ణమూర్తి కథకుడు.

* * *

వాహినినుండి యెలా బయటపడడం అని ఆలోచించే సమయానికి ఆనందమోహన్ కారు రావడం జరిగింది. ఏమిటండీ యిక్కడ నిలబడ్డారే అని ఆనందమోహన్ ప్రశ్నించాడు. పాండీబజారుకు వెళ్ళాలి అన్నాను. వుండండి, వెళ్దాం అని పది నిమిషాల్లో తిరిగివచ్చి రండి పోదాం అన్నాడు. ఏమిటి యిలా వచ్చారు అని అడిగాను. 'నా పిన్నరుగు వి. ఎస్. ఆర్.

శ్రీ వాణీ సాహిత్య క్రాస్‌వర్డ్ పజిల్ నెం. 19

Licensed by the District Collector Warangal. L. No.1 Dt 8—10—6'

(ఈ పజిల్ ఫలితాలు వి సొల్యూషన్ జిలా కలెక్టర్‌గారి కార్యాలయములో సీలు చేయబడినది)

రూ. 1000 లు

పోటీచేసి గెలుపొందండి !

మొదటి బహుమతి రు. 500 రైట్ ఆన్సర్


రెండవ బహుమతి రు. 300 ఒక తప్పు ఆన్సర్

మూడవ బహుమతి రు. 200 రెండు తప్పుల ఆన్సర్

నెం. 19 ఆధారములు

అడ్డము:– 1. సకల విద్యలకు తల్లియై యొప్పు పుస్తకదేవి 4. దుష్టస్వభావిగలవారు తరచు దీనిని పొందుతూవుంటారు 7. రాజులకు వందిమాగధులు ... 8 అగ్నిగుండ దుర్మదియుండి కొండ ... వారుగా ప్రసిద్ధి ... 9 ... కంసోరావ్ని దిగ్విజయులు 11. ... యగును 12. రాజసభ 13. దీనినిబట్టి ... గుర్తింపవచ్చును 15 దీనిలోనిక ... తరువాత సింహమైనా సుకతో సమానం 18 ... రూపమె వ అక్షర విన్యాసము 20 పిల్లి నడచు ... వినబడు 22 కవులన ... దీనినిచ్చి ... 24. ఈ పజిల్‌నందు ఖాళీగాయు ... ప్రతిగడి ... బహుమతిపొందండి 25 ...

నిలువు:– 2. మనదేశ కీర్తి గౌరవాలను పరిరక్షించిన ... పురుషుని నేటికీ గుర్తిస్తాము 3. నీచులకు ధనమిచ్చితే యిది యధికమగుట సహజము 4 దీనిని పుచ్చుకొనుట కందరికీభయమే 5 పుష్పించిన ... కుంజమతి ... యొప్పును 6. హిందూ స్త్రీలు ... గృహాంగణమును ... దీనితో అలంకరిస్తారు 9. దీనినిబట్టి లక్ష్యమును గురిచేయుటలో ... నేర్పరియగుట.



10. ... ధ్వన్యనుకరణ 12. రెండు సమభాగములుగా ... 14. ... ఎల్లలు లేవా ... 16 ... 17. ... నేటురాటవారు ... 19 ... వచ్చినవాడు 20. పరమేశ్వరుని ... 21. ... 23. ద్వయ...

రూపను ఒక్కంటికి ఒక్క రూపాయి మాత్రమే


నిబంధనలు:– 1. కూపనులు తుడుపులు, కొట్టివేతలులేకుండా తెల్లకాగితముపై చదరపు గళ్ళలో గీసి చక్కగా సిరాతో వ్రాసి పంపవలెను. లేదా 30 పైసల పోస్టేజి పంపినచో అచ్చు కూపనులు పంపుదుము. కాని లిస్టులోనున్న వ్రాయబడిన కూపనులు చెల్లనేరవు 2. ప్రవేశరుసుము ప్రతికూపనుకు ఒక్క రూపాయి చొప్పున నగదురూపమునగాని, మనియార్డర్ లేక క్రాస్‌చెయని పోస్టల్ ఆర్డర్ ద్వారాగాని పంపాలి. మనియార్డరైనచో M. O. రసీదు కూపనులతో తప్పక జతచేసి పంపవలెను లేనిచో కూపనులు పోటీలో నుంచబడవు 3. ఒకపేరుతో రెండు కూపనులకంటె యెక్కువ పంపరాదు. ప్రతి కూపనుపైన మరియు పోస్టల్ ఆర్డరు, మనియార్డర్ ఫారములవెనుక భాగమున తప్పక పోటీదారుని పూర్తిపేరు, అడ్రసు వగైరా విశదముగా వ్రాయవలెను. 4 కూపనులు ముగింపుతేది సాయంత్రం 8 గంటలలోపుగా మాకు చేరవలెను. పంపాలి నియమిత సమయం దాటిన తరువాతవచ్చిన కూపనులు పోటీలో చేర్చబడవు. 5. ఈ పజిల్సులో ప్రతిపోటీదారు తానుపంపే రైటు మొదలు రెండు తప్పులవరకుగల ప్రతి కూపనుకు బహుమతి పొందవచ్చును 6. A. సొల్యూషను మాత్రం 'ఆంధ్ర పత్రిక' తెలుగు దినపత్రికలో ముగింపు తేది తరువాత వారంలో ప్రకటించబడును. విజేతల లిస్టు, క్రొత్త పజిల్ కూపనులు వగైరా కావలసినవారు 30 పైసల పోస్టేజి పంపి తెప్పించుకొనవలెను 6.B. తమ కూపనుల పునఃపరిశీలనకోరే పోటీదారులు విజేతల లిస్టు ప్రకటించబడిన తేదీలగాయతు 30 దినములలోపుగా రూ. 5లు స్క్రూటినీ ఫీజు క్రింద మనియార్డరుద్వారా పంపుతూ ఒకదరఖాస్తు స్క్రూటినీ కమిటీ చైర్మన్‌గారిపేర వ్రాసి M. O. రశీదు దానితో తప్పక జతపరచి మేనేజర్ అడ్రసుకు పంపవలెను. అప్పుడు పిమ్మట సంత ... కమిటీ నిర్ణయాన్ని పోటీదారులకు తెలుపుదుము అట్టిపోటీదారులు విజేతలైనచో రావలసినబహుమతి మొత్తముతోపాటు స్క్రూటినీ ఫీజు కూడ తిరిగి పంపించబడును. కానిచో స్క్రూటినీ ఫీజు వాపసు చేయబడదు. నిర్ణీత గడువు దాటినతరువాత ఎట్టి ఆక్షేపణలు అంగీకరింపబడవు. 7 సొల్యూషన్‌లోని మాటకు ఎటువంటి ప్రతిమాట ఒక తప్పుగా యెంచబడును. 8. ఈ పజిలు ఫలితాలు అన్ని విషయములలో మేనేజరుదే తుదినిర్ణయము. 9 ఇండియాతో తప్పయితర దేశములలో నివసించువారు ఈ పోటీలో పాల్గొనుట నిషేధించడమైనది 10. పై నిబంధనలు ప్రభుత్వ ... రూపొందించబడినవి, కావున పోటీదారులెల్లరు పాటించి సహకరించ గోరుచున్నాము. 11. కూపనులు మనియార్డర్లు వగైరా, ఈ దిగువ అడ్రసుకు మాత్రమే పంపాలి.

The Manager, **Sri Vani Sahitya Puzzles**, Warangal-2. (A P.)

శ్రీ వాణీ సాహిత్య పజిల్ నెం. *17* కి సొల్యూషన్

అడ్డము: 1. సుభానుచంద్రబోసు 5 పల్లరి 6. శేముషి 8. మిష 10 పురారి 11. వందనము 14. సోగ 15 ... 16 నవమి 19. వక్ష 20. గహనము 22. స్మితము

నిలువు: 1. సుమన్సు 2. సుభద్ర 3. బోధము 4. వల్లము 6. శేషము 7. అరాళము 9. ఎగ 12. నలువ 13. ... 17. మిధ్య 18. అసట 20. గయ 21. పుంఖ్య.



"కథా నాయకుడు"లో జయలలిత, ఎన్. టి. రామారావు

సినిమా

స్వామిని కెమెరామెన్‌గా పెట్టుకున్నాను. కాల్‌షీట్లు చెప్పి పోదామని వచ్చాను' అన్నాడు. 'మీ పిక్చరు యొక్క వివరాలను ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకులకు తెల్పగలరా' అని ప్రశ్నించాను నిరభ్యంతరంగా అంటూ యిలా చెప్పాడు. 'మలయాళం చిత్రాన్నొకదాన్ని కొన్నాను. స్క్రీన్‌ప్లే, డైలాగులు రెడీ అయినాయి. ఆదుర్తి నరసింహమూర్తిని దర్శకుడిగ నియమించాను. నాయికగ కె. ఆర్. విజయ నటిస్తుంది. నా చిత్రంలో యిద్దరు కథా నాయకులు కావాలి. కృష్ణను, శోభన్‌బాబును పెడదామనుకుంటున్నా. చిత్రానికి జీవనాడి అయిన ఒక ముఖ్యపాత్రను నాగభూషణం ధరిస్తాడు'. 'మరి సంగీతం, ఆర్టు సంగతేమిటి' అని ప్రశ్నించాను. 'సంగీతాన్ని కోదండపాణి, ఆర్టును బి. ఎన్. కృష్ణ నిర్వహిస్తారు.' షూటింగు యెప్పట్నుంచి అన్నదానికి 'బహుశ ఫిబ్రవరి 12 నుండి వుండొచ్చు' అని సమాధానమిచ్చాడు.


ఆనందమోహన్ చురుకయినవాడు, చక్కటి నిర్వహణా శక్తిగలవాడు; వుత్తమ ఆశయాలు వుండడమే గాక వాటిని నిర్వర్తించగల ధైర్యంగలవాడు అని ప్రత్యక్ష సాక్ష్యం. సినిమా టెక్నిక్‌లో అపారమయిన అనుభవాన్ని సంపాదించిన ఆనందమోహన్ తన స్వంత చిత్ర నిర్మాణంలో మరింత జాగ్రత్తగా వుండగలడని ఆశించవచ్చు.

* * *

జమున యే పాత్రను పోషించినా అందులో ఆమె ప్రత్యేక ముద్ర కన్పడుతుంది. ఆ పాత్రను మరెవ్వరు నిర్వహించినా రాణించదు అనెడి తలంపును ప్రతి ఒక్కరికి యేర్పరుస్తుంది ఆమె నటనా వైశిష్ట్యం. పాత్రను అవగాహన చేసుకుని, సహజంగా నటించి మెప్పించగల నటీమణుల్లో జమునకు అగ్రతాంబూలం ముట్టచెప్పాలి. ఈ వుపోద్ఘాతమెందుకని మీరడగొచ్చు— అకారణంగా నేను యే పనిచెయ్యను. మన జమున నటనాశక్తి మరింత రక్తికట్టడానికి ఆమెకు మరొక అపూర్వమయిన పాత్ర లభించింది. 'మదర్ ఇండియా'లో పద్మశ్రీ నర్గీస్ ధరించిన పాత్ర ఆమెకు అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టింది. ఇప్పుడు అదేపాత్రను తెలుగులో జమున ధరిస్తుంది. బాబుపిక్చర్స్ నిర్మించనున్న యీ సాంఘిక చిత్రానికి తాపీ చాణక్య దర్శకుడు. పినిసెట్టి సంభాషణలు సమకూర్చిన యీ చిత్రానికి రాజేశ్వరరావు సంగీత దర్శకుడు. రాజేంద్రకుమార్ ధరించిన పాత్రలో జగ్గయ్య, సునీల్‌దత్తు పాత్రని శోభన్‌బాబు, రాజకుమార్ వేషంలో కృష్ణంరాజు కన్పించే యీ చిత్రంలో ఒక ప్రముఖ తార రెండవ నాయికగా నటించనున్నది. జనవరి 24 నుండి ఎ. వి. ఎం. స్టుడియోలో షూటింగు ప్రారంభవౌతుంది. మొదటి షెడ్యూలులో జమున శోభన్‌బాబు, కృష్ణంరాజు పాల్గొంటారు. ఈ చిత్రాన్ని పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ప్రముఖ వ్యాపారస్తులు నిర్మిస్తున్నారు.

* * *

ఈ మధ్య 'జీవనాంశం' అనెడి తమిళ చిత్రాన్ని చూడడం జరిగింది. ఆ చిత్రం తెలుగులో యెవరయినా తియ్యకపోతారా అని నాలో నేను అనుకోడం జరిగింది. నావూహ ఫలించింది. ఇప్పుడు మిత్రాప్రొడక్షన్స్ వారు దాన్ని తెలుగులో నిర్మించడానికి పూనుకున్నారు. ప్రతివాడూ తనజీవితంలో




శ్రీ రాజ్ ఆర్ట్ ఫిలింస్‌లో షీలా, పుష్పకుమారి, నాగభూషణం

తీర్చవలసింది చాలావుంది అని యీచిత్రం చూస్తే మీకే తెలుస్తుంది. 'అనుమానం పెనుభూతం' అని చిత్రం నిరూపిస్తుంది. ఇలాంటి పటిష్ఠమయిన కథకు మంచి దర్శకుడు వుంటేనేగాని జనాన్ని ఆకర్షించదు. అందుకే మన సి. ఎస్. రావును దర్శకుడిగ పెట్టుకున్నారు. తమిళంలో విజయకుమారి నటించిందిగాని మెలోడ్రామా బాగా కనపడింది. తెలుగులో జమున నటించడానికి అంగీకరించింది కాబట్టి ఆపాత్రకు ప్రాణంపోస్తుంది. ఫిబ్రవరి మొదటి వారంలో ప్రారంభంకానున్న యీచిత్రానికి కె. వి. మహదేవన్ సంగీత దర్శకత్వాన్ని జి. కె. రాము ఛాయాగ్రహణ దర్శకత్వాన్ని; సహారథి సంభాషణా కర్తృత్వాన్ని నిర్వహిస్తున్నారు. ఈచిత్రంలో యిద్దరు నాయకులున్నారు. పాత్రలకి సరిపోయేవారు నటిస్తే రాణిస్తుంది.

* * *

ఫల్గుణా పిక్చర్స్ నిర్మిస్తున్న 'జగత్కిలాడీలు' షూటింగు జనవరి 10 వ తారీఖున వుదయం తొమ్మిది గంటలకు ప్రారంభమైంది. మొదటిషాటు రంగారావు, గుమ్మడిలపై దర్శకుడు అయ్యర్ మూర్తి చిత్రీకరించాడు. వాళ్ళిద్దరిమధ్య జరిగిన సంభాషణను మీకూ తెల్పాలిగ. 'ఎస్. వి. రంగారావు యింటికి ఎంగేజ్మెంటు లేకుండా గుమ్మడి వస్తాడు. రాగానే థ్యాంక్యూ అంటాడు. 'నీతో చెప్పకుండా నీయింటికి వచ్చినందుకు క్షమించు' అంటాడు. 'మనదగ్గర అదంతా యేమీలేదు. అనుమానాలు, అవమానాలు మనల్నేం చేస్తాయి. మనదగ్గర అయినా పైసా తేలిపోవల్సిందే' నంటాడు రంగారావు. సరే, నీతోకొంచెం మాట్లాడాలి అంటాడు గుమ్మడి. సరే, రా అంటూ తనగదిలోకి తీసికెళ్తాడు రంగారావు. ఈ సన్నివేశంలో యిద్దరూ వుద్దండులు కాబట్టి సన్నివేశానికి మంచి ఎఫెక్టు వచ్చింది. ఏకామేశ్వరరావు. రాఘవకలిసి నిర్మించే యీ చిత్రాన్ని లక్ష్మిఫిలింస్ విడుదల చేస్తారు. చిత్రంలోని ప్రధాన




'యమలోకపు గూఢచారి' షూటింగ్‌లో దర్శకులు శ్రీనివాస్ శ్రీమతి సూర్యకాంతాని (శోభాదేవి)కి సిగరెట్టు కాల్చే విధానాన్ని చూపుతున్నారు. మధ్య నున్నవారు అసోసియేట్ మోహన్‌రావు.

పాత్రల్లో కృష్ణ, వాణిశ్రీ, రంగారావు, గుమ్మడి, ప్రభాకరరెడ్డి, రాజబాబు, విజయలలిత, మాలతి, సుధామాలి, విజయభాను కన్పడుతారు. ప్రారంభోత్సవానికి సుందరలాల్‌నహతా, ఎన్. టి. రామారావు, డి. వి. ఎస్. రాజా, రామానాయుడు, కృష్ణ, వాణిశ్రీ కొసరాజు, వచ్చి నిర్మాతలకు తమ శుభాకాంక్షలను అందచేసారు.

* * *

'ఆడపడుచు', 'దేవకన్య' చిత్రాల నిర్మాణ నిర్వహణ కర్తగా వ్యవహరించిన ఎ. పూర్ణచంద్రరావు యిప్పుడు పూర్ణా ఆర్ట్సుపిక్చర్స్ బ్యానర్‌లో 'మాతృదేవత' అనెడి సమస్యాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. ప్రత్యగాత్మ స్క్రీన్‌ప్లే వ్రాస్తున్న యీ చిత్రానికి సావిత్రి దర్శకురాలు. ఎన్. టి. రామారావు, నాగభూషణం, ప్రభాకరరెడ్డి, సావిత్రి, చంద్రకళ ముఖ్య పాత్రధారులు. కెమరాను శేఖర్, సింగ్: సంగీతాన్ని కె. వి. మహదేవన్, ఆర్ట్సును బి. ఎన్. కృష్ణ నిర్వహించే యీ చిత్రాన్ని అతిత్వరలో ప్రారంభించడానికి కావలసిన యేర్పాట్లను పూర్ణచంద్రరావు చేస్తున్నాడు.

—శ్రీనివాస్



వికలాంగుల ఒలింపిక్ పోటీలలో పాల్గొనే పింగ్‌పాంగ్ ఆటకాడు హెర్మన్ క్లీన్ 33 సంవత్సరాల ఈయన ఇన్సూరెన్సు ఏజంటు. జావెలిన్, డిస్కస్, హామర్ త్రో పోటీలలోకూడా పాల్గొంటున్నాడు.

(ఫొటో—యు. పి. ఎస్)

'ప్రశ్నావళి' శీర్షికకి ప్రశ్నలను పంపేవారు కవరుమీద స్పష్టంగా 'ప్రశ్నావళి,' ఆంధ్ర సచిత్ర వార పత్రిక, మద్రాసు — 1.' అని వ్రాయకోరుతున్నాము.— సం॥

న్యూఢిల్లీ లేఖ

(7వ పేజీ తరువాయి)

అలానె భారతదేశంతో కూడా తెగతెంపులు చేసుకున్నారు. 1971 లో ఇది మరీ తీవ్రతరం కావొచ్చు! ప్రక్క ప్రక్కలో రష్యా చైనాలు వృద్ధి అవుతున్నాయి. 'తుపాకీ రాజకీయ చతురత్వం' చచ్చి పోలేదని చెప్పడానికి మూడు మాసాల క్రితం జెకోస్లోవేకియామీద రష్యాదాడి చాలు!

చారిత్రాత్మకమైన ఈ సంబంధ బాంధవ్యాలను ఒకసారి సింహావలోకనం చేసుకుని షా గారి పర్యటనని ప్రస్తుతించ వలసి వుంటుంది. భారతప్రధాని, ఇరాను షాగారు ఒక జాయింటు ప్రతిపాదన చేసుకున్నారని ఒకవార్త వున్నది. అందులో 'పెరిష్యన్‌గల్ఫ్‌పై ఇతరప్రాంతాల ప్రమేయాన్ని సహించము' అని వున్నదట. ఇక్కడ కొంత సంజాయిషీ కావాలి.

మెడిటేరియన్‌లో బ్రిటీషు నౌకాదళ స్థావరం ఒకటుంది. ఇది జిబ్రాల్టర్. ఈ మెడిటరేనియన్‌లోనే మళ్ళీ ఫ్రెంచి నౌకాస్థావరంకూడా ఒకటుంది. అయినా ఎవరూ మెడిటరేనియన్‌లో రష్యా నౌకలని అడ్డు పెట్టలేకున్నారు. దేశం సముద్ర తీరాలని సంరక్షించడానికే తగినంత నౌకా బలం మనకిలేదు. ఒకవేళ సోవియట్ నౌకలే పెరిష్యన్‌గల్ఫ్‌లో చొరబడితే శ్రీమతి గాంధీగారు వాటిని ఎలా ఆపగలరో ఎవరూ సమాధానం చెప్పలేరు.

షాగారు కాశ్మీరు విషయంలో ఎక్కువ శ్రద్ధతీసుకుంటున్నమాట వాస్తవం. దీని విషయంలో భారతదేశం ఏంచెప్పింది ఇంకా తెలలేదు. మరో విషయముంది. పాకిస్తాన్ ఎప్పుడూ సంధికి సంసిద్ధమేనట. భారత దేశమే వెనకడుగువేస్తున్నదట! కాశ్మీరులో ముస్లిముల ఆధిక్యత ఎక్కువ. కాశ్మీరు మతసంబంధమైన వ్యవహారమైపోయినప్పుడు, అతను 'షియా' అయినా కూడా ఆ ముస్లిం పాలకుడిని నమ్మవచ్చునా? అనేది శోచనీయం. ●

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.


చదువుల్లో మొనగాడు
ఆటల్లో మొనగాడు
పెరిగి పెద్దవాడౌతున్నాడు
అతడి సైకిలు ఫిలిప్స్

ఫిలిప్స్ దిట్టంగా ఉంటుంది ఎంత చెడ తొక్కినా తట్టుకొనేటట్టు మంచి ట్రూ టెంపరు స్టీలుతో తయారైంది. దాని అంద చందాలు గంభీరత కూడా మీ సంస్కృతిని బాగా తెలియజేస్తాయి. మీవంటి యువకులకు తయారుచేయబడిన విశిష్టమైన బైసికిలు.

ఫిలిప్స్ మీరు వాడదగిన సైకిల్







®

® ఫిలిప్స్